జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ ఆదివారం 22 నవంబర్ 2026 సంపుటి: 19 సంచిక: 255 పేజీలు: 12 వెల: రూ.3 RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , కార్తీక మాసము , తిథి: దశమి - 07:17:14 వరకు, ఏకాదశి - 30:33:15 వరకు నక్షత్రంపూర్వాభాద్ర - 06:57:05 వరకు కరణంగర - 07:17:14 వరకు, వణిజ - 19:01:53 వరకు పక్షంశుక్ల యోగంవజ్ర - 28:55:31 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

తక్కువ వడ్డీ రేట్లు, 7 శాతం ఆర్థిక వృద్ధి

ఇకనైనా భారత్‌ను చూసి నేర్చుకోండి.. ఫెడరల్ రిజర్వ్‌పై ట్రంప్ ఆగ్రహం!

న్యూఢిల్లీ, నవంబర్ 21(ప్రజాజ్యోతి): అమెరికా కేంద్ర బ్యాంకు ఫెడరల్ రిజర్వ్ (యూఎస్ ఫెడ్) అనుసరిస్తున్న ద్రవ్య విధానాలపై ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. భారత్‌లో వడ్డీ రేట్లు తక్కువగా ఉండటం వల్లే ఆ దేశం 7 శాతం జీడీపీ వృద్ధిని

మిగతా 2లో..

ఈనెల 23న సందీప్‌ను కలవండి

హైకమాండ్ నుంచి రాజగోపాల్ రెడ్డికి ఫోన్ రాజగోపాల్ రెడ్డి వ్యవహారంపై సీరియస్

హైదరాబాద్, నవంబర్ 21(ప్రజాజ్యోతి): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యవహారంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్ అయినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆయనకు హైకమాండ్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. రాజగోపాల్ రెడ్డికి ఫోన్ చేసిన ఏఐసీసీ కార్యదర్శి.. ఈ నెల 23న కొత్త ఇన్‌ఛార్జ్

మిగతా 2లో..



సైబరాబాద్‌కు ట్విన్ టవర్లు..

ట్విన్ టవర్లలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నిర్మాణానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఎనిమిది అడుగుల ఎత్తు, సుమారు 2.5 లక్షల చదరపు అడుగుల విస్తర్ణంతో భవనాన్ని అన్ని హంగులతో నిర్మించేందుకు సైబరాబాద్ నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం టెండర్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.

8 అంతస్తుల్లో అత్యాధునిక భవనం..

రూ.169 కోట్లతో భారీ కార్యాలయం నిర్మాణం

ఐటీ కార్యాలయాన్ని తలపించేలా డిజైన్లు

కార్యాలయ నిర్మాణానికి వడివడిగా అడుగులు

జీహెచ్‌ఎంసి టెండర్ నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, నవంబర్ 21(ప్రజాజ్యోతి): ట్విన్ టవర్లలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నిర్మాణానికి ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. ఎనిమిది అడుగుల ఎత్తు, సుమారు 2.5 లక్షల చదరపు అడుగుల విస్తర్ణంతో భవనాన్ని అన్ని హంగులతో నిర్మించేందుకు సైబరాబాద్ నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం టెండర్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.సీఎంసీ కార్యాలయ భవన నిర్మాణానికి అంచనా వ్యయం రూ.169 కోట్లు కాగా, ట్యాక్సులు పోనూ రూ.125.79 కోట్లను కాంట్రాక్టు వ్యయంగా అధికారులు నిర్ణయించారు. ఇందుకు సంబంధించిన టెండర్ ప్రక్రియలో ఏదైనా స్పెషల్ క్లాస్ గుత్తేదారు సంస్థ పాల్గొనవచ్చని తెలిపారు. ఒప్పందం జరిగిన 12 నెలల్లోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. మాదాపూర్ హైటెక్స్‌లోని 4.1 ఎకరాల విస్తీర్ణంలో సీఎంసీ

మిగతా 2లో..

2029 నాటికి డ్రగ్స్ రహిత భారత్



- **డ్రగ్ ఫ్రీ ఇండియాకు సహకరించాలి**
- **హైదరాబాద్‌లో విచ్చలవిడిగా డ్రగ్స్..**
- **టెర్రాస్‌లపై గంజాయి సాగు చేస్తున్నారు**
- **మూతపడ్డ కంపెనీలలోనూ గంజాయి సాగు**
- **పంజాబ్‌లో డ్రగ్స్‌తో యువత నిర్వీర్యం**
- **యువతను నాశనం చేస్తున్న విదేశీ శక్తులు**
- **కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం**



హైదరాబాద్, నవంబర్ 21(ప్రజాజ్యోతి): భారత్‌కు అతిపెద్ద ఆస్తి యువతేనని, అయితే నేటి యువత డ్రగ్స్ బారిన పడుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని శ్రీసత్యసాయి నిగమాగమంలో నిర్వహించిన 'సిటీ కన్వెన్షన్ ఆన్ డ్రగ్ ఫ్రీ ఇండియా' మెగా సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా

మిగతా 12లో..

మెటా కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల విధ్వంసం

కాంగ్రెస్ పార్టీపై మండిపడ్డ బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు

పగలగొట్టింది అద్దాన్ని మాత్రమే కాదు..

బ్రాండ్ హైదరాబాద్‌పై ఉన్న నమ్మకాన్ని

మూడేళ్ల పాలనలో సంస్థనైనా ఒక్క తీసుకొచ్చారా?

పరిశ్రమలు తేవడానికి గుండాయిజమే మార్గమా

అతిపెద్ద మెటా క్యాంప్ హైదరాబాద్‌లోనే ఉంది

సురక్షితమైన వాతావరణం కల్పిస్తామని హామీ ఇచ్చాం

మీ చర్య కేవలం అద్దాలను మాత్రమే పగలగొట్టలేదు

బ్రాండ్ హైదరాబాద్‌పై నమ్మకాన్ని బద్దలుకొట్టింది

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మెటా వద్ద కాంగ్రెస్ ఆందోళన ఘటనపై విమర్శలు



హైదరాబాద్, నవంబర్ 21(ప్రజాజ్యోతి): తమ జాతీయ నాయకుల సోషల్ మీడియా ఖాతాలపై ఆంక్షలు విధించడాన్ని నిరసిస్తూ తెలంగాణ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు నిన్న హైదరాబాద్ రాయదుర్గంలోని మెటా కార్యాలయం ప్రాంగణంలో ఆందోళన చేపట్టారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి నేతృత్వంలో దాదాపు 25 మంది కార్యకర్తలు స్మైవ్యూ భవనంలోకి ప్రవేశించి కేంద్ర ప్రభుత్వం, మెటా సంస్థకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో కారిడార్‌లోని పూలకుండీలను కొందరు కార్యకర్తలు ధ్వంసం చేశారు. ఫేస్ బుక్,

మిగతా 12లో..

'ఆపరేషన్ సింధూర్'లో

పాక్ పెద్ద ప్లాన్

పాకిస్థాన్‌కు డ్రాగన్ అన్నివిధాలా సహకారం

తెర వెనుక నుంచి సాయమండించిన చైనా

అమెరికా కమిషన్ రిపోర్టులో సంచలనాలు

భారత్‌కు రెండు వైపుల నుంచి ముప్పు!!

అమెరికా కాంగ్రెస్ కమిషన్ తీవ్ర హెచ్చరిక



న్యూఢిల్లీ, నవంబర్ 21(ప్రజాజ్యోతి): పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ చేపట్టిన భారత్ .. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలు, వాయుసేన బేస్‌లపై దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో చైనా తెర వెనుక నుంచి పాకిస్థాన్‌కు సపోర్ట్ చేసింది. అయితే దీని వెనుక చాలా పెద్ద ప్లానే ఉందని అమెరికాకు చెందిన ఓ కీలక కమిషన్ రిపోర్ట్ వెల్లడించింది. అనేక రంగాల్లో భారత్ ఎదుగుదలను అడ్డుకోవడం కోసం చేస్తున్న ఓ భారీ ప్రయత్నంగా దీన్ని అభివర్ణించింది.అమెరికా-చైనా ఎకనమిక్ అండ్ సెక్యూరిటీ రివ్యూ కమిషన్ 2026 వార్షిక రిపోర్టులో 'చైనాస్ అదర్ ఫ్రంట్: ఇండియా అండ్ ది ఫ్యూచర్ ఆఫ్ యూఎస్ స్ట్రాటజీ ఇన్ ఇది ఇండో-పసిఫిక్' పేరిట ఒక పూర్తి చాప్టర్‌ను

మిగతా 2లో..

UDGAM · Unclaimed Deposits Gateway To Access Information

మీ బ్యాంక్‌లో 10 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం నుండి క్లెయిమ్ చేయకుండా పడి ఉన్న మీ డబ్బుని మళ్ళీ ఉపయోగపరచుకోండి



UDGAM లో దీనిని కనుగొనండి మరియు బ్యాంక్ నుండి క్లెయిమ్ చేసుకోండి

- UDGAM పోర్టల్‌పై లాగిన్ అవ్వండి
- ఖాతాదారుని పేరు, చిరునామా, బ్యాంక్(ల) పేరు మరియు జన్మదినం, ప్యాన్ కార్డ్ మొదలైనటువంటి వివరాలను ఉపయోగించి వెతకండి



UDGAM అనేది ఒక అన్వేషణ సౌకర్యం మాత్రమే. క్లెయిమ్ చేయబడని డిపాజిట్లను ఆయా బ్యాంక్(ల) నుండే క్లెయిమ్ చేసుకోవలసి ఉంటుంది.

UDGAM పోర్టల్‌పై బ్యాంక్‌ల జాబితా లభిస్తుంది.

మరిన్ని వివరాల కొరకు, https://rbikehtahai.rbi.org.in/UDGAMని సందర్శించండి
ఆర్‌బిఐ వాట్సాప్ ద్వారా ప్రజలకు అవగాహన సందేశాలు పంపుతోంది
99990 41935 /99309 91935

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

ఎడ్లబండి నుంచి బుల్లెట్ రైలు వరకు

భారత్ ప్రస్థానం..

అంతరిక్షం, అణుశక్తి, ఐటీల్లో ఐఐటీ ఖరగ్‌పూర్ ముద్ర

భారత సాఫ్ట్‌వేర్ రంగానికి వెన్నెముకగా నిలిచిన యువత

ఐఐటీ ఖరగ్‌పూర్ ప్లాటినం జూబ్లీ వేడుకల్లో ప్రధాని మోదీ

ఘనంగా ఐఐటీ ఖరగ్‌పూర్ 75 ఏళ్ల ప్లాటినం జూబ్లీ వేడుకలు

గత ప్రభుత్వాలు పేదలను నిలువునా దోచుకున్నాయి..

నా పిలుపుతోనే బంగారం ధరలు అమాంతం దిగొచ్చాయి..

బీహార్ సభలో విపక్షాలపై ప్రధాని నరేంద్ర మోదీ నిప్పులు!



న్యూఢిల్లీ, నవంబర్ 21(ప్రజాజ్యోతి): దేశంలోనే తొలి ఐఐటీగా పేరొందిన ఐఐటీ ఖరగ్‌పూర్ 75 ఏళ్ల ప్లాటినం జూబ్లీ వేడుకల్లో ప్రధానమంత్రి

మిగతా 12లో..

స్నేహా గ్రూప్‌పై ఐటీ దాడుల కలకలం..

తెలంగాణ, ఏపీలో 16 చోట్ల ఏకకాలంలో సోదాలు!

హైదరాబాద్, నవంబర్ 21(ప్రజాజ్యోతి): శుక్రవారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఆ సంస్థకు సంబంధించిన మొత్తం 16 ప్రాంతాల్లో ఐటీ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేపట్టాయి. హైదరాబాద్, విజయవాడ సహా పలు ఇతర ప్రాంతాల్లోని స్నేహా గ్రూప్ ప్రధాన కార్యాలయాలు, కంపెనీ డైరెక్టర్ల నివాసాలలో అధికారులు విస్తృతంగా సోదాలు జరిపారు.

మిగతా 2లో..

సంపాదకీయం

పాకిస్తాన్ కు చైనా సాయం

డ్రాగన్ కుట్రలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. తెర వెనుక జరిపే కుట్రలు , భయంకర నిజాలు కోకొల్లలనే చెప్పాలి. పహల్గాం ఉగ్రదాడుల తర్వాత పాకిస్తాన్ పై భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ ఆపరేషన్ లో భాగంగా భారత్.. తొలుత పాకిస్తాన్ తో పాటు పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రవాద శిబిరాలను టార్గెట్ గా చేసుకుంది. అనంతరం పాకిస్తాన్ క్షిపణి రక్షణ వ్యవస్థలను, ఎయిర్ బేస్ లపైనా దాడులు చేసింది. దీంతో ఉక్కిరిబిక్కిరైన పాకిస్తాన్ కు చైనా, టర్కీ పరోక్ష సాయం అందించాయి. చైనా ఫైటర్ జెట్లను, టర్కీ డ్రోన్లను తీసుకుని పాకిస్తాన్ ఎదురుదాడులకు దిగింది. ఈ సమయంలో అమెరికా జోక్యంతో ఆపరేషన్ సింధూర్ కాస్తా కాల్పుల విరమణకు దారి తీసింది. అయితే దీని వెనుక ఏం జరిగిందో అమెరికా బయటపెట్టింది. గతేడాది ఆపరేషన్ సింధూర్ జరిగిన సమయంలో పాకిస్తాన్ కు చైనా అందించిన సాయం ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలకూ అర్థమైంది. ఇదే క్రమంలో అమెరికా కాంగ్రెస్ కు చెందిన కమిటీ తన తాజా నివేదికలో చైనా చర్య వెనుక ఉన్న అసలు కారణాన్ని బయటపెట్టింది. భారత్ ఎదుగుదలను అణచివేసే వ్యూహంలో భాగంగానే చైనా పాకిస్తాన్ కు ఈ సాయం చేసిందని వెల్లడించింది. భారత్ ను అదుపులో ఉంచడానికి చైనా సరిహద్దుల వెంట సైనిక ఒత్తిడిని, పారిశ్రామిక సరఫరాలపై ఆంక్షల్ని ఉపయోగిస్తోందని కూడా యూఎస్-చైనా ఎకనామిక్ అండ్ సెక్యూరిటీ రివ్యూ కమిషన్ తన నివేదికలో వెల్లడించింది. చైనా ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగకుండానే, సంక్షోభ సమయంలో తన మిత్రదేశమైన పాకిస్తాన్ ను ఎలా బలోపేతం చేయగలదో ఆపరేషన్ సింధూర్ చూపించిందని తెలిపింది. ఇలాంటి చైనా ఎత్తుగడల్ని అడ్డుకోవాలంటే భారత్-అమెరికా మధ్య లోతైన నిఘా, సముద్ర యాన, తయారీ రంగ సహకారం అవసరమని ఈ నివేదిక సూచించింది. ఆసియాలో చైనాను ఎదుర్కునే విషయంలో భారత్ కు ఉన్న ప్రాధాన్యతను ఈ నివేదిక మరోసారి గుర్తుచేసింది. అలాగే అమెరికా కూటమి వ్యవస్థకు బయట, ఆసియా ఖండంలో అనుకూల శక్తి సమతౌల్యతను సృష్టించగల కొన్ని శక్తుల్లో భారత్ కూడా ఒకటని ఈ నివేదిక తెలిపింది. చైనా ఉత్పాదక, సరఫరా గొలుసులకు భారత్ ఓ కీలక ప్రత్యామ్నాయంగా కూడా ఇది గుర్తించింది. మరోవైపు ఫతా-3 సూపర్ సోనిక్ క్రూయిజ్ మిసైల్ ను విజయవంతంగా పరీక్షించినట్లు పేర్కొంది. సుదూర ప్రాంతాల్లోని లక్ష్యాలను ఛేదించగల సామర్థ్యం ఈ క్షిపణికి ఉందని పాకిస్తాన్ ఆర్మీ స్పష్టం చేసింది. సూపర్ సోనిక్ స్పీడ్ తో కచ్చితత్వంతో లక్ష్యాన్ని ఈ క్షిపణి సమర్థవంతంగా పూర్తి చేయగలదని పేర్కొంది. ఫతా-3 సూపర్ సోనిక్ క్రూయిజ్ మిసైల్ ను పాకిస్తాన్ అమ్ముల పొదిలోకి చేర్చుకోవడం ద్వారా తమ దేశ రక్షణ సామర్థ్యం మరింత బలపడిందని స్పష్టం చేసింది. అత్యాధునిక నేవిగేషన్ టెక్నాలజీ ఈ ఫతా-3 మిసైల్ సొంతం అని పేర్కొంది. ఇక ఈ క్షిపణి పరీక్ష ఆర్మీ రాకెట్ ఫోర్స్ కమాండ్ కు చెందిన కమాండర్ తో పాటుగా పాకిస్తాన్ ఆర్మీలోని సీనియర్ అధికారులు, శాస్త్రవేత్తలు, ఇంజినీర్ల సమక్షంలో జరిగింది. ఇక ఫతా-3 సూపర్ సోనిక్ క్రూయిజ్ మిసైల్ పరీక్ష విజయవంతం కావడంతో పాకిస్తాన్ అధ్యక్షుడు అసిఫ్ అలీ జర్దారీ, ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్, ఆర్మీ చీఫ్ స్టాఫ్ అలాగే చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ అసిమ్ మునీర్ తో పాటు సర్వీసెస్ చీఫ్ లు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఇంటీరియల్ మినిస్టర్ మోహ్సిన్ నఖ్వీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫతా-3 క్షిపణి పరీక్ష విజయంతో పాకిస్తాన్ రక్షణ వ్యవస్థ మరింత సమర్థవంతంగా, దృఢంగా మారిందని స్పష్టం చేశారు. పాకిస్తాన్ రక్షణ శక్తి, సామర్థ్యాల్లో ఇది ఒక కీలకమైన మైలు రాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నట్లు పాకిస్తాన్ లోని ప్రముఖ మీడియా సంస్థ అయిన డాన్ పత్రిక పేర్కొంది. ఇక అంతకుముందు ఫాజ్ అనే దేశీయ క్షిపణిని పాకిస్తాన్ విజయవంతంగా పరీక్షించింది. ఈ మిసైల్ పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో రూపొందింది. ఈ క్షిపణి ఎయిర్ టూ ఎయిర్ విధానంలో దాడులను చేస్తుంది. అలాగే ఈ ఏడాది అక్టోబర్ లో పాకిస్తాన్ రెండు పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసింది. ఫతా-2 ఎక్స్ టెండెడ్ రేంజ్ హైపర్ సోనిక్ బాలిస్టిక్ మిసైల్ ను అక్టోబర్ 13 న విజయవంతంగా పరీక్షించింది. అంతకుముందు అక్టోబర్ 6 న ఫతా-4 గ్రౌండ్ లాంచ్ డ్ క్రూయిజ్ మిసైల్ ను విజయవంతంగా పరీక్షించింది. ఇక తాజాగా ఫతా-3 సూపర్ సోనిక్ క్రూయిజ్ మిసైల్ పరీక్ష విజయవంతం కావడంతో భారత్ అలర్ట్ అయింది. ఏది ఏమైనా ఇటు పాకిస్తాన్, అటు చైనా చేసే కుట్రలను తిప్పికొట్టేలా భారత్ అన్ని విధాలా సిద్ధ్ధంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

తక్కువ వడ్డీ రేట్లు, 7 శాతం ఆర్థిక వృద్ధి

మొదటిపేజీ తరువాయి..


సాధిస్తోందన్నారు. అమెరికాలో కూడా వడ్డీ రేట్లను తగ్గిస్తే తమ ఆర్థిక వ్యవస్థ ఏకంగా 15 నుంచి 20 శాతం వరకు వృద్ధి చెందుతుందని జోస్యం చెప్పారు. శుక్రవారం వైట్‌హౌస్ వద్ద విలేకరులతో మాట్లాడిన ట్రంప్, అమెరికా సెంట్రల్ బ్యాంక్ తీరుపై ధ్వజమెత్తారు. అమెరికా ఆర్థిక వ్యవస్థకు సంబంధించి సానుకూల గణాంకాలు విడుదలైన ప్రతిసారీ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను పెంచుతోందని ట్రంప్ విమర్శించారు. 'నేను ఫెడ్ ఛైర్మన్‌ను వ్యక్తిగతంగా తప్పుబట్టడం లేదు. కానీ, ఫెడరల్ రిజర్వ్ రాజకీయ కోణంలో ఆలోచిస్తోంది. మనం మంచి ఆర్థిక గణాంకాలు ప్రకటించినప్పుడల్లా వారు వడ్డీ రేట్లను పెంచుతున్నారు. దాని



వెనుక ఒక కారణం ఉంది. నిజానికి దీనికి పూర్తి విరుద్ధంగా జరగాలి. ఆర్థిక పనితీరు మెరుగ్గా ఉన్నప్పుడు దేశ పరపతి పెరుగుతుంది. అప్పుడు వడ్డీ రేట్లను తగ్గించాలి. కానీ, ఫెడరల్ రిజర్వ్ అనుసరిస్తున్న వ్యతిరేక విధానాల వల్ల అమెరికా ఆర్థిక సామర్థ్యం దెబ్బతింటోంది. మనం దీనికి పూర్తి వ్యతిరేకంగా చేస్తున్నాం. దేశాన్ని నాశనం చేసేలా ఈ చర్యలు ఉన్నాయి. మంచి గణాంకాలు వచ్చినప్పుడు వడ్డీ రేట్లు తగ్గించాలి. ఎందుకంటే అప్పుడు మన క్రెడిట్ సామర్థ్యం మెరుగ్గా ఉంటుంది. వడ్డీ రేట్లు తగ్గిస్తే మన జీడీపీ 4 శాతానికి బదులుగా 15 లేదా 20 శాతానికి చేరుకుంటుంది. తద్వారా మనం దేశ అప్పులను చాలా వేగంగా తీర్చేయగలం. కానీ వారు రివర్స్‌లో పనిచేస్తున్నారు' అని ట్రంప్ మండిపడ్డారు.

ఈ సందర్భంగా భారత ఆర్థిక వ్యవస్థ పనితీరును ట్రంప్ ప్రస్తావించారు. భారతీయ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లను తక్కువగా ఉంచడం వల్లే అక్కడ 7 శాతం వృద్ధి నమోదవుతోందని ఆయన విశ్లేషించారు. 'భారత్ వైపు చూడండి, అక్కడ తక్కువ వడ్డీ రేట్లు ఉన్నాయి, 7 శాతం జీడీపీ వృద్ధి ఉంది. అదే విధానాన్ని మనం అనుసరిస్తే భారీగా జీడీపీ వృద్ధిని సాధించగలం. మనం ఇంత అద్భుతంగా రాణిస్తున్నప్పటికీ ఫెడ్ వడ్డీ రేట్లను పెంచడం నిజంగా విచారకరం. వాస్తవానికి మనం ఎంతో పురోగతి సాధించాం' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో అమెరికా పాత్రను ప్రస్తావిస్తూ, ప్రపంచంలోనే అత్యల్ప వడ్డీ రేట్లు అమెరికాలోనే ఉండాలని ట్రంప్ ఆకాంక్షించారు. ఇతర దేశాల ఆర్థిక విజయాల్లో అమెరికా పాత్ర ఎంతో ఉందని ఆయన అన్నారు. ఇతర దేశాలు ఎదగడానికి అమెరికా సాయం చేస్తోందన్నారు. అందుకే ప్రపంచంలోనే అత్యల్ప వడ్డీ రేట్లు మన దేశంలోనే ఉండాలన్నారు.ఫెడరల్ రిజర్వ్ ద్రవ్య విధానాలపై ట్రంప్ గత కొంతకాలంగా బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. అయితే, అమెరికాలో ద్రవ్యోల్బణం ఫెడరల్ రిజర్వ్ నిర్దేశించుకున్న 2 శాతం లక్ష్యం కంటే ఇంకా ఎక్కువే కొనసాగుతుండటం గమనార్హం. అధికారిక గణాంకాల ప్రకారం. సెప్టెంబర్ నెలలో వార్షిక పర్సనల్ కన్జంప్షన్ ఎక్స్‌పెండిచర్ (పీసీఈ) ద్రవ్యోల్బణం 3.6 శాతంగా నమోదైంది. ఆహారం, ఇంధన ధరలను మినహాయించి లెక్కించే కోర్ పీసీఈ ద్రవ్యోల్బణం 3.1 శాతంగా ఉంది. ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తెచ్చే క్రమంలోనే ఫెడ్ వడ్డీ రేట్ల విషయంలో కఠిన వైఖరి అవలంబిస్తుండగా, వృద్ధి రేటును వేగవంతం చేసేందుకు రేట్లు తగ్గించాలని ట్రంప్ పట్టుబడుతున్నారు.

సైబరాబాద్‌కు ట్విన్ టవర్లు..



మొదటిపేజీ తరువాయి..

కార్యాలయ నిర్మాణం చేపట్టనున్నారు. సీఎంసీ (సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) ప్రస్తుతం హైటెక్స్ వద్దనున్న న్యాక్ బిల్డింగ్‌లో తాత్కాలికంగా కొనసాగుతోంది. పూర్తిస్థాయి కార్యాలయం ప్రపంచ స్థాయి ఐటీ కంపెనీని తలపించే విధంగా ఉండాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల నేపథ్యంలో కమిషనర్ జి.సృజన డిజైన్లు తయారు చేయించారు.వేర్వేరు నమూనాల నుంచి రెండు టవర్లు, 8 అంతస్తుల్లో రూపుదిద్దుకున్న భవనానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆమోదం తెలిపింది. బయటి వైపున కనిపించే అద్దాలు ముదురు కాఫీ రంగులో ఉండనున్నాయని తెలుస్తోంది. ప్రతి ఫ్లోర్‌కు అన్ని వైపుల నుంచి గాలి, వెలుతురు అందేవిధంగా డిజైన్ ఉంటుంది. ఖానామెట్‌లోని హైటెక్స్, నోవాటెల్ మధ్యలో ఆఫీస్ రాబోతుంది. దీని వెనుక చెరువు ఉంటుంది. ఓ టవర్ ఆరు అంతస్తుల్లో, మరో టవర్ 8 అంతస్తుల్లో నిర్మాణం చేపట్టనున్నారు. 16,668 చదరపు మీటర్లు(4.11) ఎకరాల విస్తీర్ణంలో సీఎంసీ కార్యాలయ భవనాలు నిర్మాణం చేపట్టనున్నారు. స్టిల్ట్‌తో పాటు ఎనిమిది ఫ్లోర్లు ఉండనుంది. నిర్మాణ విస్తీర్ణం 2,41,540 చదరపు అడుగులు ఉంటుంది. స్టిల్ట్‌లో ప్రవేశ ద్వారాలు, మీసేవా, పౌరసేవా కేంద్రాలు, పార్కు వాహనాల పార్కింగ్, మురుగు శుద్ధి కేంద్రం, శౌచాలయాలు ఉండనున్నాయి. ఖానామెట్‌లో హైటెక్స్, నోవాటెల్ మధ్య ఈ భవనం నిర్మించనున్నారు. భవనం వెనుక భాగంలో చెరువు ఉండేలా ప్రణాళిక రూపొందించారు. రెండు టవర్లలో ఒకటి ఆరు అంతస్తులు, మరొకటి ఎనిమిది అంతస్తులతో నిర్మితమవుతాయి. భవనం వెలుపలి భాగంలో ముదురు కాఫీ రంగు అద్దాలను అమర్చనున్నారు. ప్రతి అంతస్తులో అన్ని వైపుల నుంచి సహజమైన గాలి, వెలుతురు వచ్చేలా ప్రత్యేకంగా డిజైన్ చేశారు. ప్రజలకు అవసరమైన సేవలు, ప్రజాప్రతినిధుల సమావేశాలు ఒకేచోట నిర్వహించుకునేలా అంతర్గత విభాగాలను ఏర్పాటు చేస్తున్నారు. మొదటి అంతస్తును ప్రజల అంతస్తుగా తీర్చిదిద్దనున్నారు. ఇందులో 195 మంది కూర్చునే సామర్థ్యంతో కౌన్సిల్ హాల్, ప్రజావాణి కేంద్రం, వీఐపీల గది, డైనింగ్ హాల్, మీడియా గది ఏర్పాటు చేస్తారు. రెండో అంతస్తులో మేయర్, డిప్యూటీ మేయర్, కమిషనర్ కార్యాలయాలతో పాటు స్థాయీ సంఘం సమావేశ మందిరం, ఫ్లోర్ లీడర్ల క్యాబిన్లు, సెక్రటరీ కార్యాలయం ఉంటాయి.

మూడో అంతస్తులో పరిపాలన, ఆర్థిక విభాగాలకు సంబంధించిన కార్యాలయాలు ఏర్పాటు చేస్తారు. అదనపు కమిషనర్లతో పాటు జనరల్ బ్రాంచి, కార్మిక సంక్షేమం, విజిలెన్స్ విభాగాలకు స్థలం కేటాయించారు. నాలుగో అంతస్తులో క్రీడలు, హైడ్రా, విద్యుత్తు, జలమండలి అధికారుల కార్యాలయాలతో పాటు పారిశుద్ధ్య విభాగానికి సంబంధించిన కార్యాలయాలు ఉంటాయి. ఐదో అంతస్తును ప్రధానంగా ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, భూసేకరణ విభాగాలకు కేటాయించారు. ఆరో అంతస్తులో రెవెన్యూ, ఎన్నికలు, ఎస్టేట్స్, ఐటీ, ప్రకటనలు, జీఐఎస్, న్యాయ, పట్టణ పేదరిక నిర్మూలన, పట్టణ జీవనోపాధి తదితర విభాగాలు కొలువుదీరనున్నాయి. అలాగే పలు ఇంజినీరింగ్ విభాగాలకు కూడా ఇక్కడ స్థలం కల్పించనున్నారు. ఏడో అంతస్తులో 1,311 చదరపు అడుగుల విస్తీర్ణంతో అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. కమిషనర్, ఇతర ఉన్నతాధికారుల కోసం ప్రత్యేక గదులు కూడా ఉంటాయి. భవనానికి అవసరమైన విద్యుత్తులో కొంత భాగాన్ని ఉత్పత్తి చేసుకునేలా సౌర విద్యుత్తు వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఎనిమిదో అంతస్తులో 400 మంది కూర్చునే సామర్థ్యంతో 3,270 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆడిటోరియం నిర్మిస్తారు. ఇక స్టిల్ట్ ప్రాంతంలో ప్రవేశ ద్వారాలు, మీ సేవా, పౌరసేవా కేంద్రాలు, పార్కింగ్ సదుపాయం, పార్కు, మురుగునీటి శుద్ధి కేంద్రం, శౌచాలయాలు ఏర్పాటు చేయనున్నారు. మొత్తం 16,668 చదరపు మీటర్ల భూమిలో నిర్మించనున్న ఈ కార్యాలయం అందుబాటులోకి వస్తే సైబరాబాద్ నగరపాలక సంస్థ పరిపాలనకు శాశ్వత కేంద్రం ఏర్పడటంతో పాటు ప్రజలకు వివిధ పౌరసేవలు ఒకేచోట అందుబాటులోకి రానున్నాయి.

'ఆపరేషన్ సింధూర్'లో పాక్ పెద్ద ప్లాన్

మొదటిపేజీ తరువాయి..



రూపొందించారు. భారతదేశం సైనికంగా, ఆర్థికంగా ఎదుగుతుండటం తమకు వ్యూహాత్మక సవాల్‌గా బీజింగ్ పరిగణిస్తోందని అమెరికా కమిషన్ రిపోర్టు నిర్ధారించింది. 2026 ఫిబ్రవరి నాటి కమిషన్ విచారణ, ఇండియాలో జరిపిన నిజనిర్ధారణ పర్యటన, అధికారులు, వ్యాపారవేత్తలతో జరిపిన సమావేశాలు, ఇతర పరిశోధనల ఆధారంగా ఈ రిపోర్టును రూపొందించారు. ఆపరేషన్ సింధూర్‌లో పాకిస్తాన్‌కు చైనా మద్దతు ఇవ్వడం అనేది ఇండియాను బ్యాలెన్స్ చేయడానికి బీజింగ్ అనుసరిస్తోన్న దీర్ఘకాలిక విధానంగా పేర్కొన్న రిపోర్ట్.. దీని మూలాలు 1962 భారత్-చైనా యుద్ధం నాటివని తెలిపింది. పాకిస్తాన్ కు చైనా నుంచే ఎక్కువగా ఆయుధాలు అందుతున్నాయని.. 2020-24 మధ్య కాలంలో పాక్ ఆయుధ దిగుమతుల్లో 81 శాతం చైనా నుంచే ఉన్నాయని అమెరికా రిపోర్ట్ తెలిపింది. సరిహద్దుల్లో పాకిస్తాన్ యుద్ధం చేయాల్సి వస్తే.. అదే సమయంలో చైనాతో యుద్ధం చేయాల్సి వస్తుందనే భారత్ ఆందోళనను ఆపరేషన్ సింధూర్ మరింత పెంచిందని అమెరికా రిపోర్టు పేర్కొంది. ఘర్షణల సమయంలో చైనా నేరుగా యుద్ధంలోకి దిగకుండానే.. పాకిస్తాన్‌ను ఎలా బలోపేతం చేయగలదనే విషయాన్ని ఆపరేషన్ సింధూర్ చాటిందని అమెరికా కమిషన్ గుర్తించింది. ఆపరేషన్ సింధూర్‌లో పాకిస్తాన్‌కు చైనా మద్దతుగా నిలిచిన విషయాన్ని భారత్ ఇప్పటికే ఎత్తి చూపింది. భారత్, చైనా మధ్య దీర్ఘకాలికంగా సరిహద్దు వివాదం ఉన్నప్పటికీ.. ఇటీవలి కాలంలో ఈ రెండు దేశాల దౌత్య సంబంధాల్లో కొంత సానుకూల మార్పు కనిపించింది. ఆపరేషన్ సింధూర్ టైంలో చైనా నుంచి దిగుమతి చేసుకున్న అత్యాధునిక ఆయుధాలను పాకిస్తాన్ ఉపయోగించిందని.. అదే సమయంలో హ్యాకర్లు భారత ప్రభుత్వ ఐటీ వ్యవస్థలు, టెలికమ్యూనికేషన్స్, డిజిటల్ సేవలపై భారీ స్థాయిలో దాడులకు ప్రయత్నించారని అమెరికా రిపోర్టు పేర్కొంది. సైబర్ దాడులు ఎక్కడి నుంచి జరిగాయో నిర్ధారించలేకపోయినప్పటికీ.. ఈ దాడుల మూలాలు చైనాలో ఉన్నట్లు చైనా-భారత్ సైనిక నిపుణుడైన సమీర్ లాల్వానీ ఇచ్చిన వాంగూల్మాన్ని ఉటంకించింది. ఈ ఉద్రిక్తతల సమయంలోనే అత్యాధునిక సెన్సార్లతో ఉన్న సర్వే నౌకను భారత తీరంలోని సముద్ర జలాల్లోకి చైనా పంపించిందని.. మరో నౌకను బంగాళాఖాతంలోకి పంపిందని రిపోర్టు పేర్కొంది. భారత సైనిక బలగాల కదలికలను పసిగట్టి.. ఆ సమాచారాన్ని పాకిస్తాన్‌కు చేరవేసేందుకు చైనా ఇలా చేసి ఉండొచ్చని ఆ రిపోర్ట్ వెల్లడించింది. ఫ్రాన్స్ నుంచి భారత్ సమకూర్చుకున్న రాఫెల్ ఫైటర్ జెట్ల ప్రతిష్టను దెబ్బతీయడానికి.. చైనా తయారు చేసిన జే-10 ఫైటర్లను ప్రమోట్ చేసుకోవడానికి కూడా ఆన్‌లైన్ శక్తులు తప్పుడు సమాచారం ప్రచారం చేశాయని నివేదిక తెలిపింది. చైనా మల్టిపుల్ డొమైన్స్ వ్యూహంలో పాకిస్తాన్ ఒక భాగం మాత్రమేనన్న రిపోర్ట్.. 3400 కి.మీ. సరిహద్దు వెంబడి చైనా మౌలిక సదుపాయాలు, ఎయిర్‌ఫీల్డ్స్, రైల్వేలు, లాజిస్టిక్స్ నెట్‌వర్క్‌లను విస్తరిస్తోందని తెలిపింది. దీంతో భారత్ తన వనరులను ఆర్థికాభివృద్ధి, నౌకాదళ ఆధునికీకరణ నుంచి సరిహద్దుల వైపు మళ్లించాల్సి వస్తోందని రిపోర్ట్ పేర్కొంది. తవాంగ్ సమీపంలో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడం, అరుణాచల్ ప్రదేశ్‌లోని ప్రాంతాలకు మాండరిన్ భాషలో పేర్లు పెట్టడం.. ఆ రాష్ట్ర ప్రజలను భారత పౌరులుగా గుర్తించడానికి నిరాకరించడం లాంటి చర్యలకు పాల్పడటం ద్వారా అరుణాచల్ ప్రదేశ్‌పై తమ వాదనలను బలంగా వినిపిస్తోందని రిపోర్టు వెల్లడించింది. హిందూ మహాసముద్రంలో నిరంతరాయంగా తమ నౌకాదళ ఉనికిని కొనసాగించడం కోసం జిబౌటి, గ్వాదర్, హంబన్‌టోట, చిట్టగాంగ్ పోర్టులు, లాజిస్టిక్స్ లింక్‌లను చైనా ఉపయోగించుకుంటోందని కమిషన్ తెలిపింది. ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్తాన్‌కు రియల్ టైం ఉపగ్రహ ఛాయాచిత్రాలు, ఇతర నిఘా సమాచారం బీజింగ్ నుంచి అంది ఉండొచ్చని భారత సైన్యం పేర్కొనప్పుడు.. దీన్ని చైనా విదేశాంగ శాఖ ధ్రువీకరించలేదు, అలాగే ఖండించలేదు కూడా. అయితే చైనా-పాక్ భద్రతా సంబంధాలు ఏ మూడో పక్షాన్ని ఉద్దేశించినవి కావని.. అవి సాధారణ సహకారం మాత్రమేనని భారత్‌లోని చైనా రాయబారి జు ఫీహాంగ్ పేర్కొన్నట్లు 'ది హిందూ' గతంలో వెల్లడించింది. చైనా ప్రభుత్వానికి చెందిన సీసీటీవీ 2026 మే నెలలో చెంగ్డు ఎయిర్‌క్రాఫ్ట్ డిజైన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఇంజినీర్ ఝూంగ్ హెంగ్‌తో ఇంటర్వ్యూను ప్రసారం చేసింది. భారత్, పాక్ ఘర్షణల సమయంలో పాకిస్తాన్‌కు క్షేత్ర స్థాయి సాంకేతిక సమాచారాన్ని అందించినట్లు ఆయన ధ్రువీకరించారు. భారత పౌరుగు దేశాలను తనవైపు తిప్పుకోవడానికి ప్రయత్నించడం.. ఆర్థిక ఒత్తిడిని ఆయుధంగా ఉపయోగిస్తూ.. ఎరువులు, టన్నెల్ బోరింగ్ యంత్రాలపై ఆంక్షలు విధించడం.. రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ అనుమతులను ఆలస్యం చేయడం.. భారత్‌లోని ఫాక్స్‌కాన్ ఫ్యాక్టరీకి రావాల్సిన ఇంజినీర్లు, పరికరాలపై నియంత్రణ విధించడం లాంటి పనులకు చైనా పాల్పడిందని కమిషన్ పేర్కొంది. 2025 ఆగస్టులో ప్రధాని మోదీ బీజింగ్ పర్యటనకు ముందు ఎరువులు, టన్నెల్ బోరింగ్ మెషీన్లు, రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్‌పై ఆంక్షలను ఎత్తివేసినప్పటికీ.. చైనా బ్యాటరీ టెక్నాలజీ బదిలీకి ఉన్న అడ్డంకులు భారతదేశాన్ని ఇబ్బంది పెట్టేలాగే ఉన్నాయని నివేదిక తెలిపింది.చైనా ఇవన్నీ చేస్తుంటే.. భారత్ ఏం చేస్తుందనేది కూడా అమెరికా రిపోర్టులో పేర్కొన్నారు. భారత్ తన రక్షణ ప్రణాళికలను చైనా వైపు మళ్లించిందని, సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలను నిర్మించిందని.. నౌకాదళ సామర్థ్యం, సైబర్ సెక్యూరిటీ, డ్రోన్‌లలో పెట్టుబడి పెట్టిందిన రిపోర్ట్ పేర్కొంది. భారత్‌తో అమెరికా కేవలం సైనిక విన్యాసాలకే పరిమితం కాకుండా.. ఇండియాతో నిరంతర సహకారం దిశగా అడుగులు వేయాలని అమెరికాకు ఈ రిపోర్టు సూచించింది. నిఘా, పర్యవేక్షణ, సమాచార మార్పిడి నుంచి చైనా నౌకాదళ, జలాంతర్గామి కార్యకలాపాలను సమన్వయంతో పర్యవేక్షించడం లాంటి కూడా ఇందులో భాగంగా ఉన్నాయి.

అమెరికా నియంత్రణలోనే హార్మూజ్

అమెరికా నౌకాదళ దిగ్బంధం కొనసాగుతోంది

యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబర్ 21(ప్రజాజ్యోతి): హర్మూజ్ జలసంధి పూర్తిగా అమెరికా నియంత్రణలోనే ఉందని, ఇరాన్ 'దర్టీ బాంబ్' తయారీపై మాకు సమాచారం ఉందని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అక్కడ తమ నౌకాదళం దిగ్బంధం విధించిందని వెల్లడించారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని, 'దర్టీ బాంబ్'ను కానీ సమకూర్చుకోకుండా అడ్డుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు. శుక్రవారం వాషింగ్టన్‌లో విలేకరులతో మాట్లాడిన ట్రంప్ ఈ కామెంట్స్ చేశారు. హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలన్నీ తమ నిబంధనలను పాటించాలని, లేకుంటే దాడులు తప్పవని ఇరాన్ హెచ్చరిస్తున్న నేపథ్యంలో ట్రంప్ పైవిధంగా స్పందించారు. ఇరాన్ అణ్వాయుధ కార్యక్రమాలపై ట్రంప్ తీవ్రస్థాయిలో స్పందించారు. 'ఇరాన్‌కు ఎప్పటికీ అణ్వాయుధం దక్కదు. వారు 'దర్టీ బాంబ్' తయారు చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇరాన్‌లో ఏం జరుగుతుందో మాకు పూర్తిగా తెలుసు. వారు మాట్లాడే ప్రతి మాట, వారెవరు, ఎక్కడున్నారనే సమాచారమంతా మా వద్ద ఉంది' అని తేల్చి చెప్పారు. తన ప్రభుత్వంలోని అధికారులు, మంత్రులను లక్ష్యంగా చేసుకుంటే ఇరాన్ కనీవినీ ఎరుగని మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఈ వారం ప్రారంభంలో తీవ్రంగా హెచ్చరించిన ట్రంప్ శుక్రవారం మాత్రం కాస్త సంయమనంతో మాట్లాడారు. పెట్రోల్ ధరల హెచ్చుతగ్గులు ఇరాన్‌తో జరిగే చర్చలపైనే ఆధారపడి ఉన్నాయని ట్రంప్ పేర్కొన్నారు. 'వారు ఒప్పందం చేసుకోవాలని చూస్తున్నారు. మాకు నిజమైన ఒప్పందం కావాలి. అర్ధశతాబ్దంపైగా వారు ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారు' అని ఇరాన్‌ను విమర్శించారు. తాను అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోపే అమెరికాలో 25 ట్రిలియన్ డాలర్ల కొత్త సంపద సృష్టించారని ట్రంప్ పేర్కొన్నారు. ఇటీవలి ఎన్నికల తర్వాత దేశం 4 ట్రిలియన్ డాలర్లు నష్టపోయిందన్నారు. ఆ ఎన్నికల్లో గెలిచిన వారి పట్ల ప్రపంచం సంతోషంగా లేకపోవడమే దీనికి కారణం అన్నారు. ఆ బరిలో నేను లేననే విషయాన్ని మీరు గుర్తుంచుకోవాలన్నారు. సామాన్య పౌరుల సంక్షేమాన్ని గాలికొదిలేసి ఇరాన్‌లోని నిరంకుశ పాలకులు తమ స్వార్థ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ధ్వజమెత్తారు. ఇరాన్ పాలన మునిగిపోతున్న నావ లాంటిదన్నారు. సముద్ర మార్గంలో రవాణా చేసేందుకు ఇరాన్ వద్ద చమురు నిల్వలు పూర్తిగా అడుగంటిపోయాయని, ఇప్పటికే విక్రయించిన చమురు తాలూకు బిలియన్ల డాలర్ల ఆదాయాన్ని కూడా ఆ దేశం తిరిగి పొందే పరిస్థితి లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఇరాన్ చమురు విక్రయాలకు సహకరిస్తూ, విదేశాల్లో ఉన్న నిధులను రాబట్టేందుకు ప్రయత్నిస్తున్న పలువురు మధ్యవర్తులపై అమెరికా తాజాగా ఆంక్షలు విధించిన నేపథ్యంలో బెసెంట్ ఈ మేరకు 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఇరాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీసేందుకు ఈ ఏడాది ఆగస్టు 24న అమెరికా 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్'ను ప్రారంభించింది. అమెరికా సైనిక దిగ్బంధనం వెలుపల సముద్రంలో ఎక్కడా ఇరాన్ చమురు లేదని, ఈ ఆపరేషన్ మొదలైనప్పటి నుంచి ఒక్క నౌకలోకి కూడా చమురు ఎక్కించలేదని ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. గతంలో చమురు విక్రయాల ద్వారా వచ్చిన బిలియన్ల డాలర్లను 'ఆయిల్ ట్రస్టీలు'గా వ్యవహరించే మధ్యవర్తులు తమ సొంత లాభం కోసం దాచుకోవడంతో, ఇప్పుడు ఇరాన్ ప్రభుత్వం ఆ సొమ్మును రాబట్టుకోవడానికి నానా తంటాలు పడుతోందని పేర్కొంది. అమెరికాతో నెలకొన్న ప్రతిష్టంభనకు తెరదించేందుకు ఏదో ఒక ఒప్పందాన్ని అంగీకరించే ప్రసక్తే లేదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చీ తేల్చిచెప్పారు. ఎలాంటి ఒప్పందమైనా తమ జాతీయ ప్రయోజనాలను కాపాడేదిగా ఉండాలని, భవిష్యత్తులో మళ్లీ యుద్ధం రాదనే పక్కా హామీ ఇవ

ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):
గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సూచించారు. మండల కేంద్రంలో స్వప్న మల్టీ



సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడకుండా, వారికి నిపుణులైన వైద్యుల ద్వారా మెరుగైన వైద్య సలహాలు, సేవలు అందించేందుకు ఇలాంటి శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని, నిపుణులైన వైద్యుల సలహాలు పొందాలని ప్రజలకు సూచించారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సామాజిక బాధ్యతతో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్న స్వప్న మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యాన్ని, వైద్య బృందాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,నవంబర్ 21 ,(ప్రజాజ్యోతి):
ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శనివారం కలెక్టర్ పట్టణంలోని



గొల్లపేట్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా శిబిరాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బీమా నమోదు తీరును పర్యవేక్షించారు. ఒక కుటుంబానికి బీమా నమోదు చేయడానికి దాదాపు ఎంత సమయం అవుతుందో స్వయంగా పరిశీలించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా బీమా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. స్థానిక అధికారులంతా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం శిబిరాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ప్రజలంతా ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం కింద నమోదయ్యేలా చొరవ చూపాలని తెలిపారు. ఈ పథకంపై ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్న వారికి అర్థమయ్యేలా తెలియజేయాలని అన్నారు. ప్రక్రియ పూర్తి చేసిన కుటుంబాల వివరాలన్నీ స్పష్టంగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ తనిఖీలో సిపిఓ గంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, స్థానిక కౌన్సిలర్ సురేష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల పనితీరుపై డీఎంహెచ్ఓ ఆరా!

మంచిర్యాలరూరల్ నవంబర్21(ప్రజాజ్యోతి)
మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. నరేందర్ రాథోడ్ హాజీపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గుడిపేట యూనిట్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గుడిపేటలో కొనసాగు



తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమం, మందుల నిల్వలు,రోగులకు అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు నిర్ణీత సమయంలో అందించడం ఆరోగ్య సిబ్బంది బాధ్యతని స్పష్టం చేశారు.ప్రతి శనివారం నిర్వహించే వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పిల్లల వివరాలను ముందుగానే సేకరించి,టీకాల నమోదును తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు.హాజీపూర్ పీహెచ్‌సీలో వైద్యాధికారులతో సమావేశమైన డీఎంహెచ్ఓ జిల్లాలో వెనుకబడిన 14 రకాల ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.గర్భిణుల నమోదు,మాతా శిశు సంరక్షణ,బీపీ,షుగర్ పరీక్షలు,జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహించరాదన్నారు.30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ అసంక్రమిత వ్యాధుల పరీక్షలు నిర్వహించి వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు.ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రసవం కోసం వెళ్లే గర్భిణుల వివరాలను సైతం సేకరించి వంద శాతం నమోదు చేయాలని,ఇందు కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు.సిబ్బంది సమయపాలన పాటిస్తూ సమన్వయంతో పనిచేయాలని,వ్యాధుల నియంత్రణకు అవసరమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో డెమో అధికారి బుక్కా వెంకటేశ్వర్,వైద్యాధికారి డా.లహరి,ఆరోగ్య పర్యవేక్షకులు రఘుపతి, పద్మ,ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలసదనంలో వసతి పొందుతున్న పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,
నవంబర్ 21 ,(ప్రజాజ్యోతి)
బాలసదనంలో వసతి పొందుతున్న పిల్లలంద



రికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. జాతీయ బాలల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా శనివారం జిల్లా కలెక్టర్ నిర్మల్ గ్రామీణ మండలం కొండాపూర్ గ్రామంలో గల బాలస దనాన్ని సందర్శించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన బాలసద నంలోని వివిధ విభాగాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలంద రికీ అన్ని వసతులు కల్పించాలన్నారు. చిన్నారులతో నేరుగా మాట్లాడి వారి వివరాలు, బాలసదనంలో సౌకర్యాలు, ఇంకా ఏవైనా ఇబ్బందులు ఉన్నాయేమో అని, వారి జీవిత





లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలిగినా వెంటనే అధికారులకు తెలియజేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆటలు ఆడాలని తెలిపారు. బాలసదనం అధికారులతో మాట్లాడుతూ, చిన్నారులకు ఎటువంటి సమస్య వచ్చిన వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రతి ఒక్కరిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అందరూ తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థులను ఇతర రాష్ట్రాలకు విమానాల్లో సందర్శనకు తీసుకువెళ్లాలని సూచించారు. ఆదివారాలు, ఇతర సెలవు దినాల్లో వారికి సందేశాత్మకమైన, వారి మనోస్థైర్యం నింపేలా మంచి మంచి సినిమాలను ప్రదర్శించాల న్నారు. ఆటలు ఆడించాలన్నారు. వినూత్నమైన కార్యక్రమాలు నిర్వహించి వారిని భాగస్వామ్యం చేయాలని చెప్పారు. త్వరలోనే సొంత భవనంలోనికి బాలసదనాన్ని మారుస్తామని హామీ ఇచ్చారు. చిన్నారులతో కేకు కట్ చేయించి, వారికి కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి వినూత్న, అధికారులు మురళి, వైష్ణవి, రాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాసరలో రైతు బజారు, ఫుడ్ ఫెస్టివల్ సందడి

బాసర నవంబర్ 21 (ప్రజా జ్యోతి)
రైతుల కష్టానికి గుర్తిస్తూ వ్యవసాయం ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో బాసరలోని



హంస వాహిని పాఠశాలలో శనివారం రైతు బజారు, ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గా సర్పంచ్ వెంకటేశ్ గౌడ్, ఎంపీడీఓ రామకృష్ణ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది విద్యార్థులు రైతుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు రైతులు పండించిన కూరగాయలు, పండ్లు స్టాళ్లలో ప్రదర్శించారు విద్యార్థులు స్వయంగా తయారు చేసిన సాంప్రదాయవిధ రకాల వంటకాలు ఫుడ్ ఫెస్టివల్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామస్తులు వంటకాలను కొనుగోలు చేసి రుచి చూశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రైతు అంటేనే అన్నదాత అని ప్రతి ఒక్కరూ రైతుల కష్టాన్ని గుర్తించి గౌరవించాలని అన్నారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు వ్యవసాయం వ్యాపారం లావాదేవీలు బయట ప్రపంచం పై అవగాహన కలుగు తుందని పేర్కొన్నారు విద్యార్థులు ప్రతిభను అభినందిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పం డెంట్ ఓంకార్ దేశాయ్ విడిసి అధ్యక్షుడు లింగారావు ప్రభుత్వ పాఠశాలల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు సతెల నరసయ్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మమ్మాయి శ్రీనివాస్ పి ఆర్ టి యు మండల ఉపాధ్యక్షుడు డోసగిరి రమేష్ నాగభూషణ విద్యాలయం ప్రిన్సిపల్ బాబురావు





విశ్రాంత ఉపాధ్యాయుడు కొక్కుల గంగాధర్ మనోహర్ యోగేశ్వర్ బిజెపి మండలాధ్యక్షుడు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం. పీఠాధిపతి జ్ఞానానందగిరి మహారాజ్

జన్నారం,నవంబర్21(ప్రజాజ్యోతి)
నిత్యం యోగా చేయడం వలన సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని బ్రహ్మ జ్ఞాన భారత సంస్థాపకులు, గోకులం నాయక్ పల్లి యోగా పీఠం శంకరాచార్యులు



మహా అవతార్ జ్ఞానానంద గిరి మహారాజ్ అన్నారు.శనివారం రోజున జన్నారం మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్లో బ్రహ్మ జ్ఞాన యోగా విద్యాసంకల్ప సమాలోచన వేదిక ఆధ్వర్యంలో యోగ సత్యం, ఆదిత్య చిల్డ్రన్స్ హాస్పిటల్ డైరెక్టర్ మగ్గిడి తిరుపతి సారధ్యంలో జాతీయస్థాయి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పీఠాధిపతి జ్ఞానానంద గిరి మహారాజు మాట్లాడుతూ మారుతున్న జీవనశైలి, పెరుగుతున్న మానసిక ఒత్తిళ్లు, శారీరక సమస్యల నేపథ్యంలో యోగా ధ్యానం ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని పిలుపునిచ్చారు.ఆరోగ్యకర మైన జీవనం,మానసిక ప్రశాంతత, వ్యక్తిత్వ వికాసానికి యోగ ఎంతగానో దోహద పడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాభ్యాసాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు యోగ పై అవగాహన కలిగించి విద్యా వ్యవస్థలో భాగంగా అమలు చేస్తే ఆరోగ్యవంతమైన, క్రమశిక్షణ కలిగిన సంస్కారవంతమైన భవిష్యత్తు తరాన్ని తీర్చిదిద్దవచ్చు అని అన్నారు. యోగాను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకె ళ్లడమే మహా సంకల్పం ప్రధాన లక్షమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఓంకార నాదం, ప్రార్థనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.తల్లిదండ్రులు, గురువులు, ప్రకృతి పట్ల కృతజ్ఞతా భావాన్ని పెంపొందించుకోవాలని సందేశం ఇచ్చారు. యోగా కేవలం వ్యాయామం మాత్రమే కాదని శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక సమతుల్యత ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణను పెంపొందించే జీవన విధానమని వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముజాఫర్ అలీ ఖాన్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,మండల వాసులు తదితరులు పాల్గొన్నారు.



ఆంగ్లభాషపై పట్టు- విజయానికి మెట్టు

కిష్టాపూర్‌లో మండల స్థాయి ఆంగ్ల ప్రతిభా పోటీలు

జన్నారం,నవంబర్21(ప్రజాజ్యోతి):
తెలంగాణ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మరియు ఎస్సీఈఆర్టీ తెలంగాణ సహకారంతో మండలంలోని కిష్టాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున మండల స్థాయి ఆంగ్ల భాషా ప్రతిభా పాటవ పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు గుండ రాజన్న పాల్గొన్నారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ కన్వీనర్ ప్రకాష్ బానావత్ మాట్లాడుతూ, ప్రపంచంలో ఆంగ్ల భాషకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఆంగ్లంపై పట్టు సాధిస్తే అనేక ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. సాంకేతికంగా, వైజ్ఞానికంగా ఎదగాలంటే ఆంగ్లభాషపై



పట్టు ఎంతో అవసరమన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం పొందుతారని తెలిపారు.అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. టెడ్ ఎడ్ టాక్ సీనియర్స్ విభాగం లో కిష్టాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థిని ఎస్ స్నిగ్ధ శ్రీ ప్రథమ బహుమతి, జెడ్పిహెచ్ఎస్ బాదం పెల్లికి చెందిన జే. కీర్తన ద్వితీయ బహుమతి, జూనియర్స్ విభాగంలో జెడ్ పి హెచ్ ఎస్ కిష్టాపూర్ విద్యార్థిని ఏ. హర్షిణి ప్రథమ, జెడ్ పి హెచ్ ఎస్ మురిమడుగు విద్యార్థి టి. సాత్విక్ సాయి ద్వితీయ బహుమతి,తెలంగాణ ఒలంపియాడ్ ఆంగ్ల పరీక్ష సీనియర్స్ విభాగంలో జడ్పిహెచ్ఎస్ బాదం పెళ్లి విద్యార్థిని ఎస్. కావ్య శ్రీ ప్రథమ బహుమతి, జెడ్పిహెచ్ఎస్ కిష్టాపూర్ విద్యార్థిని ఏ. అనన్య ద్వితీయ బహుమతి, జూనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి– జి. హర్షిత ద్వితీయ బహుమతి జి. ప్రశాంత్ పాల్ అందుకున్నారు.ఈ కార్యక్రమంలో కో–కన్వీ నర్ శ్రీనివాస్, ఆంగ్ల ఉపాధ్యాయులు దామక కమలాకర్, కవిత, రవీందర్, అనుముల రాజన్న, మణెమ్మ, రాజన్న, దారా రమేష్ మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

షెడ్లుతొలగించారు..ఉపాధికి దారి చూపేదెవరు?

మంచిర్యాలరూరల్ నవంబర్21(ప్రజాజ్యోతి)
అర్ధ శతాబ్ద కాలంగా చిన్నచిన్న వ్యాపారాలే ఆధారంగా జీవనం సాగిస్తున్న చిరువ్యాపారులకు ఇప్పుడు ఉపాధి కష్టాలు ఎదురయ్యాయి.మంచిర్యాల



మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మార్కెట్ ఏరియాలో సర్వే నంబర్ 87ను ఆనుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్న పలువురు చిరువ్యా పారుల పరిస్థితి దయనీయంగా మారింది.గత 50 ఏళ్లుగా ఇదే ప్రాంతంలో చిన్నచిన్న షెడ్లు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు.కానీ సదరు స్థలం ప్రైవేట్ భూమి కావడంతో ఇటీవల టౌన్ ప్లానింగ్ అధికారులు షెడ్లను తొలగించారు.అనంతరం భూమి యజమాని రేకులత ప్రహరీ నిర్మించుకోవడంతో వ్యాపారులు రోడ్డును ఆనుకొని ఉన్న బండ్ల పై చిన్నచిన్న వ్యాపారాలు కొనసాగిస్తు న్నారు.ఈక్రమంలో రహదారిపై వ్యాపారాలు నిర్వహించడం వల్ల వాహనదా రులకు ఇబ్బందులు కలగడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని,శాశ్వత షెడ్లు ఏర్పాటు చేసుకోవద్దని టౌన్ ప్లానింగ్ అధికారులు హెచ్చరించినట్లు తెలిసింది.దీంతో చిరువ్యాపారులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

--ఉపాధి కోల్పోతామనే ఆందోళన:

ఎన్నో ఏళ్లుగా ఇదే ప్రాంతాన్ని నమ్ముకొని జీవిస్తున్న తమకు ఇప్పుడు వ్యాపారాలు చేసుకునే అవకాశం లేకుండా పోతోందని చిరువ్యాపారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.ఉన్నచోట వ్యాపారం చేయనివ్వకపోతే తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నిస్తున్నారు.రహదారికి అడ్డంకులు లేకుండా ప్రత్యామ్నాయ స్థలం కేటాయించి వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

--ఎమ్మెల్యే స్పందిస్తారా.. ప్రత్యామ్నాయం చూపిస్తారా?:

స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్యపై ప్రత్యేక చొరవ తీసుకొని చిరువ్యాపారులకు న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు.మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అనువైన ప్రాంతాన్ని గుర్తించి చిన్నచిన్న షెడ్లు ఏర్పాటు చేయడంతో పాటు వారి జీవనోపాధికి భరోసా కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

--అధికారుల వాదన ఇదీ..:

ఈవిషయంపై టౌన్ ప్లానింగ్ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించగా రహదారిపై వ్యాపారాలు చేయడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం వాటిల్లే అవకాశం ఉందని తెలిపారు.రోడ్డు వెడల్పు కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలోనే షెడ్లను తొలగించినట్లు వివరించారు.రోడ్డు భద్రత కోసం అధికారులు తీసుకుంటున్న చర్యలు సమంజసమే అయినప్పటికీ,దశాబ్దాలుగా ఆ ప్రాంతంపై ఆధారపడి జీవిస్తున్న చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించడం కూడా పాలకవర్గం బాధ్యత కాదా? అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.

పేద కుటుంబాలకు కొండంత అండ.. ఇందిరా బీమా

- ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా భరోసా

- పెద్దగూడెం నుంచి ఇందిరా కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- అర్హులందరూ బీమా నమోదు చేసుకోవాలి: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, నవంబరు 21 (ప్రజాజ్యోతి): కుటుంబ పెద్దను కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం పెద్దగూడెం గ్రామం నుంచి జిల్లావ్యాప్తంగా ఈ పథకం నమోదు ప్రక్రియను ఎమ్మెల్యే, కలెక్టర్ ఆదర్శ్ సురభి, డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 18 నుంచి 59 ఏళ్ల వయస్సు గల అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలతో పాటు నామినీ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. కుటుంబ పెద్ద మరణిస్తే బాధిత కుటుంబానికి రూ.5 లక్షల బీమా పరిహారం అందుతుందని తెలిపారు. జిల్లాలోని



268 గ్రామపంచాయతీలు, 80 మున్సిపల్ వార్డుల్లో నమోదు ప్రక్రియ ప్రారంభమైనట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఆరు గ్యారంటీలతో పాటు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, వనపర్తి నియోజకవర్గంలో సుమారు 35 వేల కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నియోజకవర్గానికి 5,500 ఇళ్లు మంజూరు కాగా, పెద్దగూడెంకు 62 ఇళ్లు కేటాయించినట్లు తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. అనంతరం ఐదు కుటుంబాలకు బీమా నమోదు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు మాధవి, శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, సర్పంచ్ పుష్పలత, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా పిక్కృష్ణ పూర్తి అదనపు బాధ్యతల స్వీకరణ

స్థానిక సంస్థల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తా

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యం

గద్వాల నవంబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జోగులాంబ గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా పి.కృష్ణ పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా పి.కృష్ణ మాట్లాడుతూ,తనపై నమ్మకంతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి



అంకితభావం,నిబద్ధతతో సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.జిల్లాలో గ్రామీణ,పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిలో స్థానిక సంస్థల పాత్ర కీలకమని తెలిపారు.గ్రామ పంచాయతీలు,మండల పరిషత్‌లు, మున్సిపాలిటీల పరిధిలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు.గ్రామ పంచాయతీల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ సేవలను మెరుగుపరచడం,పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సమస్యల పరిష్కారం,రహదారులు,డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతానని వెల్లడించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో అందేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానన్నారు.స్థానిక సంస్థల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ,నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక సంస్థల పనితీరును పరిశీలించడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.జిల్లా అభివృద్ధి లక్ష్యాల సాధనలో తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పి.కృష్ణ స్పష్టం చేశారు.

వాహనదారులకు రైతులు ఇబ్బందులు కలిగించకండి

ఎస్సై నరేష్ కుమార్



వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్:
మీ భద్రత మా బాధ్యత రోడ్డు భద్రత మనందరిదీ బాధ్యత అని స్థానిక ఎస్సై నరేష్ కుమార్ అన్నారు.ప్రస్తుతం వరి ధాన్యం కోతల సీజన్‌లో రైతులు రహదారులపై వరి ధాన్యాన్ని ఆరబెడుతున్నారు.ఈ విధంగా రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టడం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది ముఖ్యంగా రాత్రి సమయాల్లో రోడ్లపై ధాన్యం కుప్పలు,రాళ్లు, కట్టెలు, సరైన హెచ్చరికలు లేని ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంటుందని ఆయన అన్నారు. రైతులు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలు రహదారులపై వరి ధాన్యాన్ని ఆరబెట్టడం పూర్తిగా నివారించండి. ప్రత్యామ్నాయంగా కల్లాలు, ఖాళీ స్థలాలను వినియోగించండి. రోడ్డుపై రాళ్లు, కట్టెలు, ఇతర వస్తువులను అడ్డుగా పెట్టవద్దు. రాత్రి సమయంలో రహదారులపై ధాన్యాన్ని ఆరబెట్టడం లేదా నిల్వ ఉంచడం చేయవద్దు. తప్పనిసరి పరిస్థితుల్లో రహదారి పక్కన పనులు చేపడితే వాహనదారులకు స్పష్టంగా కనిపించే రిఫ్లెక్టివ్ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు వారు వివరించారు. రహదారిపై వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలిగించవద్దు. ధాన్యం ఆరబెట్టిన వెంటనే రహదారిని పూర్తిగా శుభ్రం చేసి వాహనాల రాకపోకలకు అందుబాటులో ఉంచండి. ఒక్క నిమిషం నిర్లక్ష్యం – ఒక నిండు ప్రాణానికి ప్రమాదం! మీ ధాన్యం మీకు ముఖ్యం... కానీ ప్రతి మనిషి ప్రాణం అంతకంటే ముఖ్యం. రైతు సోదరులు పోలీస్ శాఖ సూచనలను పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించగలరని ఆయన కోరారు.

పుల్గర్‌చర్ల గ్రామంలో లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.
తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సిద్దిపేట బహిరంగ సభ వేదికగా ప్రకటించిన ప్రతిష్టాత్మక ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శనివారం మండల పరిధిలోని పుల్గర్ చర్ల గ్రామంలో ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో



గ్రామ సర్పంచ్ బత్తుల బాలరాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల గోపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో దరఖాస్తుల నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయితీ సెక్రటరీ జి.రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని గ్రామంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి వద్ద ఈ పథకానికి సంబంధించిన దరఖాస్తులను ఉచితంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఎలాంటి జిరాక్స్ ప్రతులు, ఇతర ధ్రువపత్రాలు అవసరం లేదని, కేవలం రేషన్ కార్డు నంబరు, సెల్‌ఫోన్ నంబరు, ఇంటి నంబరు ఉంటే సరిపోతుందని వివరించారు. ఎలాంటి కాగితపు పనులు లేకుండా పూర్తిగా అంతర్జాలం ద్వారా దరఖాస్తు నమోదు చేస్తారని పేర్కొన్నారు. దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన అనంతరం కుటుంబ బీమా గుర్తింపు సంఖ్యను నమోదు చేసుకోవడంతో పాటు, దరఖాస్తుదారుడి సెల్‌ఫోన్‌కు సంక్షిప్త సందేశం రూపంలో బీమా గుర్తింపు సంఖ్య అందుతుందని తెలిపారు. రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు గల అర్హులకు ఈ పథకం వర్తిస్తుందని, ప్రతి కుటుంబం నుంచి ఒకరికి జీవిత బీమా సౌకర్యం కల్పించనున్నట్లు వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన 20 రోజుల గడువులోగా అర్హులైన వారు గ్రామ పంచాయతీ కార్యాలయానికి వచ్చి తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ పథకంపై కొందరు వ్యాప్తి చేస్తున్న అపోహలు, వదంతులను ప్రజలు నమ్మవద్దని, దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఉచితమని స్పష్టం చేశారు. ఈ పథకం కోసం ఎవరికీ ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని, బయట వ్యక్తులకు డబ్బులు ఇవ్వకుండా నేరుగా గ్రామ పంచాయతీ కార్యదర్శిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డులో ఒంటరి వ్యక్తులుగా నమోదైన వారికి సంబంధించిన మార్గదర్శకాలు ఇంకా అందలేదని, మరో రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం నుంచి స్పష్టమైన సూచనలు వచ్చిన అనంతరం వారికి కూడా దరఖాస్తు ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురక మద్దిలేటి, మాజీ ఉపసర్పంచ్ బిజ్జ నరేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు పింజారి సుభాన్, అలకుంట చిన్న పద్మమ్మ, బిజ్జ కళావతమ్మ, పార్టీ కార్యకర్తలు నరేష్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

మఖ్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకంతో మత్స్యసంపద అభివృద్ధి

మత్స్య సంపద అభివృద్ధితో మత్స్యకారుల కుటుంబాల్లో ఆర్థిక వెలుగులు

జిల్లా మత్స్య శాఖ అధ్యక్షులు ఎ.కాంత్ కుమార్ ముదిరాజ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 21 (ప్రజా జ్యోతి):
నారాయణపేట జిల్లాలో మఖ్తల్ – నారాయణపేట– కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా నీరు సమృద్ధిగా ఉంటే మత్స్యసంపద పుష్కలంగా వృద్ధి చెంది మత్స్యకారుల కుటుంబాల్లో ఆర్థిక వెలుగులు నిండుతాయి అని జిల్లా మాత్స్య శాఖ అధ్యక్షులు





ఎ.కాంత్ కుమార్ ముదిరాజ్ అన్నారు. శనివారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మాత్స్య శాఖ అధ్యక్షులు ఎ.కాంత్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మత్స్యకారులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజానికి పోషకాహారాన్ని అందిస్తూ, దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న మత్స్యకారుల కృషి ఎంతో అభినందనీయం అని జిల్లా మత్స్యకారుల సహకార సంఘాల చైర్మన్ కాంత్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట జిల్లా అభివృద్ధిలో మఖ్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకం కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని చెరువులు, కుంటలు, జలాశయాలకు నీటి లభ్యత పెరిగితే వ్యవసాయ రంగంతో పాటు మత్స్యరంగం కూడా గణనీయంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికి సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, నారాయణ పేట్ ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి,మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డికి ఈ సందర్భంగా నారాయణ పేట్ జిల్లా మాత్స్య కారుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నీటి వనరులు సమృద్ధిగా ఉంటే చేపల ఉత్పత్తి పెరుగుతుందని, తద్వారా వేలాది మత్స్యకార కుటుంబాలకు జీవనోపాధి, ఆర్థిక భరోసా లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. రోహు, కట్ల, మృగాల వంటి దేశీయ చేపల పెంపకాన్ని ప్రోత్సహించడంతో పాటు చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలు, ఆధునిక హ్యాచరీలు, చేపల మార్కెటింగ్ వ్యవస్థలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మత్స్యకార సహకార సంఘాలను బలోపేతం చేసి, ప్రతి గ్రామంలోని మత్స్యకారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాజెక్టు పరిధిలోని చెరువులు, జలాశయాల్లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శాస్త్రీయ పద్ధతుల్లో చేప పిల్లలను విడుదల చేసి, స్థానిక మత్స్యకార సంఘాలకు చేపల పెంపకం ద్వారా ఉపాధి కల్పించాలన్నారు. అదేవిధంగా మత్స్యకార యువతకు ఆధునిక చేపల పెంపకం పద్ధతులపై శిక్షణ, చేపల రవాణా వాహనాలు, కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు కల్పిస్తే నారాయణపేట జిల్లా మత్స్య ఉత్పత్తిలో రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమం, అభివృద్ధికి మరిన్ని ప్రాధాన్యతలు కల్పించాలని,మక్తల్–నారాయణపేట–కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని మత్స్యరంగ అభివృద్ధితో అనుసంధానం చేస్తూ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు."నీరు సమృద్ధిగా ఉంటే మత్స్యసంపద వృద్ధి చెందుతుంది – మత్స్యసంపద వృద్ధి చెందితే మత్స్యకారుల కుటుంబాల్లో ఆర్థిక వెలుగులు నిండుతాయి."
నారాయణపేట జిల్లాను వ్యవసాయంతో పాటు మత్స్యరంగం లోనూ అభివృద్ధి చెందిన జిల్లాగా తీర్చిదిద్దడమే మన లక్ష్యమని కాంత్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి,ఎమ్మెల్యే వ్యక్తి గత సహాయకులు చిట్టెం మాధవ రెడ్డి, జిల్లా మాత్స్య శాఖ అధికారి రెహమాన్,ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు సరఫ్ నాగరాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొనంగేరి హన్మంతు,జిల్లా మాత్స్య శాఖ డైరెక్టర్ హన్మంతు, జిల్లా వెటర్నరీ అధికారి జగదీశ్వరి, కౌన్సిలర్ లు రాము, సంక్షపూర్ మల్లేష్,కాకర్ల భీమయ్య, వివిధ గ్రామాల మాత్స్య శాఖ అధ్యక్షులు, పెరపాళ్ళ సర్పంచ్ అంజప్ప, పబ్లిక్ ప్రసికుటర్ ఆకుల బాలప్ప, మాజీ కౌన్సిలర్ మారుతి మత్స్యకారులు ముదిరాజులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ అక్కుపై చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లాలోని కార్మిక వర్గం కదలి రావాలి

సిఐటియు జిల్లా అధ్యక్షులు సిఆర్ గోవింద్ రాజ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,నవంబర్ 21 (ప్రజా జ్యోతి):
మఖ్తల్ పట్టణ కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో డిసెంబర్ 1,2,3 తేదీలలో జరిగే పార్లమెంట్ అక్కుపై ఢిల్లీలో నిర్వహించే మహాధర్నా కు సంబంధించిన చలో ఢిల్లీ వాల్ పోస్టర్ ను సిఐటియు జిల్లా అధ్యక్షులు సి ఆర్ గోవింద్ రాజ్,సిఐటియు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఆశ వర్కర్లతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిఆర్ గోవింద్ రాజ్,సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్, మీ స్కిన్ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి మాట్లాడుతూ రాష్ట్రంలో మూడు లక్షల మంది స్కీం వర్కర్లు, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకెపి, వివో ఏ, ఆర్.పి, సమగ్ర శిక్షణ, నేషనల్ హెల్త్ మిషన్, ఉపాధి హామీ, 108, 104, అర్బన్ హెల్త్, ఆయుష్ తదితర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్నారు. వీరిని కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలి. పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ అమలు, హెచ్ఆర్ పాలసీ, రెగ్యులరైజేషన్ చేయాలని 1 నుండి 3 వరకు జరిగే అక్కుపై ఢిల్లీ పార్లమెంట్ కార్యక్రమాల్లో అత్యధిక సంఖ్యలో కార్మికులను పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మోడీ ప్రభుత్వం 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులను అమల్లోకి తెచ్చింది కనీస వేతనాన్ని మరింత దిగజార్చింది. 8 గంటల పనిని 12 గంటలకు పెంచింది. కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టి యజమానులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించి బడా పెట్టుబడుదారి కార్పొరేట్లకు ఊడిగం చేసే పద్ధతుల్లో ఈరోజు నరేంద్ర మోడీ విధానాలు అవలంబిస్తున్నది. దేశంలో ఒక శాతం సంపన్నుల వద్ద దేశ సంపదలో 40% పోగుబడింది. దేశ జనాభాలో అట్టడుగునా 50 శాతంగా ఉన్న ప్రజల వాటా 6 శాతం మాత్రమే. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంపన్నుల మీద ఉన్న జాలి కార్మికులకు కనీస వేతనాలు పెంచేందుకు వారికి చేతులు రావడం లేదు. కానీ మనం చెల్లించే పన్నులతో కార్పొరేట్ల, పారిశ్రామికవేత్తలకు ఎదురు రాయితీలిచ్చి వారిని మరింత సంపన్నులుగా చేస్తున్నాయి.
సంపదలను సృష్టిస్తున్న కార్మికులు దానిలో తమ న్యాయమైన వాటికై ఉద్యమించాలి. భార్య, భర్త ఇద్దరు పిల్లలు, తల్లిదండ్రులున్న కుటుంబానికి ఆహారం, ఇంటి అద్దె, బట్టలు, ఇంధనం మరియు రవాణా, విద్య మరియు వైద్యానికి నేటి ధరలతో పోల్చితే కనీస వేతనం నెలకు రూ. 42, వేలు ఇవ్వాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. ఇదే స్థాయిలో హమాలి, ఆటో, బిల్డింగ్, గిగ్, స్వయం ఉపాధి కార్మికులకు కూడా నెల ఆదాయం రూ. 42 వేలు గ్యారెంటీ చేయాలి. కనీస వేతనం 42, వేలు రూపాయలలో సగం పెన్షన్ రూపంలో, ఈపీఎస్, సిపిఎస్, ఎన్ పి ఎస్ మరియు సామాజిక పెన్షనర్లకు ఇవ్వాలి.
తక్షణమే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి. సంఘటిత, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఈఎస్ఐ గ్రాట్యూటీ అమలు చెయ్యాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశంగా కార్మిక వ్యతిరేక విధానాల నిరసిస్తూ చలో ఢిల్లీకి ఈ జిల్లాలోని కార్మిక వర్గం కదలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకురాలు గోవిందమ్మ, యశోద, అమీనా బేగం, ఇందిరా, సుజాత, అనురాధ, పార్వతమ్మ, బాలమణి, శివమ్మ,వెంకటలక్ష్మి , పర్జన బేగం, అనంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

రెండో విడతలో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయాలి

పీఎం ఆవాస్ పథకం ప్రయోజనం పొందేందుకు జాబ్ కార్డులు తప్పనిసరి

రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకాన్ని అర్హులకు వర్తింపజేయాలి

సమీక్ష సమావేశంలో హౌసింగ్ ఎండీ గౌతమ్,జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల నవంబర్ 21(ప్రజా జ్యోతి ప్రతినిధి):
జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని,మొదటి విడతలో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ అధికారులను ఆదేశించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకుంటున్న ప్రతి అర్హులైన లబ్ధిదారుడికి పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా అదనపు సహకారం అందేలా జాబ్ కార్డులు తప్పనిసరిగా అందజేయాలని సూచించారు.శనివారం జిల్లాలో పర్యటించిన హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హౌసింగ్ ఎండీ మాట్లాడుతూ,గుడిసెలు లేని తెలంగాణ లక్ష్యంగా ప్రతి కుటుంబానికి పక్కా గృహాన్ని నిర్మించి ఇవ్వాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు.ఇందులో భాగంగా





మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల చొప్పున లబ్ధిదారులను గుర్తించి మంజూరు చేసినట్లు తెలిపారు.సొంత స్థలం ఉన్నవారు ఇంటి నిర్మాణానికి దరఖాస్తు చేసుకోగా,సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి గ్రామ కమిటీల ద్వారా అర్హులను ఎంపిక చేసి ఇళ్లు మంజూరు చేశారని వివరించారు.

రెండో విడతలో మార్గదర్శకాల ప్రకారం ఇళ్ల మంజూరు

రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి 2,000 ఇళ్ల చొప్పున నిర్మించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు.ఇందులో భాగంగా రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకం కింద రేకుల షెడ్లు,పెంకుల ఇళ్ల స్థానంలో ఆర్‌సీసీ పైకప్పు నిర్మించుకునేందుకు అర్హులైన లబ్ధిదారులకు రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నట్లు పేర్కొన్నారు.ప్రతి నియోజకవర్గంలో ఈ పథకం కింద 500 ఇళ్లు,గుడిసెల్లో నివసిస్తున్న వారికి మరో 500 ఇళ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు.గుడిసెలను తొలగించి పక్కా ఇళ్లు నిర్మించుకునే వారికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు వివరించారు.

పీఎం ఆవాస్ పోర్టల్‌లో నమోదు తప్పనిసరి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా నిరుపేదలకు పక్కా ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్నందున, అర్హులైన లబ్ధిదారుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు.ఇందుకు అవసరమైన ఎఫ్‌టీఓ (ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్) జనరేట్ చేయాలని అధికారులకు ఆదేశించారు.వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి కూడా వీబీ-జీ రామ్‌జీ పథకం కింద రూ.12 వేల ఆర్థిక సహాయం అందుతుందని తెలిపారు.మొదటి విడతలో ఇళ్ల నిర్మాణాలను కప్పు స్థాయి వరకు చేపట్టి పూర్తి చేయలేకపోయిన లబ్ధిదారులను గుర్తించి,వారికి అవగాహన కల్పించడం ద్వారా నిర్మాణాలను పూర్తి చేయించాలని సూచించారు.

నిర్మాణాల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లాలో మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల్లో చాలామంది ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశాలు చేశారని తెలిపారు.రెండో విడతలో ఇళ్ల మంజూరుకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి,క్షేత్రస్థాయిలో పరిశీలన అనంతరం మంజూరు చేస్తున్నట్లు వివరించారు.రూఫ్ రీప్లేస్‌మెంట్ పథకం ద్వారా పక్కా గృహాల నిర్మాణానికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. హౌసింగ్ అధికారులు,ఎంపీడీవోలు,పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ కమిషనర్లు,వార్డు అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.అనంతరం గద్వాల ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్ ఎండీ గౌతమ్ సంబంధిత అధికారులతో మరోసారి సమీక్ష నిర్వహించారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాల పురోగతి,పూర్తయిన ఇళ్ల వివరాలు, నూతనంగా మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను సమీక్షించారు.నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించాలని,పథకం మార్గదర్శకాల ప్రకారం అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని,నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు,డీఆర్‌డీఓ ముషాహిదా బేగం, జడ్పీ సీఈఓ నాగేంద్రం,డీపీఓ శ్రీకాంత్,గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్,తహసీల్దార్ హరికృష్ణ,పలువురు ఎంపీడీవోలు,హౌసింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ రవి

రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్లు చేపట్టాలి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 21 ప్రజాజ్యోతి:
ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రవి అధికారులకు సూచించారు. శనివారం ధర్మసాగర్



మండలం పెద్దపెండ్యాల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలు, కేంద్రం నిర్వహణకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకొచ్చే రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు, కేంద్రం నిర్వాహకులకు సూచించారు. రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో గ్రామ సర్పంచ్ తోట నాగరాజు, తహసీల్దార్ భావ్ సింగ్, సివిల్ సప్లై డీటీ భద్రు నాయక్, ఏఈఓ సరిత, సీఓ రాజిరెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.

ములుగు జిల్లాలోని ముదిరాజులకు ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవ శుభాకాంక్షలు

శుభాకాంక్షలు తెలిపిన మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు కంబాల రవి,సీనియర్ నాయకుడు డోలి రమేష్

ములుగు నవంబర్ 21 (ప్రజాజ్యోతి):
ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవ సందర్భంగా నూతన కలెక్టరేట్ లో ఉన్న జిల్లా మత్స్యశాఖ కార్యాలయం వద్ద అధికారులతో మత్స్య శాఖ సీనియర్ నాయకులు డోలి రమేష్,మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు కంబాల రవి మాట్లాడారు.ఈ సందర్భంగా మత్స్యశాఖ సీనియర్ నాయకులు డోలి



రమేష్,మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు కంబాల రవి ములుగు జిల్లాలో ఉన్న ముదిరాజులందరికీ ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని,ఉచిత చేప పిల్లల పంపిణీ, సంచార వాహనాలను అందజేసి మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి చెందడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి బాగుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా ఇందిరమ్మ జీవిత బీమా

పథకాన్ని ప్రారంభించిన సర్పంచ్ పానుగంటి గిరి

దేవరుప్పుల, నవంబర్ 21(ప్రజాజ్యోతి):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పానుగంటి



గిరి అన్నారు.శనివారం పెద్దమడూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి ఈ పథకం ఎంతో భరోసానిస్తుందన్నారు.కుటుంబ పెద్ద అకాల మరణం చెందితే ఆ కుటుంబం ఆర్థికంగా కుంగిపోకుండా ఈ బీమా అండగా నిలుస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.గ్రామంలో ఎవరూ మిగిలిపోకుండా చూడాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రాధిక వార్డు సభ్యుడు గణిపాక ప్రశాంతి యాదగిరి మోటికె రాములు బోనగిరి పరుశురాములు బోనగిరి ఎల్లయ్య మునిగే యాదగిరి గనుపాక మల్లయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

గోపనపల్లిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా దరఖాస్తుల నమోదు

పర్వతగిరి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):
పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామపంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో భాగంగా లబ్ధిదారుల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో మాలోతు



శంకర్, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి పాషా తదితరులు పాల్గొన్నారు. అర్హులైన కుటుంబాల వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను పర్యవేక్షించారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు పకడ్బందీగా చేపట్టాలి..

రూ.5 లక్షల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పిస్తున్న నేపథ్యంలో, లబ్ధిదారుల నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్ ఏనుగులగడ్డ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల నమోదు





శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. లబ్ధిదారుల వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. కుటుంబానికి ఆర్థిక ఆధారంగా ఉన్న సంపాదించే వ్యక్తి అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే, ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ఆదుకోవడమే పథకం ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ పథకం కింద అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పిస్తుండగా, బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. నమోదు ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా దరఖాస్తుల స్వీకరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాలు, పట్టణ ప్రాంతాల్లో సంబంధిత వార్డు కార్యాలయాలు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక నమోదు శిబిరాల ద్వారా ప్రజలు తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలు నమోదు కేంద్రాలకు వెళ్లి అధికారుల సహకారంతో ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వెంకన్న, కాజీపేట డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదులో తప్పులు లేకుండా చూడాలి

ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వర్తిస్తుంది

జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రఘునాథపల్లి, నవంబర్ 21(ప్రజాజ్యోతి):
ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా రూ.5 లక్షల పథకంలో అర్హులైన ప్రతి కుటుంబం తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శనివారం, జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని నిడిగొండ గ్రామ





పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం దరఖాస్తుల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా★ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా దరఖాస్తుల నమోదు విధానం, లబ్ధిదారుల వివరాల సేకరణ, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక నమోదు కేంద్రాలు, క్యాంపులలో ప్రతి ఒక్కరూ తమ దరఖాస్తు ఫారాల్లో ఫోన్ నంబర్, ఆధార్ నంబర్‌తో పాటు పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.
దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షల బీమాతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించి, ప్రజలకు భరోసా కల్పించే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. ఈ పథకం ప్రతి కుటుంబానికి భద్రతా కవచం లాంటిదని, అర్హులైన ప్రతి కుటుంబాన్ని ఈ పథకంలో నమోదు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. గతంలో ఎల్ఐసీ వంటి బీమా పాలసీల కోసం వ్యక్తులు స్వయంగా సంవత్సరానికి వేల రూపాయలు చెల్లించేవారని, కానీ ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దాదాపు కోటి కుటుంబాలకు ప్రభుత్వమే బీమా ప్రీమియం చెల్లించి భరోసా కల్పిస్తుందని తెలిపారు. ఈ పథకం అమలులో పేద, ధనిక అనే వ్యత్యాసం లేకుండా 18 నుంచి 59 సంవత్సరాల వయసు కలిగిన వారందరికీ, తెల్ల రేషన్ కార్డు (బీపీఎల్) (లేదా) ఏపీఎల్ ఉన్నప్పటికీ, గతంలో రైతు బీమా ఉన్నా లేకపోయినా అర్హులైన ప్రతి కుటుంబానికి వర్తిస్తుందని తెలిపారు. సహజ మరణమైనా, అనారోగ్యంతో మరణించినా (లేదా) ప్రమాదవశాత్తు మరణించినా ఈ పథకం ద్వారా రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. అలాగే కుటుంబ సభ్యులను నామినీలుగా కుమార్తె (లేదా) కుమారుడిని తమ ఇష్టానుసారం ఎంపిక చేసుకోవడంతో పాటు, వారికి ఎంత శాతం బీమా వాటా ఇవ్వాలో బీమా పొందే వ్యక్తి నిర్ణయించుకోవచ్చని తెలిపారు. నామినీ మైనర్ (18 ఏళ్ల లోపు) అయితే బయటి వ్యక్తిని సైతం సంరక్షకుడిగా (గార్డియన్) నియమించుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని వివరించారు. నిడిగొండ గ్రామ పంచాయతీలో సుమారు 900 కుటుంబాలు ఉన్నందున వారందరి వివరాలను సరైన విధంగా నమోదు చేయాలని, డేటా ఎంట్రీలో సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఆధార్ కార్డులోని పుట్టిన తేదీ ఆధారంగానే వివరాలను నమోదు చేయాలని, డేటా ఎంట్రీలో తప్పులు దొర్లకుండా ఫోన్ నంబర్, ఆధార్ నంబర్లను ఖచ్చితంగా రెండుసార్లు సరిచూసుకోవాలని సూచించారు. నమోదు పూర్తయిన తర్వాత వచ్చే ఫోన్ మెసేజ్‌ను తప్పనిసరిగా పరిశీలించాలని లబ్ధిదారులకు తెలిపారు. అనుకోని సమయంలో మెసేజ్ రాకపోతే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి, తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల డేటా ఎంట్రీ వివరాలను భద్రపరచి, ప్రతిరోజూ పూర్తి చేసిన వివరాలను ఎంపీడీవోకు అందజేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి కుటుంబం బీమా రక్షణలో భాగస్వాములు కావాలని వెల్లడించారు. స్థానికంగా ఉండకుండా హైదరాబాద్ వంటి ఇతర ప్రాంతాలకు ఉద్యోగాల నిమిత్తం వెళ్లిన వారికి కూడా పథకం వివరాలను తెలియజేసి, వారి నమోదుకు కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మారుజోడు రాంబాబు, గ్రామ సర్పంచ్ వీరస్వామి, ఉప సర్పంచ్ రాజు, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలలో సేయింట్ ఆంథోనీస్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ములుగు నవంబర్ 21 (ప్రజాజ్యోతి):
ములుగు గ్రంథాలయంలో వారం రోజుల పాటు నిర్వహించిన వివిధ అంశాలలో సెయింట్ ఆంథోనీస్ పాఠశాల విద్యార్థులు పాల్గొని బహుమతులు అందుకున్నారు. మ్యూజికల్ చైర్ లో మొదటి బహుమతి సుమయ,రెండవ బహుమతి ఫారిక్, మూడవ బహుమతి చింతల సాయి రిషిత , రంగోలిలో మొదటి బహుమతి అలోకిత, అంశు,ఐశ్వర్య,అక్షయ, హన్విల్,వ్యాసరచన పోటీలో మూడవ బహుమతి బానోత్ కార్తిక, చిత్రలేఖనం పోటీలో ద్వితీయ బహుమతి పోరిక శాన్విత బహుమతులు అందుకున్నారు.ఈ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తూ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవి చందర్,మున్సిపల్ కమిషనర్ సంపత్ విద్యార్థులు చదువుతో పాటు కకళలపై మక్కువ పెంచుకోవాలని,మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి, పుస్తక పఠనంపై ఆసక్తి పెంపొందించుకోవాలని తెలుపుతూ విద్యార్థులను అభినందించారు.అలాగే పాఠశాల కరస్పాండెంట్ యారవ కవితారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని ప్రతినిత్యం విద్యతోపాటు ఇతర అంశాలపై కూడా సాధన చేయాలని చెబుతూ వారిని అభినందించారు. హెడ్ మాస్టర్ కందాల రమేష్ మాట్లాడుతూ మన పాఠశాల విద్యార్థులు ఈ అంశంపై పోటీలు నిర్వహించిన అందులో బహుమతులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువస్తున్నారని వారిని అభినందించారు. పాఠశాల డైరెక్టర్స్ బొల్లం రవి,సాని కొమ్ము వెంకటప్ప రెడ్డి,ఏళ్ల మధుసూదన్, యారవ సాయి కిరణ్ విద్యార్థులను అభినందించారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.



పెద్దమడూరులో ఘనంగా శ్రీ నాగేశం మహాదేవస్వామి కళ్యాణ మహోత్సవం

భక్తిశ్రద్ధలతో పాల్గొన్న గ్రామ ప్రజలు

కనుల పండుగగా కళ్యాణ మహోత్సవం

దేవరుప్పుల, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):
మండలంలోని పెద్దమడూరు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ నాగేశం మహాదేవస్వామి ఆలయంలో శివ కళ్యాణ మహోత్సవం వేడుకలు శనివారం క్షీరాభిషేకం, మహాన్యాసం పూర్వక రుద్రాభిషేకముతో అత్యంత వైభవంగా ప్రారంభమ



య్యాయి. ఆలయ పూజారి మూటకొండూరు సాయి వివేక్ శర్మ, సాయి ప్రణీత్ శర్మలు వేదమంత్రోత్సవాల మధ్య పండితులతో కలిసి శాస్త్రోక్తంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థము జరుగు ఈ కళ్యాణ మహోత్సవములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ, ప్రసాదములు స్వీకరించి భగవంతుని కృపకు పాత్రులయ్యారు. కార్తీక మాస విశిష్టతను తెలియజేస్తూ శివాలయంలో దీపాలు వెలిగించడం, శివుని దర్శించడం ఎంతో పుణ్యప్రదమని పండితులు తెలిపారు. ఈ వేడుకకు గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు, భక్తులు కుటుంబ సమేతంగా తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో భజన భక్తమండలి సభ్యులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంతో పేద కుటుంబాలకు కొండంత అండ

తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ కూచన ప్రకాశ్

రాయపర్తి నవంబర్ 21 ప్రజా జ్యోతి:
వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్యతండా నిరుపేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం



ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ప్రత్యేక నమోదు మరియు అవగాహన కార్యక్రమాన్ని సూర్యతండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ క్యాంపును తహసీల్దార్ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి (ఎం పీ వో) కూచన ప్రకాశ్ సందర్శించి, నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి వారు ప్రసంగించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కుటుంబ పెద్దకు అనుకోని ఆపద సంభవించినప్పుడు ఆ కుటుంబం వీధిన పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ జీవిత బీమా పథకాన్ని రూపొందించిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాశ్ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రతి ఇంటికీ ఈ పథకం ఫలాలు అందాలని, అధికారులు మరియు సిబ్బంది పూర్తి సమన్వయంతో పనిచేసి వంద శాతం నమోదు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దరఖాస్తుల స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మునావత్ బన్సా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రవీందర్, వెంకటేష్, విక్రమ్, నాగిరెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు హామ్య నాయక్, మల్టీ పర్పస్ పర్శర్లు మరియు సూర్యతండా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఆర్‌టీఓ అధికారులమంటూ వాహన డ్రైవర్‌కు టోకరా.. డబ్బుల వసూలు

ముగ్గురు నిందితుల అరెస్ట్.. జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలింపు

చివ్వేంల నవంబర్ 21(ప్రజాజ్యోతి):
ఆర్‌టీఓ అధికారులమని నమ్మించి జాతీయ రహదారిపై వాహన డ్రైవర్‌ను బెదిరించి డబ్బులు వసూలు చేసిన ముగ్గురు వ్యక్తులను చివ్వేంల పోలీసులు అరెస్ట్ చేశారు.నిందితులను శనివారం అదుపులోకి తీసుకొని న్యాయస్థానంలో హాజరుపర చగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు సూర్యాపేట డివిజన్ డీఎస్పీ వి.ప్రసన్న కుమార్ తెలిపారు.



వాహనాన్ని అడ్డగించి డబ్బుల డిమాండ్:
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట పట్టణంలోని పిల్లలమర్రికి చెందిన దాసరి రమేష్‌కు చెందిన TG 29 T 0335 నంబరు గల డీసీఎం వాహనంపై మర్యాద సైదులు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు.ఈ నెల 13న ధాన్యం లోడింగ్ కోసం మహబూబాబాద్ జిల్లా గూడూరుకు వెళ్లిన వాహనం, ధాన్యం లోడ్ చేసుకొని కోదాడలోని రైస్ మిల్లుకు తిరిగి వస్తుండగా రాత్రి 8.45 గంటల సమయంలో చివ్వేంల పోలీస్ స్టేషన్ పరిధిలోని వల్లభాపురం సమీపంలో ముగ్గురు వ్యక్తులు పల్సర్ బైక్‌పై వచ్చి వాహనాన్ని బలవంతంగా అడ్డగించారు.తాము ఆర్‌టీఓ సిబ్బందిమని డ్రైవర్‌ను నమ్మించి, వాహన పత్రాలు తనిఖీ చేయాలంటూ బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారు. వాహన యజమానికి ఫోన్ చేయించి మొదట రూ.5 వేల డిమాండ్ చేయగా, చివరకు రూ.1,500 ఫోన్‌పే ద్వారా బదిలీ చేయించుకున్నారు.అంతటితో ఆగకుండా వాహనంలోకి ఎక్కి ఖర్చుల కోసం ఉంచిన నగదును సైతం బలవంతంగా తీసుకున్నారు.అనంతరం డ్రైవర్‌ను కిందకు నెట్టివేసి బైక్‌పై పరారయ్యారు.బాధితుడి ఫిర్యాదు మేరకు చివ్వేంల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బైక్ ఆధారంగా నిందితుల గుర్తింపు:
నేరానికి ఉపయోగించిన TS-29-P-6397 నంబరు గల పల్సర్ బైక్ ఆధారంగా పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.ఈ క్రమంలో శనివారం దురాజ్‌పల్లి శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ముగ్గురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.అరెస్టయిన వారిలో చివ్వేంల మండలం గుంజలూరు గ్రామానికి చెందిన దారోజు రాజేంద్ర చారి అలియాస్ రాజు (35),సుంకరి శ్రీనివాస్ (42),పరాల ముత్తయ్య (45) ఉన్నారు.వారి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన పల్సర్ బైక్‌తో పాటు రాజేంద్ర చారి వద్ద ఒప్పో ఏ54 మొబైల్ ఫోన్,శ్రీనివాస్ వద్ద రెడ్‌మీ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.అనంతరం ముగ్గురిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఆర్‌టీఓ అధికారుల మని లేదా ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందిమని చెప్పి వాహనాలను అడ్డగించి డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఎవరైనా అనుమానాస్పదంగా వ్యవహరిస్తే వారి అధికారిక గుర్తింపు కార్డులను పరిశీలించాలని, అనుమానం కలిగితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు.

ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలు

తుంగతుర్తి, నవంబర్ 21,(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలో ప్రపంచ మత్స్యకారుల దినోత్సవ వేడుకలను మత్స్యకారుల





సంఘం మండల అధ్యక్షుడు కొండ లింగయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. మొదటగా మత్స్యకారుల సంఘం జెండాను ఆవిష్కరించి మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం నాయకులు మామిడి నాగరాజు, కొండ రాజు, కొండ పరశు, కొండ వెంకన్న, సుధాకర్, లింగయ్య, రవి, శ్రీను, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో యాగశాల ప్రవేశం, నేటి నుంచి హోమాలు ప్రారంభం

ముగ్గులు, తోరణాలతో యాగశాల ముస్తాబు
విశ్వశాంతి మహాయాగంలో భక్తజనులు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపు

కోదాడ టౌన్ ,నవంబర్ 21 (ప్రజా జ్యోతి):
కోదాడ పట్టణంలోని వంటిపులి గోపయ్య గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న 'శ్రీ కృష్ణ కాలచక్రం 93వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవ' వేడుకల్లో భాగంగా శనివారం యాగశాల





అలంకరణ, యాగశాల ప్రవేశం కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు యాగశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో, పూలమాలలతో, మామిడి తోరణాలు కట్టి ఎంతో ఆకర్షణీయంగా అలంకరించారు. వేద మంత్రోచ్ఛారణల మధ్య శ్రీశ్రీశ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామీజీ ఆధ్వర్యంలో యాగశాల ప్రవేశం శాస్త్రోక్తంగా జరిగింది. ఆదివారం నుంచి ప్రథమ యాగశాలలో వివిధ రకాల హోమాలు, ప్రత్యేక పూజా క్రతువులు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. లోక కల్యాణార్థం నిర్వహిస్తున్న ఈ మహాయాగ మహోత్సవానికి కోదాడ మరియు పరిసర ప్రాంతాల ప్రజలు, భక్త మహాజనులు పెద్ద ఎత్తున తరలివచ్చి, యాగంలో పాల్గొని తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం స్వీకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యాగ కమిటీ నిర్వాహకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్‌ఆర్

ప్రతి కుటుంబంలో అర్హులైన వారికీ ఐదు లక్షల బీమా భరోసా అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మాడుగులపల్లి, నవంబర్ 21(ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కార్యక్రమంన్ని మాడుగులపల్లి మండలం కుక్కడం గండ్రవాని



గూడెం గ్రామపంచాయతీలను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఆర్డిఓ సందర్శించరు. అనంతరం పథకం నమోదు ప్రక్రియను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే బిఎల్‌ఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలని లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది, ఈ ప్రభుత్వం ఈ పథకం ద్వారా ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయసు కలిగిన కుటుంబం లో ఒక్కరికి 5లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పిస్తుంది అన్నారు. కుటుంబం లో సంపాదించే వ్యక్తి అనుకోని పరిస్థితులు మరణిస్తే ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందుల గురికాకుండా ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చిందని పేర్కొన్నారు. మండలంలోని ప్రతి కుటుంబం అర్హులైన వారి వివరాలను సేకరించి ఎవరు ఈ పథకానికి దూరం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీ జి. వంశీధర్, సంబంధిత గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కుటుంబాలకు కాంగ్రెస్ సర్కార్ భరోసా.. ఇందిరమ్మ బీమా తో ఆర్థిక రక్షణ కవచం

కుటుంబ పెద్దకు ఆపద వస్తే ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా అండగా నిలవడమే లక్ష్యం
ఎమ్మెల్యే మందుల సామెల్
ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సామెల్

తుంగతుర్తి, నవంబర్ 21,(ప్రజా జ్యోతి):
తెలంగాణలోని ప్రతి నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని తుంగతుర్తి





శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. 'ప్రతి ఇంటికి ఒక భరోసా' అనే నినాదంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని శనివారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు మందుల సామెల్ ప్రారంభించి మాట్లాడారు.కుటుంబ పెద్ద కు ఏదైనా అనుకోని ఆపద సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా జీవిత బీమా ద్వారా ఆర్థిక భరోసా కల్పించాలనే గొప్ప లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.ప్రతి కుటుంబానికి భద్రత, భరోసా కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అనంతరం మండలానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు 8,7,500 రూపాయల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగటి రవి గౌడ్, గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా,తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో చలపతి, ఎంపీఓ సందీప్, గ్రంధాలయ చైర్మన్ గంగరాజు యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, నాయకులు మరగాని వెంకటయ్య,పోలే పాక రామచంద్రు, దాసరి శ్రీను యువజన సంఘం నాయకులు పొన్నాల సృజన్, కాసర్ల గణేష్, పెద్దబోయిన అజయ్, మాచర్ల అనిల్, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు పౌష్టికాహారం కరువు

మాడుగులపల్లి మండలంలోని అంగన్వాడి కేంద్రాలలో చిన్నారుల ఆరోగ్యం పై అంత నిర్లక్ష్యమా?
పర్యవేక్షణ లేదు-పట్టించుకోని అధికారులు

మాడుగులపల్లి నవంబర్ 21:(ప్రజా జ్యోతి):
చిన్నారులకు పౌష్టికాహారం అందించి వారి ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అంగన్వాడీ కేంద్రాల్లోని పోషకహారం కొరత



ఏర్పడుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మాడుగులపల్లి మండలంలోని పలు అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు ప్రభుత్వం నిర్దేశించిన పోష్టికాహారం సక్రమంగా అందడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. చిన్నారుల్లో పోషకాహారం లోపాన్ని నివారించేందుకు ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా పాలు, గుడ్లు, బాలామృతం, తదితర పోషకాహార పదార్థాలను అందిస్తుంది. అయితే కొన్ని కేంద్రాలలో సరఫరా సక్రమంగా అందుబాటులో లేకపోవడంతో ఉన్న ఆహార పదార్థాలను సకాలంలో పంపిణీ చేయకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలే ఆధారంగా ఉంటున్నాయి. అలాంటి కేంద్రాలలో పౌష్టికాహారం అందకపోతే చిన్నారులు ఎదుగుదలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు మండలంలోని అన్ని అంగన్వాడీలో కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ఆహార పదార్థాలు నిలువలు సరిపడా పంపిణీ వివరాలు పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. చిన్నారులకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పట్టకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

అయ్యప్ప స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు
మనుమడి పుట్టినరోజు వేళ దాతృత్వం, అన్నదానానికి 50 వేల సహాయం

కోదాడ టౌన్ ,నంబర్ 21 (ప్రజా జ్యోతి):
అయ్యప్ప స్వామి కరుణా, కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా



ఉండాలని తెలంగాణ రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు ఆకాంక్షించారు. కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్‌లో ఉన్న అయ్యప్ప స్వామి దేవాలయంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మాలధారులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో శనివారం రామినేని శ్రీనివాసరావు,శ్రీదేవి దంపతుల మనుమడు పూర్ణాంశ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆలయంలోని అన్నదాన కార్యక్రమానికి 50,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.
ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వాములు చేపడుతున్న 41 రోజుల మండల దీక్ష విజయవంతంగా పూర్తి కావాలని కోరారు. తమ మనుమడు పూర్ణాంశ్ పుట్టినరోజు వేళ అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించడంలో పాలుపంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. భగవంతుని సేవలో చేపట్టే ఎలాంటి కార్యక్రమాలకైనా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు దాతలు రామినేని శ్రీనివాసరావు, శ్రీదేవి, పెరుమళ్ల సూర్య కృష్ణ, అనూష, తండ్రి నరసింహారావు, తల్లి నిర్మలదేవి, బండారు వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం, హైమావతి, వెంకటరమణ,శ్రీ గౌరీ లను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

భువనగిరి,రూరల్ నవంబర్ 21(ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో భువనగిరి, నియోజవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కుటుంబ బీమా





(500000) పథకం ని ఈరోజు మన బి ఎన్ తిమ్మాపురం గ్రామంలో సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ జీవిత కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం గొప్ప నిర్ణయం అని ఈ పథకం ఉద్దేశం కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించి 500,000 లక్షల రూపాయలు జీవిత భీమా పరిహారం అందించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత పతాకం ప్రధాన ఉద్దేశమని అన్నారు.భీమా జీవితానికి భీమా అని,ఈ పథకాన్ని రేషన్ కార్డు ఉన్న కుటుంబ సభ్యులు అందరూ వర్తింపచేసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యాదాద్రి ని దర్శించుకున్న కార్మిక శాఖ కమిషనర్



భువనగిరి,నవంబర్ 21(ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ స్పెషల్ కమిషనర్, ఐఏఎస్,అధికారి పమేలా సత్పతి,కుటుంబ సమేతంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు,అధికారులు ఆమెకు ఘన స్వాగతం పలికి స్వామివారి దర్శన ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా నవభారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు,సరగడ కరుణ్ మర్యాదపూర్వకంగా పమేలా సత్పతి ని కలిసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియ జేశారు.

ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం పేదోళ్ల పాలిట వరం : కౌన్సిలర్ జాలిగం విష్ణేష్

భువనగిరి,నవంబర్ 21(ప్రజాజ్యోతి):
ఇందిరమ్మ కుటుంబ భీమా పథకాన్ని 22వ వార్డులో స్థానిక కౌన్సిలర్ జాలిగం విష్ణేష్ ప్రారంభించడం జరిగింది. అర్హులకు ఆన్లైన్ లో స్వయంగా నమోదు చేసి,దాని



ద్వారా ప్రభుత్వం కల్పించే ప్రయోజనాలను ప్రజలకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ,ఇందిరమ్మ కుటుంబ భీమా పథకం పేదోళ్ల పాలిట వరమని, దీనిని అర్హులైన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని, నిన్న గౌరవ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని,ప్రతి రోజు ఇందిరా నగర్లోని కమ్యూనిటీ హాలులో అధికారులు అందుబా టులో ఉండి వివరాలు నమోదు చేస్తారని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీకాంత్, ప్రణయ్, శ్రీధర్ నాయకులు తోట కార్తిక్,సళ్ళ యాదగిరి, మహేందర్, భిక్షపతి, శివతేజ తదితరులు పాల్గొన్నారు.

వర్జన్ తండా పోడు భూముల సమస్యపై జిల్లా అటవీ అధికారితో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



సిరికొండ, ప్రజా జ్యోతి వర్జన్ తండా గ్రామపంచాయతీకి చెందిన పోడు భూముల రైతులు అటవీ అధికారుల నుంచి నోటీసులు అందుకుంటూ ఎదుర్కొంటున్న ఇబ్బందులను డిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీ వెల్మ భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సమస్యను ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఎమ్మెల్యే స్పందించి జిల్లా అటవీ శాఖ అధికారితో పాటు సిరికొండ రేంజ్ ఆఫీసర్ తో ఫోన్‌లో మాట్లాడటం జరిగింది. ఈ సమస్యపై త్వరలోనే సంబంధిత అధికారులతో చర్చించి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే రైతులు ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పాత భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు, ఆటంకాలు కలిగించకుండా చూడాలని సంబంధిత అటవీ అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్జన్ తండా సర్పంచ్ బనవత్ బుజ్జీ మోజిరాం,రైతులు పాల్గొన్నారు.

యాచారం మంచిప్ప రోడ్డుపై పులి కలకలం

- ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి.. అటవీశాఖ చర్యలు తీసుకోవాలని స్థానికుల విజ్ఞప్తి



గాంధారి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి) సదాశివనగర్ మండలంలోని యాచారం--మంచిప్ప ప్రధాన రహదారిపై పులి సంచారం కలకలం రేపుతోంది. ఇటీవల ఈ రహదారిపై పులి కనిపించడంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో నీటి కోసం వన్యప్రాణులు అడవిని విడిచి బయటకు వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.పులి సంచార నేపథ్యంలో ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రాకపోకలు సాగించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని కోరుతున్నారు. పులి కదలికలను అటవీశాఖ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.


కళ్యాణలక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 21 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో శనివారం ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను డిప్యూటీ తాసిల్దార్ మల్లయ్య స్వామి అధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది. మొత్తం 21 చెక్కులను ఆయా గ్రామాల లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ ఉమలత, ఆర్ ఐ. నరేష్, జిపిఓ దుర్గా ప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డ్ మెంబర్లు, కాంగ్రెస్ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం: ఎమ్మెల్యే భూపతి రెడ్డి

- నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలోని ఆరు డివిజన్లకు చెందిన 544 మందికి చేయూత పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ
- ఇచ్చిన హామీలను అంచెలంచెలుగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం - పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నాం



నిజామాబాదు రూరల్, సిరికొండ ప్రజా జ్యోతి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడమే తమ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి పేర్కొన్నారు. శనివారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆరు డివిజన్లకు చెందిన నూతన చేయూత పింఛన్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 544 మంది లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.డివిజన్ల వారీగా: కాలూరు--ఖానాపూర్‌లో



145, గూపన్‌పల్లిలో 59, మాధవ్‌నగర్‌లో 61, బోర్గాం (పి)లో 87, సారంగాపూర్‌లో 143, ముబారక్‌నగర్‌లో 49 మందికి పింఛన్లు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి మాట్లాడుతూ..గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కొత్తగా అర్హులకు పింఛన్లు మంజూరు చేసిన దాఖలాలు లేవని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే నూతనంగా పింఛన్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. గత పాలకులు రాష్ట్రంపై మోపిన అప్పుల భారం కారణంగా కొన్ని పథకాల అమలులో ఆలస్యం జరుగుతున్నప్పటికీ, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అర్హత ఉండి ఇప్పటివరకు పింఛన్లు రానివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రానున్న రోజుల్లో దశలవారీగా అర్హులందరికీ పింఛన్లు అందిస్తామని భరోసా ఇచ్చారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణత్యాగాలు చేసిన త్యాగాల పునాదులపై ఏర్పడిన పార్టీ కాంగ్రెస్ అని, ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయడమే కాంగ్రెస్ పార్టీ విధానమని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు, గత ప్రభుత్వ అప్పులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సహచరులతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పెద్ద పెద్ద వ్యాపారాల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నామని, ఇందుకోసం సంవత్సరానికి రూ.20 వేల కోట్ల చొప్పున మూడేళ్లలో నిర్దేశిత లక్ష్యాన్ని మించి రూ.79 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందించామని తెలిపారు.దివ్యాంగులకు నెలకు రూ.4,016, ఇతర అర్హులైన పింఛన్‌దారులకు నెలకు రూ.2,016 చొప్పున చేయూత పింఛన్లు అందిస్తున్నామని వివరించారు. పట్టణ ప్రాంతాల్లోనూ ఇందిరమ్మ టవర్స్ ద్వారా పేదలకు గృహ వసతి కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు భద్రత కల్పించేందుకు గతంలో రైతులకు మాత్రమే పరిమితమైన బీమా సౌకర్యాన్ని విస్తరించి, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షల బీమా కల్పించే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మెరుగైన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా లేని అనేక సంక్షేమ పథకాలను తెలంగాణలోని ఇందిరమ్మ రాజ్యంలో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2047 నాటికి తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపే లక్ష్యంతో రైజింగ్ తెలంగాణ--2047 విజన్‌తో ముందుకు సాగుతున్నారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంటే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రం నిధుల కేటాయింపులో తెలంగాణ పట్ల వివక్ష చూపుతోందని విమర్శించారు. రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో కేంద్రానికి రూపాయి వెళ్తే తిరిగి కేవలం 42 పైసలే వస్తున్నాయని, బీజేపీ పాలిత రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయిస్తూ తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించకుండా వారానికోసారి ప్రెస్‌మీట్లు పెట్టడానికే పరిమితమవుతున్నారని విమర్శించారు. తాను వైద్య వృత్తిని సైతం పక్కనపెట్టి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని తెలిపారు. నిజామాబాద్ నగరంలో విలీనమైన గ్రామాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. విలీన గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించే బాధ్యత తనదేనని, ప్రజలు జరుగుతున్న అభివృద్ధి పనులను గమనించాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే పింఛన్లు పొందుతున్న వారితో పాటు కొత్తగా అర్హత సాధించిన వారికీ నిబంధనల ప్రకారం పథకాల ప్రయోజనాలు అందిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళా సాధికారత, రైతుల అభ్యున్నతి, విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీత పారిశ్రామిక సహకార కార్పొరేషన్ చైర్మన్ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, సాయరెడ్డి, బాగా రెడ్డి, డివిజన్ల కార్పొరేటర్లు బోజన్న, హరిచంద్, డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, రాజలింగం, అశోక్, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

75వ భారత రాజ్యాంగంపై సెమినార్‌కు సర్పంచ్ శ్రీహరికి ఆహ్వానం



హత్నూర 21నవంబర్ (ప్రజాజ్యోతి) దళిత జర్నలిస్టుల ఫోరం (డీజేఎఫ్) హత్నూర మండల కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 26న దౌల్తాబాద్‌లో నిర్వహించనున్న "75 ఏళ్ల భారత రాజ్యాంగం బహుజనుల స్థితిగతులు అనే అంశంపై ప్రత్యేక సెమినార్‌కు హాజరు కావాలని గుండ్ల మాచునూరు గ్రామ సర్పంచ్ బి.శ్రీహరిని డీజేఎఫ్ ప్రతినిధులు ఆహ్వానించారు.ఈ సందర్భంగా సెమినార్ ఉద్దేశాలు, రాజ్యాంగం కల్పించిన హక్కులు, బహుజనులు, దళితుల సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై నిర్వహించనున్న చర్చల వివరాలను ఆయనకు వివరించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బహుజనులు,దళితుల హక్కులు, సాధించిన ప్రగతి, నేటికీ ఎదురవుతున్న సమస్యలపై చర్చించడం ఈ సెమినార్ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు, బహుజనులు,దళిత సంఘాల నాయకులు,మేధావులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిజెఎఫ్ రాష్ట్ర నాయకుడు మీనంపల్లి కిషన్ రావు, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు ముక్కగల్ల యాదన్న, మండల అధ్యక్షుడు మద్దెల పొచన్న, మండల ప్రధాన కార్యదర్శి పరమేష్‌ల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

దౌల్తాబాద్‌లో బ్రహ్మంగారి జయంతి వేడుకలు



హత్నూర 21నవంబర్ (ప్రజాజ్యోతి) మండలంలోని దౌల్తాబాద్ గ్రామంలో శనివారం నాడు ఓం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి 418 లో జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓం విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు శేఖర్ చారి మాట్లాడుతూ సర్వ మానవాళికి మార్గ నిర్దేశనం చేసి కాలజ్ఞానం బోధించిన వీరబ్రహ్మేంద్రస్వామి వారు అందరికీ ఆరాధ్యదైవం అన్నారు.దౌల్తాబాద్ పరిసర ప్రాంతాల్లో మాకు స్థలం అవ్వగానే బ్రహ్మంగారి ఆలయం నిర్మించి ఈ ప్రాంతం భక్తులకు స్వామి వారి దర్శనం వహించేందుకు సంఘం ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఓం విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు శేఖర్ చారి,కార్యదర్శి కరుణాకర్ చారి,మల్లికార్జున్ చారి, ప్రభు చారి, ఆగమయ్య చారి, శివ చారి, తదితరులు పాల్గొన్నారు.

మేడికుంద గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా ప్రక్రియ ప్రారంభం



వట్టిపల్లి నవంబర్ 21 ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలశీమేడికుందలో నేడు గ్రామపంచాయతి కార్యాలయం వద్ద రేషన్ కార్డ్ ఉన్న ప్రతి కుటుంబ యజమానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా వర్తించడానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి చంద్రకళ ఆధ్వర్యంలో గ్రామ సెక్రెటరీ శ్రీ చరణరాజ్ గారు వ్యక్తిగత బీమా వివరాలు అప్ లోడ్ చేయడం జరిగింది. అర్హులు తప్పక సద్వినియోగం చేసుకోవాని సర్పంచ్ అభిప్రాయ పడ్డారు. ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, మాజీ సర్పంచ్ నాగయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు గుంతలో పడి బోల్తాపడ్డ ఇటుకల ట్రాక్టర్

- ఐనోల్ నడిరోడ్డుపై ప్రమాదం - మరమ్మతులు చేపట్టాలని ప్రజల డిమాండ్





పటాన్‌చెరు (ప్రజాజ్యోతి): అధికారుల నిర్లక్ష్యానికి రహదారులపై ఏర్పడిన గుంతలే నిదర్శనంగా నిలుస్తున్నాయి. నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ఐనోల్ నడిరోడ్డుపై భారీ గుంతల కారణంగా ఇటుకల ట్రాక్టర్ బోల్తాపడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. రహదారిపై గుంతలను పూడ్చడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తుండటంతో వాహనదారుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం ఐనోల్ గ్రామ నడిరోడ్డుపై ఇటుకలతో వెళ్తున్న ట్రాక్టర్ భారీ గుంతలో పడటంతో వెనుక టైరు విరిగిపోయి వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. రహదారిపై ఏర్పడిన గుంతలే ప్రమాదానికి ప్రధాన కారణమని స్థానికులు పేర్కొంటున్నారు. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

గుంతలతో ప్రయాణం నరకప్రాయం

ఐనోల్ గ్రామ ప్రధాన రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడంతో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో గుంతలు కనిపించకపోవడంతో ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా?

ప్రజల రాకపోకలకు కీలకమైన రహదారిపై కనీస మరమ్మతులు చేపట్టకపోవడంపై స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఐనోల్ నడిరోడ్డులోని గుంతలను తక్షణమే పూడ్చడంతో పాటు పూర్తిస్థాయి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మాచునూరు కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు అవగాహన సదస్సు

- మండల లీగల్ సర్వీసెస్ కమిటీ సీనియర్ సివిల్ జడ్జి కవితా దేవి





జహీరాబాద్, నవంబర్ 21(ప్రజా జ్యోతి న్యూస్) మండల లీగల్ సర్వీసెస్ కమిటీ వారి మాచనూర్ లో గల కేంద్రీయ విద్యాలయ విద్యార్థులకు కవితా దేవి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, సీనియర్ సివిల్ జడ్జి నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన అంశాల పై అవగాహన కల్పించారు. సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని, చదువుపై శ్రద్ధ వహించి చక్కగా చదువుకో వాలని, పెద్దలను తోటి వారిని గౌరవించాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. బాలికల పట్ల, మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించిన వారు కఠిన శిక్షలకు లోనవుతారని తెలియజేశారు. విద్యార్థినులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించారు. ఉపాధ్యాయులు మనకు దిశా నిర్దేశ కులని, వారిని గౌరవించడం మన విధి అని తెలియ జేసారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్య సాధనకు ఉపాధ్యాయుల సహకారం తీసుకుని అని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. బాల కార్మిక నిరోధక చట్టం విద్యార్థులకు తెలియజేసారు. కార్యక్రమంలో న్యాయవాదులు ప్రధానోపాధ్యాయులు మరియు లీగల్ సర్వీసెస్ సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



వెట్‌ల్యాండ్‌లను పరిరక్షించాలి: జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



నవంబర్ 21 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : శనివారం మెదక్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వెట్‌ల్యాండ్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జిల్లాలోని తడి భూముల (వెట్‌ల్యాండ్స్) పరిరక్షణ, అభివృద్ధి, నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ...వెట్‌ల్యాండ్స్ యొక్క పర్యావరణ ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని వాటిని కాలుష్యం బారిన పడకుండా సంరక్షించాలని కలెక్టర్ సూచించారు.తడి భూముల ఆక్రమణలను అరికట్టడంతో పాటు, నీటి వనరుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వెట్‌ల్యాండ్స్ పరిసర ప్రాంతాల్లో పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. వెట్‌ల్యాండ్స్ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని, నిబంధనల ప్రకారం వాటి నిర్వహణకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. సమావేశానికి హాజరుకాని ఇరిగేషన్ శాఖ అధికారికి మెమో ఇవ్వాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులపై చర్యలు తీసుకోవాలని పై అధికారులకు రిపోర్ట్ పంపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అటవీ అధికారి జోజి, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ ఇరిగేషన్ శాఖ అధికారులు, అటవీ శాఖ సంబంధిత శాఖల అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాలకు చెక్ పెట్టవచ్చు

★ ప్రతి వార్డులో కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలి

★ మెదక్ పట్టణంలోని 21వ వార్డులో సీసీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు



నవంబర్ 21 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : మెదక్ పట్టణంలో నేరాల నియంత్రణ, ప్రజల భద్రత కోసం ప్రతి వార్డులో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, అన్నారు. శనివారం మెదక్ పట్టణంలోని 21వ వార్డులో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు.ఈసందర్భంగా ఎస్పీ



మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలకపాత్ర పోషిస్తాయని, నేరాలు జరిగిన తర్వాత నిందితులను గుర్తించడంతో పాటు నేరాలు జరగకుండా ముందస్తుగా అరికట్టడానికి కూడా దోహదపడతాయని తెలిపారు. పోలీసులతో పాటు ప్రజలు భాగస్వాములైనప్పుడే నేరరహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ప్రతి కాలనీ, ప్రతి వార్డులో సీసీ కెమెరాల ఏర్పాటును సామూహిక బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. మెదక్ పట్టణంలోని అన్ని వార్డుల్లో ఇదే తరహాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకుప్రజాప్రతినిధులు, వ్యాపారులు, కాలనీ సంక్షేమ సంఘాలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతో పట్టణాన్ని మరింత సురక్షితంగా తీర్చిదిద్దాలని కోరారు.21వ వార్డులో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రత్యేక చొరవ చూపిన కౌన్సిలర్ పబ్బ రాజమణిని జిల్లా ఎస్పీ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాధికా భూపతి, వైస్ చైర్మన్ నరేష్, సీఐలు మహేష్, సందీప్ రెడ్డి, కౌన్సిలర్ పబ్బ రాజమణి, ఇతర కౌన్సిలర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మట్టి ఇసుక తరలింపు పై చట్టరీత్యా చర్యలు తప్పవు

★ తాసిల్దార్ శ్రీనివాస చారి



నవంబర్ 21 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : మెదక్ జిల్లా కొల్చారం మండల వ్యాప్తంగా అనుమతులు లేకుండా మట్టి ఇసుక అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు చేపడతామని వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని కొల్చారం తాసిల్దార్ శ్రీనివాసాచారి హెచ్చరించారు. ఇప్పటికే మంజీరా పలు వాగుల తీరాల్లో జెసిబి ద్వారా టెన్చింగ్ వేయడం జరిగిందని అక్రమావిష్కరణ పాల్పడిన, అనుమతులు లేకుండా మట్టిని తరలించినా ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని అనుమతులు లేకుండా అక్రమాలకు పాలు పడితే తహసిల్దార్ కార్యాలయానికి సమాచారం అందించాలని వెంటనే అట్టి వారిపై చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

గర్భిణీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆహార నియమాలు పాటించాలి

★ రోటరీ క్లబ్ అధ్యక్షుడు సాయి రెడ్డి



ములుగు,నవంబర్21 (ప్రజాజ్యోతి) మహిళలు గర్భముదాల్చిన నాటి నుండి ఆరోగ్యంగా ఉండి పండంటి బిడ్డకు జన్మనివ్వాలంటే తప్పనిసరిగా ఆహార నియమాలు పాటించాలని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు కొక్కొండ సాయి రెడ్డి పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి లోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలుకు రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ ఆధ్వర్యంలో పండ్లు,పప్పు దినుసులు అందజేశారు. ఈ సందర్భంగా సాయి రెడ్డి మాట్లాడుతూ గర్భం దాల్చిన మహిళలు ప్రతిరోజు మంచి ఆహారం తీసుకోవాలని పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆహార నియమాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ 3150 చైర్మన్లు కరుణాకర్ రెడ్డి, జగదీశ్వర్, కోశాధికారి కరుణాకర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు బాబు రెడ్డి,నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్,అంగన్వాడీ టీచర్ అంజలి, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

యాభై ఏళ్ళు నిండిన మత్స్యకారులకు పింఛన్ ఇవ్వాలి

★ తెలంగాణ ముదిరాజ్ మహాసభల తొగుట మండల అధ్యక్షుడు ఊళ్లేంగాల సాయి ముదిరాజ్

★ ఘనంగా ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం



తొగుట, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): యాభై ఏళ్ళు నిండిన మత్స్యకారులందరికీ పింఛన్ ఇవ్వాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభల తొగుట మండల అధ్యక్షుడు ఊళ్లేంగాల సాయి ముదిరాజ్ డిమాండ్ చేశారు. ప్రపంచ మత్సకారుల దినోత్సవ సందర్భంగా మండల కేంద్రమైన తొగుట లొ తెలంగాణ ముదిరాజ్ మహాసభల మండల అధ్యక్షుడు ఊళ్లేంగల సాయికుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం మత్స్య సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ముదిరాజులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముదిరాజులను బిసి డి నుండి బీసీ ఏ కి మార్చి తమను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజుల కోసం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా చెరువులో చేపలు పట్టడమే వృత్తిగా పనిచేయడం జరుగుతుందని, 50 సంవత్సరాలు దాటిన వారందరికీ వృత్తిపరంగా మత్స్యకార శాఖ తరపున రాష్ట్ర ప్రభుత్వం భీమాను ప్రకటించి తమను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమశీలో టీపీసీసీ ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి రేపాక తిరుపతి ముదిరాజ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పంది రాజు, సర్పంచ్ లచ్చోళ్ళ రవీందర్, గొడుగు జయమ్మ నర్సింలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొంగరి నర్సింహులు ముదిరాజ్, నాయకులు బెజ్జరమైన ప్రవీణ్, బర్రెశీకల స్వామి, చిక్కుడు గోపాల్, అంజయ్య, మాష్టి దుర్గయ్య, బోయిని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్ జాతీయ రహదారుల భూసేకరణ పూర్తి చేయాలి

★ భూములు కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం అందించాలి ★ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్




నవంబర్ 21 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి: రీజినల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారుల భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, భూములు కోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం అందించాలి -- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మెదక్ జిల్లా పరిధిలో రీజినల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి చేపట్టిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లో ఆర్డీవోలు, తాహసిల్దార్లతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రోడ్డు నిర్మాణాల కోసం భూములు కోల్పోతున్న రైతులు, భూ యజమానులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం న్యాయమైన పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలన్నారు.సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ భూసేకరణ, భూముల విలువ నిర్ధారణ, పరిహారం చెల్లింపు ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా పరిహారం అందించాలని స్పష్టం చేశారు.అభివృద్ధి పనులకు భూసేకరణ ప్రక్రియ కీలకమైనందున అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పనుల్లో పురోగతి సాధించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్,ఆర్డీవోలు రమాదేవి, భావయ్య, ఏడి సర్వే కిషన్, తాహసిల్దారులు శ్రీనివాస్, కమలాద్రి, రజని, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

★ అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి ★ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్



నవంబర్ 21 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి : ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో అర్హులైన లబ్ధిదారుల నమోదు ప్రక్రియను ఎలాంటి తప్పులకు తావులేకుండా, పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పథకం అమలులో భాగంగా స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో గూగుల్ మీట్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అధికారులు ప్రతి లబ్ధిదారుడి వివరాలను సంబంధిత పోర్టల్‌లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. నమోదు ప్రక్రియలో రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ ఫోన్ నంబర్ కీలకమని, ఈ వివరాలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని తెలిపారు.ఎవరి పేరుపై జీవిత బీమా నమోదు చేయించుకోవాలనుకుంటున్నారో కుటుంబ సభ్యుల నుంచి స్పష్టమైన వివరాలు సేకరించాలని సూచించారు. ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి మాత్రమే బీమా పొందే అవకాశం ఉన్నందున అర్హులైన వ్యక్తిని కుటుంబ సభ్యుల సమ్మతితోగుర్తించాలన్నారు. బీమా నమోదు చేసుకునే వ్యక్తి తప్పనిసరిగా నమోదు కేంద్రానికి స్వయంగా హాజరుకావాలని స్పష్టం చేశారు.అదేవిధంగా నామినీ వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని, అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పోర్టల్‌లో నమోదు పూర్తి చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డులో ఒక్క వ్యక్తి మాత్రమే ఉన్న కుటుంబానికి ఈ పథకం కింద బీమా నమోదు చేసుకునే అవకాశం లేదని తెలిపారు. నెల రోజుల వ్యవధిలో బీమా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని, నిర్దేశిత



గడువులోగా అర్హులైన లబ్ధిదారులందరి నమోదు పూర్తయ్యేలా స్పెషల్ ఆఫీసర్లు, సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ నమోదు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, ముఖ్య ప్రణాళిక అధికారి సురేష్, ఈ డి యం సందీప్ లు పాల్గొన్నారు.

నేల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి కృషి చేయాలి

★ మండల వ్యవసాయ అధికారి మోహన్



తొగుట, నవంబర్ 21 (ప్రజాజ్యోతి): వరి కొయ్యలను కాల్చితే రైతులకు నష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదని నేల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి రైతులు కృషి చేయాలని మండల వ్యవసాయ అధికారి మోహన్ పిలుపునిచ్చారు. బండారుపల్లి గ్రామంలో శనివారం కేత్ బచావో అభియాన్ లో భాగంగా రైతులకు పంట వ్యర్థాల పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొయ్యలను కాల్చితే విపరీతమైన వేడితో నత్రజని, ఫాస్పరస్ లాంటి పోషక పదార్థాల శాతం తగ్గుతుందన్నారు. పంటలకు అవసరమైన ఖనిజ, లవణాలు దెబ్బతింటాయని, పొలాల్లో తిరిగే పాములు, ఉడుములు, తొండల్లాంటి అనేక రకాల జీవరాశులు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ప్రకృతి సమతుల్యత దెబ్బతింటుందన్నారు. పొలాన్ని కలియ దున్నితే ఎన్నో లాభాలు ఉన్నాయని, వరి కొయ్యలను నేలలో కలియదున్నడం వల్ల సేంద్రియ కర్బనశాతం పెరిగి దిగుబడులు 5 నుంచి 10 శాతం వరకు అధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్ లేదా వేస్ట్ డీకంపోజర్ చల్లితే వరి కొయ్యల అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా అందు బాటులోకి వస్తాయన్నారు.సూపర్ ఫాస్ఫేట్ చల్లితే భూమి చౌడుబారడం నుంచి తప్పించడమే కాకుండా భూమిలో సేంద్రియ పదార్థాల స్థాయిని పెంచుతుందని, కలియ దున్నడం వల్ల ఎకరాకు టన్ను వరకు ఎరువు తయారవుతుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ వెంకట్ స్వామి మాట్లాడుతూ నేల ఆరోగ్యంగా ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటాం కావున రైతులు వీలైన అన్ని పద్ధతుల్లో నేల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి ప్రయత్నించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ నాగార్జున, రైతులు పాల్గొన్నారు.

దేవాలయ భూములను అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలి

★ సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి



కొమురవెల్లి, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):- ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానానికి చెందిన భూములు అన్యాక్రాంతం కాకుండా ఆలయ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని పరిరక్షించాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నాడు సీపీఎం కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆలయ ఈవో శ్రీకాంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ.. కొమురవెల్లి మల్లన్న ఆలయ అభివృద్ధి కోసం గతంలో భూములు కొనుగోలు చేయడంతో పాటు కొమురవెల్లి మరియు ఇతర గ్రామాల్లో దేవుడి పేరుపై భూములు ఉన్నాయని తెలిపారు. అయితే ఇటీవల కొంతమంది భూకబ్జాదారులు ఆ భూములపై కన్నేసి వాటిని ఆక్రమించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. దేవస్థానానికి చెందిన భూములను గుర్తించి, వాటికి రక్షణ కల్పించడంతో పాటు ఆక్రమణలకు గురికాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే మల్లన్న జాతర సమయంలో వేలాదిగా తరలివచ్చే భక్తులకు వాహనాల పార్కింగ్ సమస్య తీవ్ర ఇబ్బందిగా మారుతోందని పేర్కొన్నారు. పార్కింగ్ స్థలాలు అందుబాటులో లేకపోవడంతో భక్తులు తమ వాహనాలను దూర ప్రాంతాల్లో నిలిపి, పిల్లాపాపలతో సామాన్లు మోసుకుంటూ ఆలయానికి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆలయ భూములను పరిరక్షిస్తూ పార్కింగ్ సౌకర్యాన్ని మెరుగుపరచాలని సూచించారు. జాతర ప్రారంభం సమీపిస్తున్న నేపథ్యంలో దేవాలయ పరిసర ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని, అవసరమైన చోట్ల వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆలయ అధికారులను కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి తాడూరి రవీందర్, మండల కమిటీ సభ్యులు ఉల్లంపల్లి సాయిలు, నీల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యలు పరిష్కరించాలి



కొండపాక, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):-: ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దుద్దెడ రైతు వేదికలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మత్స్యశాఖ జిల్లా అధికారి రాజారాం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి చీఫ్ ప్రమోటర్ బాలరంగం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారి మాట్లాడుతూ చేప పిల్లల పంపిణీకి రూ.116 కోట్లు ప్రకటించినా ఇప్పటివరకు సొసైటీలకు చేప పిల్లలు అందలేదని విమర్శించారు. చెరువులు ఎండిపోవడంతో ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు నెలకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. 50 ఏళ్లు దాటిన వారికి నెలకు రూ.4 వేల పెన్షన్, సాధారణ మరణానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, చెరువుల ఆక్రమణలు తొలగించి శిఖం భూములపై మత్స్యకారులకు హక్కులు కల్పించాలని కోరారు. ప్రభుత్వాలు మత్స్యకారుల సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్లు ఆకారం సత్తయ్య, ఐలయ్య, అధికారులు పడిగే ప్రశాంత్, వంశీ, గౌతమి, జిల్లా వ్యాప్తంగా మత్స్యకార సంఘాల ప్రతినిధులు, సొసైటీ అధ్యక్షులు, మత్స్యకారులు పాల్గొన్నారు.

బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన



కొండపాక, నవంబర్ 21(ప్రజా జ్యోతి): -దుద్దెడ గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో యూనియన్ బ్యాంక్ దుద్దెడ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఖాతాదారులకు బ్యాంకింగ్ సేవలు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక భద్రతా పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బ్యాంకు మేనేజర్ పంచం కుమార్ సింగ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, సురక్ష బీమా, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖాతాలకు నామినీలను నమోదు చేసుకోవాలని, కేవైసీ వివరాలను నవీకరించుకోవాలని, డిజిటల్ లావాదేవీల్లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ , బ్యాంకు అధికారులు నవీన్, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలుపై కమిషనర్ క్షేత్రస్థాయి పరిశీలన

పరిగి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):
ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కార్యక్రమంలో భాగంగా పరిగి మున్సిపల్ కమిషనర్ కె. మల్లేష్ కౌన్సిలర్లతో కలిసి మున్సిపాలిటీలోని వివిధ



వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో నిర్వహిస్తున్న ఆన్‌లైన్ దరఖాస్తుల నమోదు ప్రక్రియను, దాని పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజలు ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ సమీపంలోని హెల్ప్‌డెస్క్‌లను సంప్రదించి, ఆహార భద్రత కార్డు (రేషన్ కార్డు), ఆధార్ కార్డు వివరాలను అందజేసి జీవిత బీమా నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. అర్హులైన కుటుంబాలకు భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

లక్నాపూర్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి బాధ్యతల నిర్వహణ

పరిగి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):
పరిగి మండలం లక్నాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు, వివిధ హోదాల్లోని అధికారుల



బాధ్యతలను అప్పగించి వారి ప్రతిభను వెలికితీసేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తరగతులకు బోధించడంతో పాటు వివిధ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి తమ నాయకత్వ లక్షణాలను, ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుత భావన, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎం. అంజయ్య, గడిసింగపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జాంప్ల, గ్రామ సర్పంచ్ సందీప్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ, ఉపాధ్యాయులు సూర్య, ఎంఆర్సీ సిబ్బంది శ్రీశైలం, మోహన్, యువకుడు సురేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యం

రాజేంద్రనగర్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి)
రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యం అని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజ



కవర్గం, హైదర్ గూడ డివిజన్ పరిధిలోని ఉప్పరపల్లి రెడ్డి సంఘ భవనంలో ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం లాంఛన ప్రారంభ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ఈ పథకం రూపొందించబడింది. కుటుంబంలో సంపాదించే ప్రధాన వ్యక్తి అకస్మాత్తుగా మరణిస్తే ఆ కుటుంబానికి ప్రభుత్వపరంగా అండగా నిలవడానికి ఈ జీవిత బీమా ఎంతగానో ఉపయోగపడుతుంది. అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వమే పూర్తిగా ప్రీమియం చెల్లించి ఈ బీమా సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిషన్ సభ్యురాలు సదాలక్ష్మి , జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీసీ మల్లారెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ ఇంద్రపాల్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సీసీఐ కంపెనీ పునఃప్రారంభం

-ఉద్యోగులు,కార్మికుల చిగురించిన ఆశలు
-16 వేల టన్నుల బొగ్గుకు 4 వేల టన్నుల మాత్రమే సరఫరా..!
-సిసిఐ కంపెనీకి గడ్డుకాలం

తాండూరు నవంబర్ 21 ప్రజా జ్యోతి :–
తాండూరు సీసీఐ సిమెంట్ కర్మాగారాని (కంపెనీ)కి కాస్త ఊరట లభించింది. దీంతో కంపెనీ తిరిగి పునఃప్రారంభం కావడంతో ఉద్యోగులు, కార్మికుల ఆశలు కాస్త చిగురించినట్లు కనిపిస్తుంది. పూర్తిస్థాయిలో సిమెంట్ కంపెనీ కొనసాగేందుకు నెల రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు 16 వేల మెట్రిక్ టన్నులు అవసరం కాగా కేవలం రెండు రోజుల క్రితం 4 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు మాత్రమే సరఫరా అయినట్లు సిసిఐ కంపెనీ వర్గాల ద్వారా తెలిసింది.
నాలుగు వేల మెట్రిక్ టన్నుల బొగ్గుతో 17 వేల మెట్రిక్ టన్నుల సిమెంటు ఉత్పత్తి అవుతుందని చెప్పారు. అవసరమైనంత మేరకు బొగ్గు నిల్వలు లేకపోవడంతో సిసిఐ కంపెనీకి గడ్డుకాలం తప్పదని కంపెనీ వర్గాలు హెచ్చరిస్తున్నాయి. కంపెనీలో విధులు నిర్వహిస్తున్న వివిధ విభాగాలకు చెందిన సుమారు 1000 మంది ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత రెండు వారాలుగా మూతపడిన సిమెంట్ కర్మాగారం



కోల్ కొరత మధ్య పునఃప్రారంభం కావడం కొంతమేరకు కంపెనీ కొనసాగుతుంది అని ఆశలు చిగురిచ్చినట్లు కనిపిస్తుంది.నెల రోజులకు 16 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు రావాల్సి ఉండగా కేవలం 4 వేల మెట్రిక్ టన్నుల బొగ్గు సరఫరా కావడంతో కార్మికుల్లో ఆందోళన కల్గిస్తుంది. కంపెనీ యాజమాన్యం నిరంతర చర్చలు, రాజకీయ నాయకుల జోక్యంతో సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పరిశ్రమ తిరిగి ప్రారంభమైంది. సింగరేణి కాలరీస్ సంస్థ ఒక రేక్ ద్వారా సుమారు 4 వేల టన్నుల బొగ్గును సీసీఐకి సరఫరా చేసింది. దీంతో నిలిచిపోయిన పరిశ్రమను తిరిగి ప్రారంభించడం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో పరిశ్రమను ప్రారంభించడం వల్ల ఉత్పత్తి కొనసాగింపుపై అనిశ్చితి నెలకొందనే చెప్పొచ్చు.బొగ్గు సరఫరాలో ఇలాంటి అంతరాయాలు ఏర్పడితే సీసీఐ సంస్థ రోజురోజుకూ ఆర్థిక నష్టాల్లో కూరుకుపోయే ప్రమాదం ఉందని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలికంగా బొగ్గు సరఫరా చేసి పరిశ్రమను ప్రారంభించడం కంటే, నిరంతరాయంగా బొగ్గు సరఫరా జరిగేలా శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.
సింగరేణి అధికారులు, రాజకీయ నాయకులు, సీసీఐ యాజమాన్యం ఈ సమస్యపై తక్షణమే స్పందించి, పరిశ్రమ సజావుగా నడిచేందుకు అవసరమైన కనీస బొగ్గు నిల్వలను ముందుగానే సమకూర్చాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.పరిశ్రమ యొక్క ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంతో పాటు కార్మికుల భవిష్యత్తును కాపాడాలంటే, తగిన బొగ్గు



నిల్వలు ఉన్నప్పుడే ఉత్పత్తిని కొనసాగించేలా పటిష్టమైన ప్రణాళిక రూపొందించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.

విద్యార్థులకు మహిళలు, బాలల భద్రతపై అవగాహన

పూడూరు జెడ్పీహెచ్ఎస్‌లో పరిగి షీ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

పరిగి, నవంబర్ 21 (ప్రజాజ్యోతి):
మహిళలు, బాలల భద్రతే లక్ష్యంగా పరిగి సబ్ డివిజన్ షీ





టీమ్ ఆధ్వర్యంలో పూడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)లో శనివారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు షీ టీమ్ ఇన్‌చార్జి నర్సింలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు, బాలలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, గుడ్ టచ్–బ్యాడ్ టచ్, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, మానవ అక్రమ రవాణా తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే అత్యవసర సమయాల్లో 100, 112 నంబర్లకు, మహిళల సహాయం కోసం 181కు, సైబర్ నేరాలపై 1930కు, చిన్నారుల సహాయం కోసం 1098కు ఫోన్ చేయాలని సూచించారు. గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనకు 1908 నంబర్ ద్వారా సమాచారం అందించాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత, కమ్యూనిటీ పోలీసింగ్, మద్యపాన నిషేధం, ట్రాఫిక్ నియమాలు, బ్యాంకింగ్, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తత, లింగ సమానత్వం, లింగ సున్నితత్వం వంటి అంశాలను వివరించారు. విద్యార్థులు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ఇబ్బంది ఎదురైతే భయపడకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ పెంటయ్య, కళాబృందం ఇన్‌చార్జి అశోక్, బృంద సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రిషి, ఉపాధ్యాయ బృందం, షీ టీమ్ సభ్యులు సావిత్రి, శోభ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

శంషాబాద్ లో 400 కోట్ల ప్రభుత్వ భూమిని ప్రైవేటు వ్యక్తులు కబ్జాకు యత్నం

ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి
కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్
శంషాబాద్ లో ప్రభుత్వ భూమి కాపాడాలని జిల్లా కలెక్టర్ కు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతి

రాజేంద్రనగర్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి):
ప్రభుత్వ భూమి ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు





కొనమొల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ రెవెన్యూ పరిధి సర్వే నెం. 626/1 లో గల సుమారు 17 ఎకరాల ప్రభుత్వ భూమి కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు దాదాపు 400 కోట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారని వారి నుండి ప్రభుత్వ భూమి నుండి కాపాడి తక్షణమే చర్యలు తీసుకోవాలని శనివారం కొత్వాల్ గూడ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనమొల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయితే ఇటీవల కొంతమంది వ్యక్తులు ఆ ప్రభుత్వ భూమిని అక్రమంగా కొనుగోలు చేసినట్లుగా, అంతటితో ఆగకుండా మిగిలిన ప్రభుత్వ భూమిని కూడా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తురు.కావున ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యతగా పరిగణించి, ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని అన్నారు. ప్రభుత్వ భూమిని అక్రమంగా నమోదు చేసుకుని, ఆక్రమిస్తున్నారని ఎవరైనా అడిగితే బెదిరింపులకు దిగుతున్నారన్నారు.గతంలో రాజేంద్రనగర్ ఆర్డీఓకు,శంషాబాద్ తహసీల్దారుకు పిర్యాదు చేయడం జరిందన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ భూమిని భవిష్యత్తులో ఎవరూ ఆక్రమించకుండా అధికారిక సర్వే ఆధారంగా హద్దులు నిర్ణయించి, ప్రభుత్వ భూమి అని సూచించే హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు, ఫెన్సింగ్ ఏర్పాటు చేయగలరు.ఇప్పటికే అక్రమ ఆక్రమణలు జరిగినట్లు నిర్ధారణ అయితే, చట్టప్రకారం వాటిని తొలగించి ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు తగిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ , ఉపాధ్యక్షులు మురళి గౌడ్,హరికృష్ణ , గూడెపు అశోక్, ఎస్సీఎస్ అధ్యక్షులు రాచమల్ల రమేష్, యూత్ అధ్యక్షులు సాగర్, దీపక్ గౌడ్, బిఆర్ఎస్వీ ప్రెసిడెంట్ శివ, శ్యామ్, సోషల్ మీడియా రోహిత్,తదితరులు పాల్గొన్నారు.

పెట్ ఫెడ్ హైదరాబాద్‌కు జిగ్లీ పెట్ కేర్ 'పవర్డ్ బై' భాగస్వామ్యం

హైదరాబాద్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) : హైటెక్ సిటీలోని నోవోటెల్ గార్డెన్స్‌లో నవంబర్ 21, 22 తేదీల్లో జరుగుతున్న తొలి పెట్ ఫెడ్ హైదరాబాద్ 2026కు భారతదేశపు తొలి ఓమ్నిచానల్ పెట్ కేర్ బ్రాండ్ జిగ్లీ పెట్ కేర్ 'పవర్డ్ బై' భాగస్వామిగా వ్యవహరిస్తోందని జిగ్లీ పెట్ కేర్ సీఈఓ సౌరభ్ జైన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెంపుడు



జంతువుల కోసం గ్రూమింగ్ సేవలు, పశువైద్యుల సంప్రదింపులు, పోషకాహారం, ట్రీట్స్, ఫ్యాషన్ ఉత్పత్తులు తదితరాలను పరిచయం చేస్తోందని పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన పెట్ పేరెంటింగ్, జంతువుల ఆరోగ్యం, సమగ్ర సంరక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యమని అన్నారు. పెట్ పేరెంట్స్‌తో నేరుగా అనుసంధానమవుతూ నాణ్యమైన పోషకాహారం, నిపుణుల వైద్య సేవలు, ప్రొఫెషనల్ గ్రూమింగ్‌ను మరింత మందికి చేరువ చేయనున్నట్లు తెలిపారు.

ప్రజలకు తాగునీటి కష్టాలు రానివ్వొద్దు!

చేవెళ్ల నవంబర్ 21(ప్రజా జ్యోతి):
వేసవి ముంచుకొస్తున్న వేళ ప్రజలకు తాగునీటి కష్టాలు ఎదురుకాకుండా ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య మున్సిపల్ అధికారులకు సూచించారు. ఎల్‌నినో ప్రభావంతో



అధిక ఉష్ణోగ్రతలు, వర్షపాతం లోటు ఏర్పడే అవకాశాలున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. చేవెళ్ల మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని పలు అంశాలపై సమీక్షించారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీటి సరఫరాపై సమావేశంలో చర్చించారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ప్రత్యామ్నాయ వనరులను గుర్తించి అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చడంతోపాటు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజారోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి వార్డులో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. వేసవి సమస్యలు తలెత్తిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే పరిష్కార మార్గాలు సిద్ధం చేసుకోవాలని కాలే యాదయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సమత వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, వైస్ చైర్మన్ రాము గౌడ్ కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ది సువి స్కూల్ విద్యార్థుల ప్రాజెక్టులను పరిశీలించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి

విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి

ఘట్కేసర్,నవంబర్ 21 (ప్రజా జ్యోతి):
ఘట్కేసర్ సర్కిల్,ఎదులాబాద్ డివిజన్ పరిధిలోని ఔషపూర్‌లో ది సువి స్కూల్ యాజమాన్యం ఆహ్వానం మేరకు మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి పాఠశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్టులను సందర్శించి,విద్యార్థులు తమ ప్రాజెక్టుల పనితీరు,వాటి ఉపయోగాలను వివరిస్తుండగా ఆసక్తిగా తెలుసుకున్నారు.విద్యార్థుల సృజనాత్మకత,నూతన ఆలోచనలు,ప్రతిభను అభినందించారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...చిన్నతనం నుంచే విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి,వారిని ప్రోత్సహించే విధంగా విద్యాబోధన ఉండాలని అన్నారు.పుస్తక జ్ఞానంతో పాటు సృజనాత్మకత,శాస్త్రీయ ఆలోచన,ఆచరణాత్మక జ్ఞానం పెంపొందించుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.విద్యార్థులు తమ ఆలోచనలను ప్రాజెక్టుల రూపంలో ఆవిష్కరించడం అభినందనీయమని,ఇలాంటి కార్యక్రమాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి దోహదపడతాయని తెలిపారు.విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తూ,వారిలో నూతన ఆలోచనలు,సృజనాత్మకతను పెంపొందిస్తున్న ది సువి స్కూల్ యాజమాన్యాన్ని,ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు పాఠశాలలు కృషి చేయాలని ఆకాంక్షించారు.విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు భావిత రాల అభివృద్ధికి పునాదిగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఎన్.రాజు కరస్పాండెంట్,లుబానా ప్రిన్సిపాల్,టీచర్లు నవ్య శ్రీ, నాయకులు కాసుల వెంకటేష్ గౌడ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



గో విజ్ఞాన పరీక్షల్లో ఇటిక్యాల విద్యార్థినుల ప్రతిభ..

రాష్ట్రస్థాయిలో ముగ్గురికి, జిల్లా స్థాయిలో 13 మందికి ప్రశంసా పత్రాలు

గోమాత విశిష్టతను, గో ఆధారిత వ్యవసాయం ప్రాధాన్యతను విద్యార్థులు తెలుసుకోవాలి : సర్పంచ్ నీరటి శ్రీనివాస్

రాయికల్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

రాయికల్ మండలం ఇటిక్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గో విజ్ఞాన పరీక్షల్లో ప్రతిభ చాటి పాఠశాలకు, గ్రామానికి గుర్తింపు తీసుకొచ్చారు. ఈ నెల 5న నిర్వహించిన జిల్లా స్థాయి పరీక్షల్లో 13 మంది విద్యార్థులు ప్రశంసా పత్రాలు పొందగా, వారిలో ముగ్గురు విద్యార్థినులు రాష్ట్రస్థాయి పరీక్షల్లోనూ ప్రశంసా పత్రాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో గోమాతకు విశిష్ట స్థానం ఉందని, గోవును సకలదేవతల స్వరూపంగా ఆరాధిస్తామని, గో ఆధారిత వ్యవసాయం ప్రకృతి పరిరక్షణకు, భూసార పెంపునకు దోహదపడుతుందని తెలిపారు. విద్యార్థులు గోమాత ప్రాముఖ్యత, సనాతన సంప్రదాయాలు, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్రస్థాయిలో ప్రశంసా పత్రాలు పొందిన ముగ్గురు విద్యార్థినులతో పాటు జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన 13 మంది విద్యార్థులకు సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, వార్డు సభ్యులు నిగ





భూమేశ్వర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యూపీటీఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, పీఆర్టీయూ రాష్ట్ర సహాధ్యక్షులు గాజెంగి రాజేశం, హన్మంతరావు, స్వర్ణలత, శ్రీలత, నీరజ, ముజాహిద్, రాజం తదితరులు పాల్గొన్నారు.


అర్హులైన ఓటర్లెవరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి

షిఫ్టెడ్, ఆబ్సెంట్ ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 21 (ప్రజాజ్యోతి)

అర్హులైన ఓటర్లెవరూ ఓటు హక్కును కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులతో ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ సమీక్ష నిర్వహించారు.కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, షిఫ్టెడ్ (నివాసం మారిన), అబ్సెంట్ (అందుబాటులో లేని) ఓటర్ల విషయంలో బూత్ స్థాయి అధికారులు ఎన్యుమరేషన్ ఫారాలతో పాటు మరోసారి క్షేత్రస్థాయికి వెళ్లి సంబంధిత ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. అర్హులైన ఓటర్లు ఎవరూ ఓటు హక్కును కోల్పోకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు పునరుద్ధరణకు లభించిన ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా రాజకీయ పార్టీలు, మీడియా, బూత్ స్థాయి ఏజెంట్లు, బూత్ స్థాయి అధికారుల ద్వారా విస్తృత ప్రచారం





నిర్వహించాలని సూచించారు. ఇప్పటికే ప్రచారం చేసినప్పటికీ దరఖాస్తు చేసుకోకుండా మిగిలిపోయిన అర్హులైన ఓటర్లను గుర్తించి, వారికి మరోసారి అవగాహన కల్పించాలని తెలిపారు. ఎ.ఎస్.డి.ఇ. జాబితాలో ఉన్నప్పటికీ నివాసం మారని ఓటర్ల నివాస ధ్రువీకరణ పత్రాలు సమర్పించవలసిన అవసరం లేదని, నివాసం మారిన వారు మాత్రం ఎన్యుమరేషన్ ఫారంతో పాటు అనాక్సర్-సి సమర్పించాలని వివరించారు. ఈ ప్రక్రియపై సహాయ ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, బూత్ స్థాయి అధికారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేసేలా పర్యవేక్షించాలని తెలిపారు

ఇందిరమ్మ జీవిత బీమా నమోదు చేసుకున్న వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

పేద మధ్యతరగతి కుటుంబములకు జీవిత బీమా భరోసా

అర్హులంతా జీవితబీమా చేసుకోవాలి

వేములవాడ,నవంబర్,21:ప్రజాజ్యోతి.

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రజాప్రభుత్వం ఎన్నో ప్రతి పేద మధ్య తరగతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా



ప్రభుత్వం ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందని వేములవాడ మున్సి పల్,చైర్మన్,పుల్కం.రాజుఅన్నారు. ఆయన స్వయంగా ఇందిరమ్మ జీవిత బీమాలో నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా జీవిత బీమా ఎంతో భరోసాని స్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంలో నమోదు చేసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల భవిష్యత్తుకు భద్రత కల్పించే ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ పోరాట స్ఫూర్తిని చాటుకోవాలి

దీక్షా దివస్ మహాసభను విజయవంతం చేయాలి మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట నవంబర్21(ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ నెల 29న కరీంనగర్ అల్గునూర్ చౌరస్తా సమీపంలో నిర్వహించనున్న దీక్షా దివస్ స్ఫూర్తి మహాసభను విజయవంతం చేయాలని మనకొండూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు.శనివారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి రసమయి బాలకిషన్ హాజరై మాట్లాడారు. ఈ నెల 29న నిర్వహించనున్న దీక్షా దివస్ మహాసభకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. మండల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో' అనే నినాదంతో కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక ఘట్టమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర, కేసీఆర్ పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయడమే దీక్షా దివస్ సభ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు నిలిచిపోయాయని, రైతుబంధు, రైతుబీమా, నిరంతర విద్యుత్ సరఫరా, యూరియా పంపిణీ వంటి అంశాల్లో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఆశించిన అభివృద్ధి జరగడం లేదని, ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో మరోసారి ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, ఉద్యమకారులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉప సర్పంచ్ లు ,వార్డు సభ్యుల డిసెంబర్ 27 భారీ బహిరంగ సభ ను జయప్రదం చేయండి

కొత్తపల్లి /నవంబర్ 21 ,(ప్రజా జ్యోతి):

తెలంగాణ రాష్ట్రంలో ఉప సర్పంచ్ సభ్యుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉప సర్పంచ్ ల ఫోరం వార్డు సభ్యుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభ డిసెంబర్ 27 ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలో అనేక రాష్ట్రాలలో ఉపసర్పంచ్ సభ్యులకు గౌరవ వేతనం అమలు చేస్తున్నారని కానీ తెలంగాణ రాష్ట్రంలో అమలు పరచడం లేదు అని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గౌరవ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో హెల్త్ కార్డులు జీవిత బీమా శిలాఫలకాలలో పేర్లను వచ్చేటట్లు ప్రభుత్వం ప్రత్యేక జీవోను తీసుకురావాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ ఆధ్వర్యంలో బహిరంగ సభ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఈ సభ కార్యక్రమంకు ప్రతి ఒక్క వార్డు సభ్యులు వచ్చి ఈ సభను జయప్రదం చేయాలని ఇది మన యొక్క అందరి బాధ్యత అని అన్నారు. మన ఆత్మగౌరవం మన హక్కుల కోసం మన సమస్యల కోసం జరుగుతున్న మహోన్నత పోరాటం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల సాంబయ్య గౌడ్ రాష్ట్ర సలహాదారు గంగాధర వెంకటరమణ, రాష్ట్ర కోశాధికారి బత్తిని అనిల్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ఉమెత్తుల రాజశేఖర్ రెడ్డి, నాయకులు మహేందర్ రాజు రమేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ఆలూర్ గ్రామంలో ఆర్థిక సమ్మిళిత సంతృప్తి ప్రచార కార్యక్రమం

రాయికల్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

రాయికల్ మండలం ఆలూర్ గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు అల్లీపూర్ శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సమ్మిళిత సంతృప్తి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలైన



ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాల గురించి బ్యాంకు అధికారులు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాలలో చేరి ఆర్థిక భద్రత పొందాలని సూచించారు. ఖాతాదారులకు కేవైసీ నవీకరణ ,ఖాతాల పునరుద్ధరణ మరియు ఇతర విషయాలపై వివరించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ, సామాజిక భద్రతా పథకాలు ఆపద సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని, ప్రతి ఒక్కరూ బ్యాంకు అందిస్తున్న బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అదే విధంగా ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు కేవైసీ చేయించుకోవాలని, ఖాతాలు నడపని వారు ఖాతాలను పునరుద్ధరించు కోవాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో బ్యాంకు మేనేజర్ రాజేష్,సర్పంచ్ నల్లాల స్వామి ,మాజీ సర్పంచ్ రాంరెడ్డి , వార్డు సభ్యులు మరియు ఖాతాదారులు పాల్గొన్నారు.

శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గా వాసరి రవి ఏకగ్రీవం

రాయికల్, నవంబర్ 21 (ప్రజా జ్యోతి)

రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ గా వాసరి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆలయ ప్రాంగణంలో శనివారం జరిగిన నూతన కార్యవర్గం ఎన్నికల్లో రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు అలాగే నూతన కార్యవర్గం ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా అనుపురం సత్యం గౌడ్, ఎనుగంటి శంకర్, కోశాధికారిగా చల్లా రాజేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి వట్టిమల్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు గా ఎనుగంటి పెద్ద లింబయ్య,ఇద్దం గంగారెడ్డి ఎనుగంటి నాగరాజు, కుర్మ లింగారెడ్డి,అయిండ్లెని రామరెడ్డి,ఏల్లిపాక గంగారం లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సలహాదారులుగా కోల రాజు,బద్ధం సుధాకర్ రెడ్డి,ఆకుల మహేష్,ఎనుగంటి రాములు,అయిండ్లెని భీమరెడ్డి,అయిండ్లెని గంగారెడ్డి, గుజ్జుల మోహన్ రెడ్డి లు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి మోహన్,ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ హరీష్ రావు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ పునరుద్ధరణ కమిటీ సభ్యులు తదితరులు వివిధ కుల సంఘాల సభ్యులు రామాలయం కమిటీ శాశ్వత సభ్యులు పాల్గొన్నారు.



పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపిస్తున్నారా?

అలవాటుగా మారితే పిల్లల ఆరోగ్యంపై ప్రభావం..

తల్లిదండ్రులకు వైద్యుల సూచనలు!

కొనరావుపేట, నవంబర్.21(ప్రజాజ్యోతి):

ప్రస్తుత ఆధునిక కాలంలో చిన్నపిల్లలకు అన్నం తినిపించాలంటే చేతిలో సెల్‌ఫోన్



పెట్టడం, అందులో కార్టూన్లు, వీడియోలు చూపించడం చాలామంది తల్లిదండ్రులకు అలవాటుగా మారింది. పిల్లలు అన్నం తినడం లేదనే కారణంతో ఫోన్‌లో వీడియోలు చూపిస్తూ ఆహారం తినిపిస్తున్నారు. అయితే ఈ అలవాటు పిల్లల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

ఆహారంపై దృష్టి తగ్గితే ఇబ్బందులే!:

పిల్లలు ఫోన్ చూస్తూ ఆహారం తీసుకోవడం వల్ల తాము ఎంత తింటున్నామనే విషయంపై అవగాహన తగ్గుతుంది. ఆహారాన్ని సరిగ్గా నమలకుండా మింగడం వల్ల జీర్ణక్రియకు సంబంధించిన సమస్యలు తలెత్తవచ్చు. అలాగే కడుపు నిండిన సంకేతాలను గుర్తించలేక అవసరానికి మించి ఆహారం తీసుకునే ప్రమాదం ఉంది. దీంతో కొందరు పిల్లల్లో అధిక బరువు సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.



మరోవైపు ఆహారం రుచి, వాసన, ఆకలి వంటి సహజ అనుభూతులపై పిల్లల దృష్టి తగ్గుతుంది. భోజనం చేసే సమయంలో నిరంతరం స్క్రీన్ చూడటం వల్ల కళ్లపై ఒత్తిడి పెరగడంతో పాటు పిల్లల దృష్టి, ప్రవర్తనపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

తల్లిదండ్రులు పాటించాల్సిన జాగ్రత్తలు:

పిల్లలకు భోజనం పెట్టే సమయంలో సెల్‌ఫోన్లు, టీవీలకు దూరంగా ఉంచాలి. వారితో సరదాగా మాట్లాడుతూ, మంచి మంచి కథలు చెబుతూ ఆహారం తినిపించాలి. తినే ఆహారంలోని పోషకాలు, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను పిల్లలకు అర్థమయ్యేలా వివరించాలి. తల్లిదండ్రులు సైతం భోజనం చేసే సమయంలో ఫోన్లు పక్కన పెట్టి పిల్లలతో కలిసి భోజనం చేయాలి.

కుటుంబంతో కలిసి భోజనం చేయడం ఎంతో మేలు:

రోజులో కనీసం ఒక పూటైనా కుటుంబ సభ్యులంతా కలిసి భోజనం చేసే అలవాటు చేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. దీనివల్ల పిల్లల్లో ఆహారంపై ఆసక్తి పెరగడంతో పాటు కుటుంబ సభ్యులతో సంభాషించే అవకాశం లభిస్తుంది. చిన్నతనం నుంచే మంచి ఆహారపు అలవాట్లు నేర్పించడం ద్వారా భవిష్యత్తులో ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాది వేయవచ్చని చెబుతున్నారు. పిల్లలకు ఫోన్ చూపిస్తూ అన్నం తినిపించడం తాత్కాలికంగా సులభంగా అనిపించినప్పటికీ, అది నిత్య అలవాటుగా మారకుండా తల్లిదండ్రులు జాగ్రత్త పడాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు మొబైల్ ఫోన్ల కంటే తల్లిదండ్రుల సమయం, ప్రేమ, శ్రద్ధ ఎంతో అవసరం.

ఆరు దశాబ్దాలుగా చందనంతోటే అంజన్న ఫోటోలు

ఆరాటంతో అపచారం క్షణాల్లోనే వైరల్ - నెట్ ఇంట్లో అంజన్న నిజరూప దర్శన ఫోటోలు

మల్యాల, నవంబర్ 21,ప్రజా జ్యోతి :

కొండగట్టు ఆంజనేయ దేవస్థానమని గూగుల్ లో సెర్చ్ చేసిన ఆంజనేయ స్వామి పూర్తి చందనంతోనే ఫోటోలు దర్శనమిస్తాయి. కొండగట్టు ఆంజనేయ స్వామి నిజరూప దర్శనం అంటూ వెతికిన అలనాటి ఫోటోలు కంటపడవు. తక్కువ మంది పరచాలకులు, సేవకులు, భక్తులు టెక్నాలజీ లేని ఆ రోజులలో స్వామివారి నిజరూప దర్శనం గత ఆరు శతాబ్దాల క్రితం కన్నుల పండుగ గా జరిగిందని విశ్రాంత అర్చకులు చెబుతుంటారు. ఈ తరానికైనా,60 ఏళ్ల వృద్ధిడికైనా ఇదే ఆంజనేయ స్వామి తొలి నిజరూప దర్శనం. స్వామివారి నిజరూప దర్శనం ఫోటో దేవస్థానం తరపున విడుదల చేస్తారా ? అని జర్నలిస్టులు అడిగిన ప్రశ్నకు సున్నితంగా తిరస్కరించిన ఆలయ అర్చకులు, ఆలయ ఈవో అంజన రెడ్డి ఆంజనేయ స్వామి నిజరూప దర్శనం ఫోటో వైరల్ అవ్వకుండా ఆపడంలో విఫలమయ్యారా? అంటే భక్తులు అవునని సమాధానం ఇస్తున్నారు. ఆలయ అర్చకులు కపిందర్ అయ్యే వారిని నిజరూప దర్శనం ఫోటో ఎందుకు తీసుకోకూడదు అని అడిగిన ప్రశ్నకు స్వామివారు చందనంతోనే కనపడాలి నిజరూప దర్శనం ఫోటోలు చరవాణిలో,కెమెరాలో బంధించకూడదు అని అది అపచారమని తెలిపినట్లు తెలుస్తోంది. కానీ ఒక వ్యక్తి ఆరాటంతో చేసిన అపచారం స్వామివారి నిజరూప దర్శనం ఫోటో క్షణాల్లోనే సామాజిక మాధ్యమాలలో వైరల్ గా మారడంపై కొందరు భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొందరి వాట్సాప్ స్టేటస్లు పార్శీలించగా దానిలో కొండగట్టు అఫీషియల్ అని ఇన్‌స్టాగ్రామ్ పేజి నుంచి ఆ ఫోటోలు వైరల్ గా మారినట్లు సమాచారం. దానిని గమనించిన కంప్యూటర్ ఆపరేటర్ ఆలయ ఈవో దృష్టికి తీసుకువెళ్లి పోలీసులకు సమాచారం అందించి పోలీస్ స్టేషన్ లో కంప్లైంటు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇట్టి విషయాన్ని గమనించిన ఆ వ్యక్తి అంజనేయ స్వామి నిజరూపం దర్శనం ఫోటోను ఆ పేజి నుంచి తొలగించి ఆ పేజీని కొండగట్టు అప్డేట్స్ గా పేరు మార్చినట్లు విశ్వసనీయ సమాచారం. జర్నలిస్టులకు నో చెప్పిన ఆలయ అధికారులు ఆ వ్యక్తిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారు? ఈ కేసు పై పోలీసు అధికారులు ఏ విధంగా ముందడుగు వేస్తారో? వేచి చూడాలి.



నెట్ ఇంట్లో అంజన్న నిజరూప దర్శన ఫోటోలు

క్షణాల్లో వైరల్ గా మారిన ఆంజనేయస్వామి నిజరూప దర్శనం ఫోటోలు. ప్రతి ఒక్కరి వాట్సాప్ స్టేటస్లుగా మారాయి. ఇట్టి విషయంపై ఆలయ ఈవో అంజన రెడ్డిని వివరణ కోరగా కట్టుదిట్టమైన వ్యవస్థ ఏర్పాటు చేసిన ఒక ప్రబుద్ధుడి వల్ల ఆంజనేయ నిజరూప దర్శనం ఫోటోలు వైరల్ గా మారాయి అన్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు . అ అపరిచిత వ్యక్తి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు, ఆలయ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆ వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భక్తులు ఆరు దశాబ్దాల తర్వాత వచ్చిన ఈ సదా అవకాశాన్ని వినియోగించుకొని ఆంజనేయస్వామి నిజరూప దర్శనాన్ని కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానానికి నేరుగా వచ్చి దర్శించుకుని ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాలని, ఆలయ ఆవరణలో ఎలాంటి సమస్య తలెత్తిన భక్తులు తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు.

ప్రభుత్వ బడుల్లోనే కార్పొరేట్ స్థాయి ప్రీ-ప్రైమరీ విద్య

★ వెంకటాపురం పాఠశాలలో సామగ్రిని ప్రారంభించిన సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మండల పరిధిలో వెంకటాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రీ-ప్రైమరీ తరగతి గది ఫర్నిచర్, ఆట వస్తువులు మరియు బోధనా సామగ్రిని శనివారం గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ప్రారంభించి, విద్యార్థులకు ఉచిత యూనిఫాం, షూస్, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామీణ పేద విద్యార్థులకు బాల్యం నుంచే ఆటపాటలతో కూడిన కార్పొరేట్ స్థాయి నాణ్యమైన విద్యను అందించడం ప్రభుత్వ గొప్ప సంకల్పమని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెల్లంకి నాగరాజు మాట్లాడుతూ, ప్రభుత్వ బడులలో ప్రీ-ప్రైమరీ తరగతుల ఏర్పాటు చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ రవి సంతోషం, గ్రామ పెద్దలు కర్నాటి సుధాకర్ రెడ్డి, యరమల శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు ఆర్. రామారావు, ఆయా కవిత, స్కావెంజర్ లక్ష్మి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆపదలో అండగా ఇందిరమ్మ

కుటుంబ జీవిత బీమా: ఎమ్మెల్యే రాగమయి



సత్తుపల్లి నవంబర్21 (ప్రజా జ్యోతి) ఆపదలో అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ఉంటుందని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగామయి దయానంద్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డు కౌన్సిలర్ నసీమా షరీఫ్ ఆధ్వర్యంలో రాజీవ్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న, ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని శనివారం శ్రీకారం చుట్టారు. ఈ పథకాన్ని ప్రారంభించేందుకు ఆమె హాజరై, ఆన్లైన్లో నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాలు వరకు వయసుగల వారు అర్హులని, కులమత బేధాలు తావు లేకుండా,పార్టీలతో సంబంధం లేకుండా తెలంగాణ ప్రజలు అయి ఉంటే అర్హులని అన్నారు. జీవితాన్ని ఎవరో ఊహించుకోలేరు కాబట్టి,అనుకోని సంఘటనలో కుటుంబంలో వ్యక్తి ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పాలనలో ఏర్పాటు చేసినటువంటి ఈ బృహత్తర పథకం ద్వారా రూ. 5 లక్షల రూపాయలు నామిని ఎకౌంట్ కి నేరుగా అందుతాయని తెలియజేశారు. ఇలాంటి పథకం ప్రవేశ పెట్టడం సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు. నిరుపేదలకు ఎంతగానో ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చల్లగుండ్ల నరసింహారావు,పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు,వార్డు అధ్యక్షులు పార్థసారథి,నాయకులు రామారావు, స్వప్న,సూర్య, నజీర్ అబ్దుల్లా సురేష్ లతో,పాటు వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు భద్రత

★ ఇందిరమ్మ జీవిత బీమా సర్పంచ్ కాకర్ల రేవతి



సత్తుపల్లి నవంబర్21(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల నూతనంగా ప్రారంభించిన, ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని శనివారం మండల పరిధిలోని గంగారం గ్రామంలో గ్రామ సర్పంచ్ కాకర్ల రేవతి ఆధ్వర్యంలో శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు అండగా, భరోసాగా ఈ పథకం ఉందని, రూ 5 లక్షల రూపాయలతో కుటుంబానికి రక్షణగా ఉంటుందని అన్నారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు వరకు ఈ పథకానికి అర్హులని, ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కుటుంబళ ఎవరైనా అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని, ఆపదలో ఆదుకుంటుందని పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ ఆన్లైన్ చేపించుకొని,ధైర్యంగా ఉండొచ్చని తెలియజేశారు. గంగారం చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గతంలోని గంగారం అభివృద్ధి విధేయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు)కూడా తెలియజేశారని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల కోసం ఎంతగానో దోహదపడుతుందని, ప్రతి ఒక్కరు ఈ సదా అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కూడా తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి అనేక సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమం లో సెక్రటరీ రవి, వార్డు ప్రజలు గ్రామస్తులు మధుబాబు యూత్ సభ్యులు ఉన్నారు.

వైద్య ఖర్చులకు కర్మెలు షారోను ట్రస్ట్ ఆర్థికసహాయం



సత్తుపల్లి నవంబర్21(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని తుమ్మూరు గ్రామానికి చెందిన శ్రీమతి.మోదుగు మణిమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు. వీరు నిరుపేదల కావడంతో వైద్యం చేయించుకొనుటకు హాస్పిటల్ వైద్య ఖర్చులు నిమిత్తం 3వేల వేల రూపాయలు కర్మెలు షారోను సొగసు చారిటబుల్ ట్రస్ట్ సత్తుపల్లి వారి ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ బేతంపూడి వరప్రసాద్ చేతుల మీదుగా మోదుగు. మణెమ్మ కుమారుడు మోదుగు.ఆరాధన రావు కు అందించినారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బేతంపూడి వరప్రసాద్ మాట్లాడుతూ వీరు త్వరలో మంచి ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు.మా ట్రస్ట్ ద్వారా సమాజానికి మంచి సేవలు చేయాలని ఆశ ఉంది అని తెలియజేశారు.ఈ ట్రస్ట్ వైస్ చైర్మన్ బేతంపూడి చార్లెస్ బెన్ని, జనరల్ సెక్రటరీ బేతంపూడి.దేవదాస్ బెన్ని,ట్రజరర్ దేవమణి.ఎగ్జిక్యూటివ్ మెంబర్ జబ్బి కేథరిన్,ఎస్తేరు దేవప్రియ లు ఉన్నారు, ఈ కార్యక్రమమునకు సహాకారులుగా పుచ్చకాయల.రోజా దయాకర్ రెడ్డి, కొనపాకుల. వెంకటాద్రి, మేరీ రత్నం ,.బూరుగు. రత్నకుమారి వెస్లీ,,తుడుం,వెంకట్, విజయరాణి, గుర్రాల.వెంకట్, శ్రీమతి.వి.పద్మ,కేసరి.భాగ్యరాజు, విజయకుమారి, చీమకుర్తి.కమల, తగరం. మహిమజ్యోతి, మర్సకట్ల.యేసమ్మ, గుర్రాల. మరియమ్మ, మద్దిరాల.వజ్రమ్మ, బాలస్వామి, గొల్లమందల. దానమ్మ, ఇనపనూరి.బేబి, యడ్లపల్లి. నీరీక్షణరాణి, బోడా.ఆరోగ్యమ్మ. ఉన్నారు వీరందరికీ నిండు కృతజ్ఞతలు ట్రస్ట్ చైర్మన్ బేతంపూడి వరప్రసాద్ తెలియజేశారు.

దండు సారయ్యను సన్మానించిన జాజుల శ్రీనివాస్





ఇల్లందు, నవంబర్ 21 (ప్రజా జ్యోతి) ఇల్లందు మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన దండు సారయ్యను శనివారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని కోరారు. నిత్యం ప్రజల్లో ఉంటే వారే గుండెల్లో పెట్టుకుంటారన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేందుకు నిత్యం



కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, పలువురు బిసి సంఘాల నేతలు పాల్గొన్నారు.

పోక్సో చట్టం బాలికల భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

★ మధిర సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎన్ ప్రశాంతి



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, దాడులను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మధిర కోర్టు సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఎన్. ప్రశాంతి పేర్కొన్నారు. శనివారం మండలం కేంద్రం లోని గురుకుల బాలికల పాఠశాల- కళాశాలలో నిర్వహించిన న్యాయచైతన్య సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆమె మాట్లాడారు. బాలల భద్రత, లైంగిక వేధింపుల నివారణ చట్టపరమైన అవగాహన కల్పించారు. బాలికలపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన పోక్సో యాక్ట్ -2012 గురించి వివరించారు. 18 సంవత్సరాల లోపు బాలబాలికలకు ఈ చట్టం రక్షణ కల్పిస్తుందని, లైంగిక వేధింపులు, లైంగిక దాడులు, తీవ్రమైన లైంగిక నేరాలకు సంబంధించి చట్టంలో కఠినమైన శిక్షలు ఉన్నాయని తెలిపారు. బాలికలు తమకు ఎదురయ్యే అసభ్య ప్రవర్తన, వేధింపులు, బెదిరింపుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా తెలిసిన వ్యక్తులైనా, బంధువులైనా తప్పుగా ప్రవర్తిస్తే భయపడకుండా తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అపరిచితులతో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోరాదని వివరించారు. బాలికలకు ఏదైనా అన్యాయం జరిగినప్పుడు బాధితురాలిని నిందించకుండా, ఆమెకు అండగా నిలవాలని, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, అత్యవసర సేవల నంబర్ 112 గురించి వివరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాలికల సమస్యలను ఓపికగా వినాలని, వారికి భయరహిత వాతావరణం కల్పించాలని, బాలికల భద్రత అనేది కేవలం కుటుంబ బాధ్యత మాత్రమే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు."బాలికల భద్రతే సమాజ భద్రత, బాలికల గౌరవమే దేశ గౌరవం" అని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చావలి రామరాజు,సీనియర్ న్యాయవాదులు వాసంశెట్టి కోటేశ్వరరావు, చింతల గోపాల్, నంబూరి జనార్దనరావు, గంధం శ్రీనివాసరావు , పల్లపోతు కృష్ణారావు, ఎం సతీష్,వి మాధురితేజ,సందీప్,ఐసీడీఎస్ సీడీపీఓ జి కృష్ణశ్రీ , ఎస్ఐ రమేష్ కుమార్,స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ సీహెచ్ జ్యోతి,కోర్ట్ సూపరింటెండెంట్ సురేంద్రమణి,లీగల్ సెల్ అథారిటీ నిర్వాహకులు సూర్య నారాయణ,ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్స్ వెంకట్,సుజాత, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి కథనానికి స్పంద

★ మణుగూరులో మొదలైన రోడ్డు పనులు..!

★ కాలుష్య కోరల్లో మణుగూరు అంటూ రాసిన కథనానికి ఫలితం

★ గుంతలు పూడ్చి.. దుమ్ము తగ్గించేలా రోడ్డు నిర్మాణం చేపట్టిన అధికారుల

★ ఎమ్మెల్యే చొరవతో కదిలిన యంత్రాంగం.. ప్రజల్లో హర్షం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైమ్ ప్రతినిధి / మణుగూరు,



నవంబర్ 21, ప్రజాజ్యోతి...ప్రజాజ్యోతిలో వెలువడిన "కాలుష్య కోరల్లో మణుగూరు" అనే శీర్షికన వచ్చిన కథనానికి సత్వర స్పందన లభించింది.. మణుగూరు ప్రధాన రహదారిపై గుంతలు ఉండటంతో.. వాహనాలు వెళ్తున్నప్పుడు దుమ్ము ధూళి ఎక్కువగా వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. శ్వాసకోశ సమస్యలు.. గుండె జబ్బులు వస్తున్నాయని ప్రజాజ్యోతి కథనంలో ప్రచురించిన సంగతి మనకందరికీ తెలిసిందే..ఈ కథనాన్ని చూసిన స్థానిక ఎమ్మెల్యే.. అధికారులు వెంటనే స్పందించారు. గుంతలు ఉన్న చోట రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. ప్రస్తుతం రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి.. కొత్త రోడ్డు వేసే పనులు వేగంగా జరుగుతున్నాయి. ఫోటోలో కనిపిస్తున్నట్లుగా.. రోలర్.. కార్మికులతో రోడ్డు పనులు జోరుగా సాగుతున్నాయి. గుంతల రోడ్డు వల్ల ఇన్ని రోజులు దుమ్ముతో ఇబ్బంది పడిన ప్రజలు.. ఇప్పుడు పనులు మొదలు కావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పేపర్ లో రాసిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు.. అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. రోడ్డు పనులు నాణ్యతగా పూర్తి చేసి.. దుమ్ము సమస్య శాశ్వతంగా తీర్చాలని కోరుతున్నారు..

జపాన్‌లో ముగిసిన జిల్లా కలెక్టర్ అంకిత్ జైకా అధ్యయన పర్యటన

★ విద్య, ఆరోగ్యం, పోషణ రంగాల్లో సేవల మెరుగుదలకు అధ్యయన అంశాల వినియోగం





కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 21,(ప్రజా జ్యోతి) కొత్తగూడెం జిల్లా కలెక్టర్ నీతి ఆయోగ్, జపాన్ అంతర్జాతీయ సహకార సంస్థ (జైకా) సంయుక్తంగా ఆకాంక్షిత మండలాల కార్యక్రమం కింద జపాన్‌లో నిర్వహించిన అధ్యయన పర్యటనను విజయవంతంగా పూర్తి చేశారు. నవంబర్ 15 నుంచి 21 వరకు నిర్వహించిన ఈ పర్యటన ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ధ్రువపత్రాన్ని అందుకున్నారు. ఈ అధ్యయన పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ అంకిత్ తన బృందంతో కలిసి 'నెరిమా నగరంలోని టొయోటామా ప్రాథమిక పాఠశాల నుంచి నేర్చుకున్న పాఠాలు' అనే అంశంపై సాంకేతిక, విధానపరమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. పాఠశాల సందర్శన సందర్భంగా పరిశీలించిన విద్యా విధానాలు, బోధనా పద్ధతులు, పాఠశాల నిర్వహణ అంశాలను వివరించారు. వీటిలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల పెంపునకు అనుసరించదగిన విధానాలపై చర్చించారు. అదేవిధంగా స్థానిక పాలన, ప్రజలకు ప్రభుత్వ సేవల అందజేత, ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై నిర్వహించిన అధ్యయన సమావేశాలు, క్షేత్రస్థాయి సందర్శనల్లో కలెక్టర్ పాల్గొన్నారు. మిటో నగరంపై నిర్వహించిన కేస్ స్టడీ ద్వారా స్థానిక సంస్థలు ప్రజల అవసరాలను గుర్తించి, వాటికి అనుగుణంగా సేవలు అందిస్తున్న తీరును అధ్యయనం చేశారు. సోనీ సంస్థపై నిర్వహించిన కేస్ స్టడీలో సంస్థాగత మార్పుల అమలు, పనితీరు మెరుగుదలలో నాయకత్వ పాత్రకు సంబంధించిన అంశాలను పరిశీలించారు.జపాన్ పర్యటనలో అధ్యయనం చేసిన ఉత్తమ విధానాల్లో జిల్లాకు అనువైన అంశాలను గుర్తించి, వాటిని స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేయనుంది. ముఖ్యంగా ఆకాంక్షిత మండలాల్లో విద్య, ఆరోగ్యం, పోషణ రంగాల్లో సేవల నాణ్యతను మెరుగుపరిచేందుకు ఈ అధ్యయన పర్యటనలో పొందిన అనుభవాలు, సూచనలు ఉపయోగపడనున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో అమలవుతున్న ఉత్తమ విధానాలను జిల్లాలోని అభివృద్ధి కార్యక్రమాలకు అనుసంధానం చేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవకాశం కలగనుంది.

వీబీ జీ రామ్ జీ పథకం లక్ష్యాలను గడువులోగా సాధించాలి

★ అధికారులకు ఐటీడీఏ పీవో రాహుల్ ఆదేశం



భద్రాచలం, నవంబర్ 21 (ప్రజా జ్యోతి): జిల్లాలో వీబీ జీ రామ్ జీ పథకం కింద చేపడుతున్న అభివృద్ధి, ఉపాధి హామీ పనుల లక్ష్యాలను 15 రోజుల్లోగా సాధించాలని ఐటీడీఏ పీవో బి. రాహుల్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐటీడీఏ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, ఈజీఎస్ ఏపీవోలు, ఇంజినీర్లతో మండలాల వారీగా పనుల పురోగతిని సమీక్షించారు. కొత్త జాబ్ కార్డుల జారీ, కూలీల సమీకరణ, మేట్ల గుర్తింపు, సగటు వేతనం, లేబర్ బడ్జెట్, పనుల జాబితా తయారీపై సమీక్షించి, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జలసిరి కార్యక్రమంలో ఫామ్ పాండ్స్, పెర్కొలేషన్ ట్యాంకులు, సోక్ పిట్స్, బోర్‌వెల్ రీచార్జ్ పనులు, పశువుల నీటి తొట్లు, పశుగ్రాస అభివృద్ధి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ద్వారా కూలీలకు ఉపాధి కల్పించాలన్నారు. వ్యక్తిగత మరుగుదొడ్లు, పారిశుద్ధ్య సముదాయాలు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ కేంద్రాలు, గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ, స్వయం సహాయక సంఘాల భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు.డీఆర్‌డీఓ విద్యాచందన మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి, పత్రాలను పరిశీలించి వివరాలను ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున పశుసంపద సంరక్షణకు పశుగ్రాస అభివృద్ధి కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఐదు ఎకరాల లోపు భూమి కలిగి, నీటి సౌకర్యం ఉన్న రైతులు తమ భూముల్లో పశుగ్రాసం సాగు చేసుకోవచ్చని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, ఎంపీడీవోలు, ఇంజినీర్లు, ఈజీఎస్, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

నాటు సారా విక్రయదారులపై బైండోవర్ కేసులు

★ ఏడుగురికి తహసీల్దార్ ఎదుట బైండోవర్..
మళ్లీ పట్టుబడితే లక్ష జరిమానా, ఏడాది జైలు శిక్ష



పినపాక, నవంబర్ 21(ప్రజాజ్యోతి) పినపాక మండలంలో నాటు సారా విక్రయాలకు పాల్పడుతున్న ఏడుగురిపై ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టారు. వివిధ గ్రామపంచాయతీలకు చెందిన ఏడుగురిని గుర్తించి పినపాక తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ కేసులు నమోదు చేసి హెచ్చరికలు జారీ చేశారు.మండలంలోని ఎల్చిరెడ్డిపల్లి గ్రామపంచాయతీకి చెందిన ఇద్దరు, భూపాలపట్నం గ్రామపంచాయతీకి చెందిన ముగ్గురు, దుగినపల్లి గ్రామపంచాయతీకి చెందిన ఇద్దరు నాటు సారా విక్రయదారులను ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వీరిని పినపాక తహసీల్దార్ కార్యాలయంలో హాజరుపరిచి బైండోవర్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పినపాక తహసీల్దార్ జి. శ్రీనివాసరావు నాటు సారా విక్రయాలకు పాల్పడవద్దని వారిని మందలించారు. బైండోవర్ అయిన అనంతరం ఏడాది కాలంలో మళ్లీ నాటు సారా విక్రయాలు చేస్తూ పట్టుబడితే రూ.లక్ష జరిమానాతో పాటు ఏడాది జైలు శిక్ష విధించే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. మండలంలో నాటు సారా తయారీ, విక్రయాలు, అక్రమ రవాణాపై నిరంతర నిఘా కొనసాగిస్తామని ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన నాటు సారా విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్, ఎక్సైజ్ అధికారులు స్పష్టం చేశారు.

అర్హులైన ప్రతి పేద కుటుం బానికి సంక్షేమ ఫలాలు అం దించడమే ప్రభుత్వ లక్ష్యం

ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 21,(ప్రజా జ్యోతి)

ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబాలకు అండగా నిలి చి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే రా ష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్య మని ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి అన్నారు. పేదలకు ఆర్థిక భరోసా క ల్పించేందుకు ప్రభుత్వం చే యూత ఆసరా పెన్షన్లు, ఇం దిరమ్మ కుటుంబ జీవిత బీ మా వంటి పథకాలను అమ లు చేస్తోందని తెలిపారు.

బోథ్ నియోజకవర్గంలోని బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో శనివారం నిర్వ హించిన నూతన చేయూత పెన్షన్ మంజూరు పత్రాల పంపిణీ, ఇందిరమ్మ కుటుం బ జీవిత బీమా పథకం కా ర్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే అనిల్ జా దవ్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి



కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి మాట్లాడు తూ పేద ప్రజల సంక్షేమం, సామాజిక భద్రతకు ప్రభు త్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అర్హులైన ప్ర తి లబ్ధిదారుడికి ఎలాంటి పై రవీలకు అవకాశం లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథ కాలను అందిస్తున్నామని పే ర్కొన్నారు. కుటుంబానికి పె ద్దదిక్కుగా ఉన్న వ్యక్తి అను కోని పరిస్థితుల్లో మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇ బ్బందులు పడకుండా ఉం డాలనే ఉద్దేశంతోఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథ కాన్ని ప్రవేశపెట్టినట్లు వివ రించారు. ఈ పథకం నిరుపే ద కుటుంబాలకు కష్టకాలం లో అండగా నిలుస్తుందని అన్నారు.స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడు తూ వెనుకబడిన బోథ్ ని యోజకవర్గ అభివృద్ధితో పాటు గిరిజన, మారుమూ ల ప్రాంతాల ప్రజల సంక్షేమా నికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. నియో జకవర్గంలో కొత్తగా అర్హులైన వారికి చేయూత పెన్షన్లు మంజూరు కావడం సంతోష కరమని పేర్కొన్నారు. పెన్షన్ల ద్వారా వృద్ధులు, దివ్యాంగు లు, ఇతర అర్హులైన నిరుపే దలకు ఆర్థిక సహాయం అం దుతుందని తెలిపారు. ఇం దిరమ్మ కుటుంబ జీవిత బీ మా పథకంలో అర్హులైన ప్ర తి కుటుంబం తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూ చించారు. గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న ప్రత్యేక నమో దు శిబిరాలను ప్రజలు సద్వి నియోగం చేసుకోవాలని కో రారు. ప్రభుత్వ సంక్షేమ పథ కాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయం తో పనిచేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మా ట్లాడుతూ, ప్రభుత్వ మార్గద ర్శకాల ప్రకారం ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 14,579 నూతన పెన్షన్ల మంజూరు పత్రాల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. ఇందులో బోథ్ ని యోజకవర్గ పరిధిలో సుమా రు 6 వేల పెన్షన్లు, బజార్ హత్నూర్ మండలంలో 60 0 కు పైగా పెన్షన్లు ఉన్నాయ ని వివరించారు. క్షేత్రస్థాయి లో సమగ్ర పరిశీలన పూర్తి చేసి అర్హులైన వారికి పెన్షన్లు అందజేస్తున్నామని పేర్కొ న్నారు. సదరం ధ్రువీకరణ పత్రాలకు సంబంధించి పెం డింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి ఈ నెలలో ప్ర త్యేక వైద్య శిబిరాలు నిర్వ హించనున్నట్లు తెలిపారు. అపసరమైన ధ్రువీకరణ ప్ర క్రియ పూర్తయిన వారికి వ చ్చే నెల నుంచి పెన్షన్లు అం దేలా చర్యలు తీసుకుంటా మని వెల్లడించారు. ఇంది రమ్మ కుటుంబ జీవిత బీ మా పథకం నమోదు ప్రక్రి య ప్రారంభమైన ఒక్క రో జులోనే జిల్లావ్యాప్తంగా 80 ప్రత్యేక శిబిరాల ద్వారా 5,5 36 కుటుంబాలను నమోదు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నెల రోజుల్లోగా అర్హులైన కు టుంబాల నమోదు ప్రక్రియ ను పూర్తి చేయాలని లక్ష్యం గా పెట్టుకున్నామని చెప్పా రు. ఈ పథకంలో నమోదు చేసుకునేందుకు కుటుంబ సభ్యులు ఓటరు గుర్తింపు కార్డు లేదా రేషన్ కార్డు, ఆ ధార్ కార్డు, మొబైల్ నంబర్ తో గ్రామస్థాయిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలకు హాజరైతే సరిపోతుందని స్ప ష్టం చేశారు. ఇందుకోసం మీసేవ కేంద్రాలకు వెళ్లాల్సి న అవసరం లేదని తెలిపా రు. కుటుంబ యజమాని మరణించిన సందర్భంలో నామినీకి రూ.5 లక్షల బీ మా ఆర్థిక సహాయం అందిం చే ఈ పథకంలో అర్హులైన ప్రతి కుటుంబం నమోదు చే సుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.అనంతరం ముఖ్య అతిథులు పలువురు లబ్ధి దారులకు నూతన చేయూ త పెన్షన్ మంజూరు పత్రా లు, ఇందిరమ్మ కుటుంబ జీ విత బీమా పత్రాలను అంద జేశారు. ప్రభుత్వ సంక్షేమ ప థకాల ద్వారా లబ్ధి పొందు తున్న వారు వాటిని సద్వి ని యోగం చేసుకోవాలని సూ చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మ న్ మల్లెపూల నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక సర్పం చ్ పరచ సాయన్న, డీఆర్టీఓ రవీందర్ రాథోడ్, తహసీల్దా ర్ శ్యాంసుందర్, ఎంపీడీవో మహేందర్ రెడ్డి, వివిధ శా ఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు, లబ్ధిదారులు, స్థా నిక ప్రజలు తదితరులు పా ల్గొన్నారు.

ధర్మారానికి సంక్షేమ వరాలు.. 690 కొత్త పింఛన్లు, 648 ఇందిరమ్మ ఇళ్లు

ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రారంభించిన మంత్రి అడ్లూరి

ధర్మారం, నవంబర్ 21 (ప్రజా జ్యోతి న్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్లు అందజే స్తామని, కొత్త పింఛన్ల మంజూరు ఘనత



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వానిదేనని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన చేయూత పింఛన్ల ప్రొసీడింగ్‌లు, కల్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు. పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, అర్హులకు రేషన్ కార్డుల పంపిణీతో పాటు సన్నబియ్యం అందిస్తున్నామని వివరించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో నాలుగు గ్యారంటీలను అమలు చేశామని, మిగిలిన హామీలను కూడా అమలు చేస్తామని పేర్కొన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదలకు అండగా నిలవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త చేయూత పింఛన్లను మంజూరు చేశారని మంత్రి తెలిపారు. ధర్మారం మండలానికి కొత్తగా 690 చేయూత పింఛన్లు మంజూరైనట్లు వెల్లడించారు. మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి పింఛన్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధర్మారం మండలానికి



648 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తా మని మంత్రి హామీ ఇచ్చారు. మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు.2006 నుంచి ధర్మారం మండల ప్రజలు తనకు అండగా నిలుస్తు న్నారని గుర్తు చేసుకున్నారు. మండల కేంద్రంలో క్రీడా మైదానం ఏర్పాటు చేయడంతో పాటు మేడారం గ్రామంలో క్రికెట్ స్టేడియం నిర్మిస్తామని ప్రకటించారు.గత ప్రభుత్వ హయాంలో అధికారంలో ఉన్న నాయకులు చామనపల్లి గ్రామ సమస్యలను పట్టించుకోలేదని మంత్రి విమర్శించారు. చామనపల్లి గ్రామాన్ని 100 శాతం ముంపు గ్రామంగా గుర్తించి, నిర్వాసితులకు రూ.350 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వం జీవో విడుదల చేసిందని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ధర్మారం మండలంలోని 32 మహిళా సంఘాలకు మహిళా సంఘ భవనాలు మంజూరు చేసినట్లు మంత్రి ప్రకటించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ వేముల మల్లేశం, ఏ డి ఆర్ డి ఓ ఎం.వెంక టరమణ, తహసిల్దార్ దురిశెట్టి శ్రీనివాస్,ఎంపీడీవో వి. సుమలత,డిసిసిబి ప్రధాన కార్యదర్శి గాగిరెడ్డి తిరుపతిరెడ్డి,కార్యదర్శి కొత్త నరసింహులు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లావుడియా రుప్లా నాయక్,స్థానిక సర్పంచ్ దాగేటి రాజేశ్వరి, సింగిల్ విండో చైర్మన్ నోముల వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య,ధర్మపురి నియోజక వర్గ యూత్ ఇంచార్జి అశోద అజయ్, యూత్ అధ్యక్షులు సోగాల తిరుపతి, పార్టీ నాయకులు దాగేటి ఉదయ్, పట్టణ అధ్యక్షులు తిరుపతి యాదవ్, ప్రధాన కార్యదర్శి ఓరెమ్ చిరంజీవి,పాలకుర్తి రాజేశం గౌడ్, కాడే సూర్యనారా యణ, మాజీ డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

2029 నాటికి డ్రగ్స్ రహిత భారత్

మొదటిపేజీ తరువాయి..

నగరంలో డ్రగ్స్ వ్యాప్తిపై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గతంలో పంజాబ్ రాష్ట్రాన్ని డ్రగ్స్ పూర్తిగా నిర్వీర్యం



చేసిందని గుర్తుచేసిన కిషన్‌రెడ్డి, ప్రస్తుతం హైదరాబాద్‌లోనూ డ్రగ్స్ చలామణి విచ్చలవిడిగా కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలకు బానిసైన యువత మత్తులో తాము ఏం చేస్తున్నారో కూడా తెలుసుకోలేని స్థితిలో ఉన్నారన్నారు. నగరంలోని మూతపడ్డ కంపెనీలను అడ్డాలుగా చేసుకుని డ్రగ్స్ తయారు చేస్తున్నారని, అంతేకాకుండా పలుచోట్ల ఇళ్ల టెర్రాస్‌లపై కూడా గంజాయి మొక్కలను పెంచుతున్నారని సంచలన విషయాలు వెల్లడించారు. యువతను ఈ మత్తు మహమ్మారి నుంచి రక్షించుకోవాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని ఐటీ ఉద్యోగులు, యువత, మేధావులు డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ముందుకొచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. 2029 నాటికి భారతదేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహిత దేశంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. యువతను మత్తుకు బానిసలుగా మార్చి మన దేశాన్ని నాశనం చేయాలని ఇతర దేశాలు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. 'నషా ముక్త్ భారత్' సంకల్పం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రభుత్వం ఎన్ని డ్రగ్స్ కేసులు నమోదు చేసింది? ఎంతమందిని అరెస్ట్ చేసింది? అనే వివరాలతో కూడిన శ్వేతపత్రాన్ని వెంటనే విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మెటా కార్యాలయంలో కాంగ్రెస్ కార్యకర్తల విధ్వంసం

మొదటిపేజీ తరువాయి..

క్రమంలో కారిడార్‌లోని పూలకుండీలను కొందరు కార్యకర్తలు ధ్వంసం చేశారు. ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను సస్పెండ్ చేశారనే ఆరోపణలతో నాలెడ్జ్ సిటీలోని మెటా ఆఫీసు వద్ద తెలంగాణ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆందోళనకు దిగిన సంగతి తెలిసిందే. మెటా ఆఫీసు వద్దకు వెళ్లిన యూత్ కాంగ్రెస్ శ్రేణులు.. నినాదాలు చేశారు. సస్పెండ్ చేసిన ఖాతాలపై ఆంక్షలను వారం రోజుల్లోగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు 21 మందిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని విడుదల చేశారు. అయితే ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు మీడియాకు తెలిపారు.

మెటా కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన చేపట్టిన ఘటనపై



మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా రియాక్ట్ అయ్యారు. కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో హైదరాబాద్‌కు మెటా లాంటి సంస్థను ఒక్కటైనా తీసుకొచ్చారా? అని కేటీఆర్ ప్రశ్నించారు. దేశానికి పరిశ్రమలు తేవడానికి గుండాయిజమే మార్గం అని అనుకుంటున్నారా? అని రాహుల్ గాంధీని ఆయన ప్రశ్నించారు. "బ్రాండ్ హైదరాబాద్ దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది కుటుంబాలకు తిండి పెడుతోంది. దశాబ్దాలపాటు ఎంతో శ్రమకు ఓర్చి, పరిశ్రమలకు అనుకూలమైన పాలసీలను తీసుకొచ్చి హైదరాబాద్ బ్రాండ్‌ను తీర్చిదిద్దారు. హైదరాబాద్‌లోని మెటా ఆఫీసును ధ్వంసం చేయడం గొప్ప విషయమని కాంగ్రెస్ గుండాలు అనుకుంటున్నారు. దీని గురించి గొప్పలు కూడా చెప్పుకుంటున్నారు. తెలంగాణలో మూడేళ్ల పాలనలో మెటా లాంటి ఒక్క పెద్ద బ్రాండ్‌నైనా హైదరాబాద్‌కు తీసుకొచ్చారా? రాహుల్ గాంధీ.. ఇండియాకు కంపెనీలను తీసుకురావడానికి గుండాయిజమే మీ మార్గమా? దేశంలోని అతిపెద్ద మెటా క్యాంప్ హైదరాబాద్‌లోనే ఉంది. సురక్షితమైన వాతావరణం కల్పిస్తామని మేం వారికి హామీ ఇచ్చాం. అందుకే మెటా హైదరాబాద్ నగరాన్ని ఎంచుకుంది. నిన్నటి చర్య కేవలం అద్దాలను మాత్రమే పగలగొట్టలేదు. బ్రాండ్ హైదరాబాద్‌పై ఉన్న నమ్మకాన్ని బద్దలుకొట్టింది" అని కేటీఆర్ ఎక్స్‌లో ఘాటుగా పోస్టు చేశారు. హైదరాబాద్ నగరంలో మెటా సంస్థ తన తొలి కార్యాలయాన్ని 2010లో ఏర్పాటు చేసింది. ఆ ఏడాది మే 10న ఫేస్ బుక్ ఇండియా సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ పేరిట హైదరాబాద్‌లో కంపెనీ రిజిస్టర్ అయ్యింది. 2010 సెప్టెంబర్‌లో రహేజా మైండ్ స్పేస్‌లో ఆఫీసు అధికారికంగా ప్రారంభమైంది. కాలక్రమంలో ఉ ద్యోగుల సంఖ్య పెరగడంతో రాయదుర్గంలో ది స్కైవ్యూ కాంప్లెక్స్‌లో మెటా అతిపెద్ద క్యాంపస్‌ను ఏర్పాటు చేసింది. 2024లో దాదాపు 3.7 లక్షల చదరపు అడుగులు ఆఫీస్ స్పేస్ లీజ్‌ను రెన్యువల్ చేసిన మెటా.. 2025లో అదనంగా మరో 70 వేల చదరపు అడుగుల స్థలాన్ని లీజ్‌కు తీసుకుంది.

ఎడ్లబండి నుంచి బుల్లెట్ రైలు వరకు

భారత్ ప్రస్థానం..

మొదటిపేజీ తరువాయి..

నరేంద్ర మోదీ శనివారం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ గతం, వర్తమానం, భవిష్యత్తు అన్నీ ఇక్కడే కొలువుదీరాయని కొనియాడారు. 1951లో ఐఐటీ ఖరగ్‌పూర్ స్థాపించినప్పటి నుంచి సంస్థ ఎన్నో మైలురాళ్లను అధిగమించిందని, అదే సమయంలో భారత్ కూడా ఎడ్లబండి యుగం నుంచి బుల్లెట్ రైళ్ల వరకు, పోస్ట్ కార్డుల నుంచి సోషల్ మీడియా సందేశాల వరకు అద్భుతమైన పరివర్తన చెందిందని పేర్కొన్నారు. ఒకప్పుడు స్వాతంత్ర్య సమరయోధులను బంధించిన హిజ్లీ డిటెన్షన్ క్యాంప్ ప్రాంగణంలోనే ఈ విద్యాసంస్థ ఏర్పాటైందని గుర్తుచేసిన మోదీ, ఆ వీరుల ఆశయాలు, పోరాట స్ఫూర్తి నేటికీ ఈ వాతావరణంలో ప్రతిధ్వనిస్తూ యువతకు ప్రేరణనిస్తున్నాయని అన్నారు. ఈ 75 ఏళ్ల ప్రయాణంలో భాగస్వాములైన విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది, పూర్వ విద్యార్థులకు ప్రధాని హృదయపూర్వక అభినందనలు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో, తొలి సార్వత్రిక ఎన్నికలు కూడా జరగకముందే ఈ సంస్థ ప్రయాణం మొదలైందని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఆ సమయంలో దేశంలో పరిశ్రమలు, మౌలిక సదుపాయాల నిర్మాణానికి ఇంజనీర్లు ఎంతో అవసరమయ్యారని, ఆ బాధ్యతను ఇక్కడి విద్యార్థులు సమర్థవంతంగా నిర్వర్తించారని తెలిపారు. ఆ తర్వాత భారత్ అంతరిక్షం, అణుశక్తి కార్యక్రమాల్లో అగ్రగామిగా ఎదగడంలోనూ ఐఐటీ ఖరగ్‌పూర్ గ్రాడ్యుయేట్లు కీలక పాత్ర పోషించారని కొనియాడారు.ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) విప్లవం మొదలైనప్పుడు కొత్త అవకాశాలను అందిపుచ్చుకుంటూ భారత సాఫ్ట్‌వేర్ పరిశ్రమను బలోపేతం చేయడంలో ఈ సంస్థ విద్యార్థులు ముందువరుసలో నిలిచారని మోదీ ప్రశంసించారు. యువ మేధస్సు తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, వికసిత భారత్ నిర్మాణంలో ఐఐటీ విద్యార్థుల ఆవిష్కరణలే దేశాన్ని ముందుకు నడిపిస్తాయని ప్రధాని ఆశాభావం వ్యక్తం చేశారు.

మరోవైపు బీహార్‌లోని వైశాలిలో శనివారం జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొని రూ.34,470 కోట్ల విలువైన భారీ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడంతో పాటు మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ, ఎన్డీయే ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న వేళ రాష్ట్ర అభివృద్ధిలో మాజీ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. గత ప్రభుత్వాలు పేదలను దోచుకున్నాయని విమర్శించిన మోదీ, ఒకప్పుడు కరెంటు లేక అంధకారంలో ఉన్న బీహార్ గ్రామాలు నేడు విద్యుత్ ఉత్పత్తిలో కీలకంగా మారాయన్నారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణం వేగంగా జరుగుతోందని, మరింత బలమైన, సంపన్న బీహార్‌ను నిర్మిస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. పట్నా జిల్లాలోని కచ్చి దర్గాను వైశాలి జిల్లాలోని బిదుపూర్‌తో కలుపుతూ గంగా నదిపై రూ.4,280 కోట్లతో నిర్మించిన ఆరు లైన్ల 'నితీష్ సేతు' వంతెనను ప్రధాని జాతికి అంకితం చేశారు. 9.7 కిలోమీటర్ల ప్రధాన వంతెనతో కలిపి మొత్తం 19.7 కిలోమీటర్ల పొడవున్న ఈ ప్రాజెక్టుకు మాజీ సీఎం నితీష్ కుమార్ పేరు పెట్టారు. దీనివల్ల గంగా నదిపై ఉన్న ఇతర వంతెనలపై ట్రాఫిక్ రద్దీ తగ్గి, ఉత్తర, దక్షిణ బీహార్ మధ్య రవాణా మరింత సులభతరం కానుంది. 660 మెగావాట్ల సామర్థ్యం గల బక్సర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు రెండో యూనిట్‌తో పాటు ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్ట్, కాలువల పునరుద్ధరణ, విద్యా, వైద్య సంస్థల భవనాలను మోదీ ప్రారంభించారు. రూ.14,450 కోట్ల విలువైన హైవే విస్తరణ, తాగునీటి పనులకు శంకుస్థాపన చేశారు. ప్రజా రవాణాను బలోపేతం చేసేందుకు 100 ఎలక్ట్రిక్ బస్సులను జెండా ఊపి ప్రారంభించిన ప్రధాని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) కింద 26,900 మందికి పైగా లబ్ధిదారులకు గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. అవసరం లేకుంటే బంగారం కొనుగోళ్లకు దూరంగా ఉండాలని తాను చేసిన విజ్ఞప్తికి దేశ ప్రజలు సానుకూలంగా స్పందించడం వల్లే పసిడి ధరలు తగ్గాయని అన్నారు. 1965లో ఆహార కొరత ఏర్పడినప్పుడు ఒకపూట భోజనం మానేయాలని నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఇచ్చిన పిలుపును దేశం మొత్తం శిరసావహించిందని మోదీ గుర్తుచేశారు.

నేటికీ భారతీయుల్లో అదే గొప్ప సంస్కారం, దేశభక్తి సజీవంగా ఉన్నాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఏడాది పాటు అనవసరంగా బంగారం కొనొద్దని తాను కోరగానే దేశవాసులు కొనుగోళ్లు తగ్గించారని, ఫలితంగా పసిడి ధరలు దిగొచ్చాయని ప్రధాని పేర్కొన్నారు. తన మాట విని ఎంతో మంది తమ డబ్బును ఆదా చేసుకున్నారని, ప్రజలే స్వయంగా ఈ విషయాన్ని తనతో చెబుతున్నారని మోదీ వివరించారు. "నాలాంటి సామాన్య వ్యక్తి బంగారం తక్కువగా కొనమని కోరాడు. దేశ



ప్రజలు తక్కువగా కొన్నారు. దాంతో బంగారం ధరలు పడిపోయాయి. ఈరోజు ప్రజలు నా దగ్గరకు వచ్చి.. 'మోదీజీ, మీరు చెప్పారు, మేము మీ సలహా విన్నాం, మా డబ్బు ఆదా అయింది' అని చెబుతున్నారు" అంటూ ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. ఏడాది క్రితం తాను ఈ విజ్ఞప్తి చేశానని ప్రధాని ప్రసంగంలో పేర్కొన్నప్పటికీ, వాస్తవానికి ఈ ఏడాది మే 10న తెలంగాణలోని సికింద్రాబాద్‌లో జరిగిన సభలో ఆయన ఈ పిలుపునిచ్చారు. పశ్చిమ ఆసియా ఉద్రిక్తతల వల్ల అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరిగి విదేశీ మారకద్రవ్యంపై ఒత్తిడి పడిన నేపథ్యంలో, ఏడాది పాటు బంగారం కొనుగోళ్లను తగ్గించాలని అప్పట్లో మోదీ ప్రజలను కోరారు. గత మే నెలలో ప్రధాని ఈ పిలుపునిచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు దేశీయ మార్కెట్లో బంగారం ధరలు గణనీయంగా తగ్గాయి. అంతర్జాతీయంగా డాలర్ బలపడటం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల అంచనాలు, ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణ వంటి కారణాలతో పాటు దేశీయంగా డిమాండ్ తగ్గడం ధరలపై ప్రభావం చూపింది. మే నెల ప్రారంభంలో 10 గ్రాముల బంగారం ధర రూ.1.51 లక్షల స్థాయికి చేరగా, నవంబర్ నాటికి అది దాదాపు రూ.10 వేల మేర తగ్గి రూ.1.41 లక్షల సమీపానికి చేరింది. ఈ నేపథ్యంలో పెద్ద మొత్తంలో బంగారం కొనుగోళ్లను వాయిదా వేసుకున్న సామాన్య కుటుంబాలకు భారీగా ఆర్థిక భారం తప్పిందని విశ్లేషకులు చెబుతున్నారు.

నేటి నుంచి నేపాల్ ప్రధాని తొలి భారత్ పర్యటన

న్యూఢిల్లీ, నవంబర్ 21(ప్రజాజ్యోతి): ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు నేపాల్ ప్రధానమంత్రి బాలేంద్ర బాలెన్ షా ఆదివారం నుంచి రెండు రోజుల పాటు భారత్‌లో అధికారిక పర్యటన జరపనున్నారు. 2026 మార్చిలో నేపాల్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన చేపట్టిన తొలి విదేశీ పర్యటన ఇదే కావడం విశేషం. నవంబర్ 22 మధ్యాహ్నం 34 మంది సభ్యుల ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో కలిసి నేపాల్ ఎయిర్‌లైన్స్ విమానంలో ఆయన న్యూఢిల్లీకి చేరుకుంటారు. ఆదివారం సాయంత్రం భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ నేపాల్ ప్రధానిని మర్యాదపూర్వకంగా కలవనున్నారు. సోమవారం (నవంబర్ 23) ప్రధాని మోదీతో బాలేంద్ర షా కీలక ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతోనూ ఆయన భేటీ కానున్నారు.గత ఆగస్టులో నేపాల్‌లో సంభవించిన హిమనీనద వరదల వల్ల భారీ ప్రాణ, ఆస్తి నష్టం జరిగింది. ఈ నేపథ్యంలో నేపాల్ పునర్నిర్మాణం, ఇంధన రంగం, రవాణా కనెక్టివిటీ, వ్యాపార సంబంధాల బలోపేతంపై ఇరు దేశాల ప్రధానులు ప్రధానంగా చర్చించనున్నారు. ఈ పర్యటనలో భారత్ తరఫున నేపాల్‌కు సుమారు 2 బిలియన్ డాలర్ల భారీ ఆర్థిక ప్యాకేజీ ప్రకటించే అవకాశం ఉందని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి.



Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967